
RNI TELTEL/2024/89620

నేటి
ప్రతి క్షణం - ప్రజల కోసం
# శుభోదయం
తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 352, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శుక్రవారం - 27 - మార్చి - 2026 , వెల రూ.5/-







## హైదరాబాద్‌తో పోల్చొద్దు.. బెంగళూరు స్థాయి వేరు


ప్రపంచ టెక్ హబ్స్ జాబితాలో 6వ స్థానంలో ఉన్న బెంగళూరు
26వ స్థానంలో ఉన్న హైదరాబాద్‌తో పోల్చడం తగదు



"బెంగళూరు : బెంగళూరు నగరాన్ని హైదరాబాద్‌తో పోల్చవద్దని, ఈ రెండు నగరాల మధ్య పోలిక సరికాదని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. ప్రపంచ టెక్ హబ్స్ జాబితాలో 6వ స్థానంలో ఉన్న బెంగళూరును, 26వ స్థానంలో ఉన్న హైదరాబాద్‌తో పోల్చడం తగదని ఆయన అన్నారు. కర్ణాటక మిగతా..2లో

## పశ్చిమాసియా యుద్ధం..

నేడు ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ కీలక సమావేశం




2లో

- సంక్లిష్ట పరిస్థితులు సుదీర్ఘకాలం కొనసాగే అవకాశం
- సంక్షోభం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమిండియాలా పనిచేయాలి

## మార్కాపురం బస్సు ప్రమాదంపై సీఎం రేవంత్ విచారం.. అధికారులకు కీలక ఆదేశాలు




2లో

- 12 మంది సజీవ దహనం కావడం, పలువురు తీవ్రంగా గాయపడటం పట్ల ఆయన తీవ్ర విచారం
- ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ఆదేశం

# విద్య, పేదల వైద్యం మాకు అత్యంత ప్రాధాన్యాంశాలు


వైద్యానికి నిధులు కేటాయించి రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం

- గత ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ బకాయిలను పెండింగ్‌లో ఉంచింది
- ప్రభుత్వ ఆస్పత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేటు ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లింపు
- గతంలో ఈ చెక్కుల విషయంలో అవినీతి జరిగింది



హైదరాబాద్: విద్య, పేదల వైద్యం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యాంశాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వైద్యానికి నిధులు కేటాయించి రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. శాసనసభలో సీఎం మాట్లాడారు. గత ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ బకాయిలను పెండింగ్‌లో ఉంచిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇప్పటివరకు తమ ప్రభుత్వం రూ.2,408 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేటు ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించినట్లు సీఎం వివరించారు. మిగతా..2లో

## ఈ రెండు రంగాలకు అత్యంత ప్రాధాన్యం



★తెలంగాణలో విద్య, వైద్య రంగాలకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది

హైదరాబాద్: తెలంగాణలో విద్య, వైద్య రంగాలకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ రెండు రంగాలకు కేటాయించిన నిధుల్లో ఒక్క రూపాయి కూడా కోత విధించే ప్రసక్తే లేదని, అవసరమైతే మరిన్ని నిధులు కేటాయిస్తామని మిగతా..2లో



2లో

## నన్ను ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఉండమన్నారు.. కానీ నేనే రిజెక్ట్ చేశా: ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

దాదాపు నెల రోజులుగా ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు చర్చలు జరుగుతున్నాయి

'ఇరాన్ దేశానికి అధిపతిగా ఉండే ఉద్యోగం కన్నా తక్కువగా కోరుకునే పదవి మరొకటి లేదు

## వడ్డెర్లకు మైనింగ్ లీజులు...



2లో

- మరో యువగళం హామీ నెరవేర్చిన లోకేశ్
- వడ్డెర కో-ఆపరేటివ్ సొసైటీలకు ప్రభుత్వ కొండ పోరంబోకు భూముల్లో మైనింగ్ లీజులు కేటాయించాలి
- వడ్డెర సోదరుల సామాజిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుంది
- ఈ ప్రతిపాదనపై సమగ్రంగా చర్చించిన మంత్రివర్గం, వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులు కేటాయించేందుకు ఆమోదం



## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, టిప్పర్ లారీ ఢీ

- మార్కాపురం బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి .. కీలక ఆదేశాల జారీ
- మార్కాపురం బస్సు ప్రమాదం అత్యంత బాధాకరం: మంత్రి నారా లోకేశ్
- మార్కాపురం ఘోర ప్రమాదంపై మంత్రులు, వైఎస్ షర్మిల దిగ్భ్రాంతి
- మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు సాయం అందించాలి

ప్రకాశం జిల్లా : ప్రకాశం జిల్లా మార్కాపురం సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం తెల్లవారుజామున రాయవరం గ్రామ సమీపంలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు, టిప్పర్ లారీ ఢీకొన్న ఘటనలో మిగతా..2లో

## సర్కారీ బడుల్లో ఇక చేపల కూర.. రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం



- రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అసెంబ్లీలో వెల్లడి
- సభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ ఈ ప్రకటన

2లో

# ఏపీ బస్సు ప్రమాదంపై ప్రధాని దిగ్భ్రాంతి..

- ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, టిప్పర్ లారీ ఢీ
- మృతులకు రూ.2 లక్షల చొప్పున పరిహారం ప్రకటన
- "ఏపీలోని మార్కాపురం జిల్లాలో జరిగిన ప్రమాదం చాలా విషాదకరం



అమరావతి: ఏపీలోని మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, టిప్పర్ లారీ ఢీకొన్న ఘటనలో భారీ అగ్నిప్రమాదం సంభవించి 12 మంది ప్రయాణికులు సజీవ దహనం అయ్యారు. మరో 22 మందికి మిగతా..2లో

## అమరావతికి చట్టబద్ధత కల్పించేలా
# ఏపీ క్యాబినెట్ తీర్మానం

రాజధాని చరిత్రను ప్రజలకు తెలియ జేయాలి



- ★రాష్ట్రంలో 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జి కోర్టుల ఏర్పాటుకు ఆమోదం
- ★వడ్డెర సంఘాలకు ప్రాధాన్యక్రమంలో ఖనిజ లీజుల కేటాయింపులపై చర్చ
- ★ఖనిజ లీజుల కేటాయింపులో ప్రీమియం, సీనరేజ్ ఫీజుల్లో 50శాతం రాయితీ
- ★కుప్పం బాలికల పాఠశాలలో పీఈటీ, నర్సు, రికార్డు అసిస్టెంట్ పోస్టుల మంజూరుకు ఆమోదం
- ★2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన ఏపీ క్యాబినెట్ భేటీ ముగిసింది. రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ.. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్-5ను సవరించాల్సిందిగా మంత్రివర్గం తీర్మానం చేసింది. కొత్త రాజధాని స్థానంలో అమరావతి పేరును చేర్చాలని ప్రభుత్వం భావిస్తోంది. మిగతా..2లో

## కొత్త రాజధానిగా 'అమరావతి' పేరును అధికారికంగా చేర్చాలి



2లో

- అమరావతికి చట్టబద్ధమైన హోదా కల్పించేందుకు ఉద్దేశించిన తీర్మానానికి మంత్రివర్గం ఆమోదం

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో రాజధాని అమరావతికి సంబంధించి అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకున్నారు. అమరావతికి చట్టబద్ధమైన హోదా కల్పించేందుకు ఉద్దేశించిన తీర్మానానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీని కోసం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్-5ను సవరించి, కొత్త రాజధానిగా 'అమరావతి' పేరును అధికారికంగా చేర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. మిగతా..2లో

## తుర్కియే ఆయిల్ ట్యాంకర్‌పై డ్రోన్ దాడి..
# బాస్పోరస్ జలసంధిలో ఉద్రిక్తత

ఢిల్లీ: తుర్కియేకి చెందిన భారీ చమురు ట్యాంకర్‌పై నల్ల సముద్రంలో డ్రోన్ దాడి జరగడం కలకలం రేపింది. ఇస్తాంబుల్ సమీపంలోని అత్యంత కీలకమైన బాస్పోరస్ జలసంధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. సుమారు 10 లక్షల బ్యారెళ్ల ముడి చమురుతో ప్రయాణిస్తున్న ఎం/టీ అల్టురా అనే నౌకను ఓ గుర్తుతెలియని డ్రోన్ ఢీకొట్టింది. డ్రోన్ ఢీకొన్న వెంటనే నౌకలో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన తుర్కియే రక్షణ దళాలు వేగంగా స్పందించి మంటలను ఆర్పివేశాయి. ఈ ఘటనలో ఎలాంటి చమురు లీకేజీ జరగలేదని అధికారులు తెలిపారు. ప్రపంచ వాణిజ్యం, చమురు రవాణాలో బాస్పోరస్ జలసంధి అత్యంత వ్యూహాత్మకమైన మార్గం. ఇక్కడ దాడి జరగడం అంతర్జాతీయ నౌకాయాన వర్గాల్లో ఆందోళన నింపింది. ఈ దాడికి ఇప్పటివరకు ఏ సంస్థా బాధ్యత ప్రకటించుకోలేదు. అయితే, ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రాంతీయంగా అస్థిరత సృష్టించేందుకు శత్రు దేశాలు ఈ దాడికి పాల్పడి ఉండవచ్చని తుర్కియే సందేహిస్తోంది. ఈ ఘటన నేపథ్యంలో, భద్రతా కారణాల రీత్యా బాస్పోరస్ జలసంధిలో నౌకా రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. అధికారులు ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టి, భద్రతను సమీక్షిస్తున్నారు.

## నన్ను ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఉండమన్నారు..
# కానీ నేనే రిజెక్ట్ చేశా: ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

అమెరికా: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ దేశ సుప్రీం లీడర్ పదవిని తనకు ఆఫర్ చేశారని, కానీ తాను దానిని తిరస్కరించానని అన్నారు. దాదాపు నెల రోజులుగా ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు చర్చలు జరుగుతున్నాయని ఆయన పునరుద్ఘాటించారు. అయితే, ట్రంప్ వాదనలను టెహ్రాన్ ఇదివరకే ఖండించిన విషయం తెలిసిందే. రిపబ్లికన్ పార్టీ నిధుల సేకరణ కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ ఈ వింత వాదనను తెరపైకి తెచ్చారు. "ఇరాన్ దేశానికి అధిపతిగా ఉండే ఉద్యోగం కన్నా తక్కువగా కోరుకునే పదవి మరొకటి లేదు. వారు నన్ను తదుపరి సుప్రీం లీడర్‌గా చేయాలనుకుంటున్నారు. కానీ నేను 'వద్దు, ధన్యవాదాలు' అని చెప్పేశాను" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. గత నెలలో జరిగిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హత్యకు గురయ్యారు. ఆ తర్వాత ఆయన కుమారుడు మొజ్తబా ఖమేనీని కొత్త నాయకుడిగా ప్రకటించారు. అయితే, యుద్ధం మొదలైనప్పటి నుంచి మొజ్తబా బహిరంగంగా కనిపించలేదు. దాడుల్లో ఆయన గాయపడి ఉండొచ్చన్న వార్తలు వస్తున్నాయి. ఇరాన్‌పై చేపట్టిన ఆపరేషన్‌ను 'సైనిక విధ్వంసం'గా అభివర్ణించిన ట్రంప్, యుద్ధంలో అమెరికా ఘనవిజయం సాధించిందని మరోసారి ప్రకటించారు. "మేము ఇరాన్ విషయంలో భారీ విజయం సాధిస్తున్నాం. వారు మాతో చర్చలు జరుపుతున్నారు. ఒప్పందం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కానీ ఆ విషయాన్ని బయటకు చెప్పడానికి భయపడుతున్నారు. సొంత ప్రజల చేతిలో లేదా మా చేతిలో చనిపోతామనే భయంతో వారున్నారు" అని ట్రంప్ పేర్కొన్నారు.

## రాహుల్ కంటే ప్రియాంక బెటర్..
# విపక్ష నేతపై కిరణ్ రిజిజు కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ: లోక్‌సభలో విపక్ష నేతగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కంటే ఆయన సోదరి ప్రియాంక గాంధీ వాద్రా మెరుగైన ఎంపిక అయి ఉండేవారని కేంద్ర పార్లమెంటు వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీకి ఇంకా రాజకీయ పరిణతి రాలేదని ఆయన విమర్శించారు. ఢిల్లీలో జరిగిన 'టైమ్స్ నౌ సమ్మిట్ 2026'లో మాట్లాడుతూ రిజిజు ఈ వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభలో రాహుల్ గాంధీ వ్యవహరించే తీరు, అంశాలను లేవనెత్తే విధానంలో విపక్ష నేతకు ఉండాల్సిన గంభీరత కనిపించడం లేదని రిజిజు అన్నారు. "రాహుల్ గాంధీలో రాజకీయ పరిపక్వత లోపించిందని నేను భావిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. కేవలం ప్రభుత్వాన్ని విమర్శించడమే కాకుండా, నిర్మాణాత్మక సూచనలు ఇవ్వడంలో విపక్ష నేత పాత్ర కీలకమని, కానీ రాహుల్ గాంధీలో అది కొరవడిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. రాహుల్‌తో పోలిస్తే ప్రియాంక గాంధీకి రాజకీయాలపై మంచి అవగాహన ఉందని, ప్రజలతో కలిసిపోయే నైపుణ్యం ఆమెకు ఎక్కువగా ఉందని రిజిజు అభిప్రాయపడ్డారు. ఒకవేళ ఆమె విపక్ష నేతగా ఉండి ఉంటే, సభలో చర్చలు మరింత అర్థవంతంగా సాగి ఉండేవని అన్నారు. అయితే, రిజిజు వ్యాఖ్యల వెనుక రాజకీయ వ్యూహం ఉందని కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. రాహుల్ గాంధీ ఇమేజ్‌ను దెబ్బతీయడంతో పాటు, గాంధీ కుటుంబంలో విభేదాలు సృష్టించేందుకే బీజేపీ నేతలు ఉద్దేశపూర్వకంగా ప్రియాంక పేరును తెరపైకి తెస్తున్నారని విమర్శిస్తున్నాయి. మొత్తంగా, విపక్ష నేత విషయంలో రిజిజు చేసిన ఈ పోలిక జాతీయ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది.

## సర్కారీ బడుల్లో ఇక చేపల కూర..
# రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

హైదరాబాద్: తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రేవంత్ రెడ్డి సర్కార్ ఒక తీపి కబురు అందించింది. ఇప్పటికే మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా సన్నబియ్యంతో పాటు పౌష్టికాహారం అందిస్తుండగా, ఇకపై ఆ మెనూలో చేపల కూరను కూడా చేర్చనున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అసెంబ్లీలో వెల్లడించారు. సభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ ఈ ప్రకటన చేశారు. విద్యార్థులకు మరింత నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. "మధ్యాహ్న భోజన పథకంలో చేపల కూరను అందిస్తాం. ఈ అంశంపై ఇప్పటికే కేబినెట్‌లో చర్చించాం" అని ఆయన వివరించారు. పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకుని, వారి కోసం ప్రత్యేకంగా 'తిలాపియా' అనే జాతి చేపలను పెంచనున్నట్లు మంత్రి తెలిపారు. "ఈ చేపకు మధ్యలో ఒక్కటే వెన్నుముల్లు ఉంటుంది. కాబట్టి పిల్లలు ఎలాంటి ఇబ్బంది లేకుండా తినవచ్చు. వీటిని ప్రత్యేకంగా పెంచి విద్యార్థులకు అందిస్తాం" అని శ్రీహరి పేర్కొన్నారు. రాష్ట్రంలో బలమైన పశుసంపద ఉందని, గుడ్ల ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని ఆయన గుర్తుచేశారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడంతో పాటు, గ్రామస్థాయిలో క్రీడలను బలోపేతం చేసేందుకు కూడా ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని మంత్రి తెలిపారు.

# పశ్చిమాసియా యుద్ధం..
# నేడు ముఖ్యమంత్రులతో
# ప్రధాని మోదీ కీలక సమావేశం

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో, ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేడు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులతో సమావేశం కానున్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎంలతో మాట్లాడనున్నారు. పశ్చిమాసియాలో 27 రోజులుగా యుద్ధ వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. యుద్ధానికి అమెరికా తాత్కాలిక విరామం ప్రకటించినప్పటికీ, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య సంఘర్షణ కొనసాగుతోంది.

సంక్లిష్ట పరిస్థితులు సుదీర్ఘకాలం కొనసాగే అవకాశం

పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగే అవకాశం ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ఇది అందరికీ పరీక్షా సమయమని అన్నారు. సంక్షోభం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమిండియాలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని సూచించారు. కాగా, అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ సమావేశానికి దూరంగా ఉండనున్నట్టు తెలుస్తోంది.

## మార్కాపురం బస్సు ప్రమాదంపై
# సీఎం రేవంత్ విచారం..
### అధికారులకు కీలక ఆదేశాలు

మార్కాపురం: ఏపీలోని మార్కాపురం జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో 12 మంది సజీవ దహనం కావడం, పలువురు తీవ్రంగా గాయపడటం పట్ల ఆయన తీవ్ర విచారం వెలిబుచ్చారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాదానికి గురైన బస్సు తెలంగాణలోని నిర్మల్ నుంచి నెల్లూరుకు వెళ్తుండటంతో సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ఆదేశించారు. మృతులు, గాయపడిన వారి వివరాలను తెలుసుకునేందుకు ఏపీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. గాయపడిన వారికి సాధ్యమైనంత ఉత్తమ వైద్య సంరక్షణ అందేలా చూడాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సీఎస్ రామకృష్ణారావు వెంటనే ఏపీ సీఎస్‌తో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

అసలేం జరిగిందంటే..

గురువారం ఉదయం సుమారు 6:30 గంటల సమయంలో మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద ఈ ఘోర ప్రమాదం జరిగింది. హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందిన ప్రైవేట్ బస్సు ఒక క్వారీ సమీపంలో టిప్పర్ ట్రక్కును బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న వెంటనే రెండు వాహనాల్లోనూ భారీగా మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 35 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ఈ దుర్ఘటనలో బస్సు, టిప్పర్ రెండూ పూర్తిగా దగ్ధమయ్యాయి. 12 మంది ప్రయాణికులు మంటల్లో చిక్కుకుని అక్కడికక్కడే సజీవ దహనం అయ్యారు. మరో 22 మంది తీవ్రంగా గాయపడ్డారు.

టీపీసీసీ అధ్యక్షుడి సంతాపం

ఈ ప్రమాదంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిర్మల్ నుంచి వింజమూరు వెళ్తున్న బస్సు ప్రమాదానికి గురై, ప్రయాణికులు సజీవ దహనం కావడం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించి, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## కొత్త రాజధానిగా 'అమరావతి' పేరును
# అధికారికంగా చేర్చాలి

మొదటి పేజీ తరువాయి

ఈ నెల 28న జరగనున్న ప్రత్యేక శాసనసభ సమావేశంలో ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదం తెలుపనున్నారు. అనంతరం, పునర్విభజన చట్టంలో సవరణల కోసం ఈ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వానికి పంపుతారు. ఈ చర్యతో అమరావతి రాజధానికి చట్టపరమైన భద్రత లభించనుంది. ఈ సమావేశంలో మరిన్ని కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేశారు. రాష్ట్రంలో కొత్తగా 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జి కోర్టుల ఏర్పాటుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే, నీరుకొండలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి 60 మీటర్ల ఎత్తు వరకు అకడమిక్ భవనాల నిర్మాణానికి అనుమతి మంజూరు చేశారు. వీటితో పాటు, ఖనిజ లీజుల కేటాయింపులో వడ్డెర సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, ప్రీమియం, సీనరేజ్ ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని నిర్ణయించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తిపన్ను బకాయిలపై వడ్డీ మాఫీ చేసే ప్రతిపాదనకు, కుప్పం బాలికల పాఠశాలలో కొత్త పోస్టుల మంజూరుకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

# ఈ రెండు రంగాలకు
# అత్యంత ప్రాధాన్యం

మొదటి పేజీ తరువాయి

రూ. 927 కోట్లు, ప్రైవేటు ఆసుపత్రులకు రూ. 1,480 కోట్లు కలిపి మొత్తం రూ. 2,408 కోట్లు చెల్లించామని వివరించారు. ప్రస్తుతం చెల్లించాల్సిన రూ. 727 కోట్ల బకాయిల్లో అత్యధికం గత ప్రభుత్వానివేనని తెలిపారు. రాష్ట్రంలోని 35 మెడికల్ కాలేజీలకు అనుబంధంగా ఉన్న బోధనాసుపత్రులకు రోగులు వెళ్లడం లేదని, అక్కడ వైద్యుల కొరత ఉందని సీఎం అంగీకరించారు. ఈ ఆసుపత్రులను బలోపేతం చేసేందుకు ఆరోగ్యశ్రీ రోగులను అక్కడికి రిఫర్ చేసే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామన్నారు. వాటి పాలనా పర్యవేక్షణకు గ్రూప్-1 స్థాయి అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. అల్వాల్, ఎల్బీనగర్, సనత్‌నగర్‌లోని టిమ్స్ ఆసుపత్రులను సూపర్ స్పెషాలిటీలుగా మారుస్తామని, రూ. 3,000 కోట్లతో ఉస్మానియాకు కొత్త భవనం నిర్మిస్తామని ప్రకటించారు. సీఎం సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) దరఖాస్తులను ఆన్‌లైన్ చేసి అక్రమాలకు అడ్డుకట్ట వేశామని, ఇప్పటివరకు రూ. 2,046 కోట్లు విడుదల చేశామని చెప్పారు. కులగణన సమాచారం ఆధారంగా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు 'ఇందిరమ్మ జీవిత బీమా' పథకాన్ని అందించి భరోసా కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

# ఏపీ బస్సు ప్రమాదంపై
# ప్రధాని దిగ్భ్రాంతి..

మొదటి పేజీ తరువాయి

మరో 22 మందికి గాయాలయ్యాయి. ఈ విషాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రధాని పరిహారం ప్రకటించారు. "ఏపీలోని మార్కాపురం జిల్లాలో జరిగిన ప్రమాదం చాలా విషాదకరం. ఆప్తులను కోల్పోయిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలి" అని ఆయన అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి రూ. 2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) 'ఎక్స్'లో వెల్లడించింది.


# హైదరాబాద్‌తో పోల్చొద్దు..
# బెంగళూరు స్థాయి వేరు

మొదటి పేజీ తరువాయి

కర్ణాటక శాసనసభలో బెంగళూరు అభివృద్ధిపై జరిగిన చర్చలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ఇటీవల విడుదలైన ఒక నివేదిక ప్రకారం, ప్రపంచంలోని టాప్ 10 టెక్ హబ్స్‌లో బెంగళూరు ఒకటిగా నిలిచింది. ఈ జాబితాలో శాన్ ఫ్రాన్సిస్కో మొదటి స్థానంలో, లండన్ రెండో స్థానంలో ఉన్నాయి. 5వ స్థానంలో ఉన్న బీజింగ్ తర్వాత బెంగళూరు 6వ స్థానాన్ని దక్కించుకుంది. హైదరాబాద్ 26వ స్థానంలో ఉంది. అందుకే, హైదరాబాద్‌తో పోటీ పడాలని నేను అనుకోవడం లేదు" అని శివకుమార్ వివరించారు. ఈ చర్చలో మాజీ ఉప ముఖ్యమంత్రి సీఎన్ అశ్వత్ నారాయణ్ జోక్యం చేసుకుంటూ, దేశంలో బెంగళూరుతో పోల్చదగిన నగరం మరొకటి లేదన్నారు. జీవన వ్యయం విషయంలో హైదరాబాద్ 50 శాతం తక్కువగా ఉండొచ్చని, కానీ బెంగళూరులో ఉన్న ప్రతిభ, కాస్మోపాలిటన్ సంస్కృతి మరెక్కడా లేవని తెలిపారు. బెంగళూరు అభివృద్ధిలో ప్రభుత్వాల పాత్ర నామమాత్రమేనని ఆయన అభిప్రాయపడ్డారు. దీనిపై ఆరోగ్య మంత్రి దినేశ్ గుండూరావు స్పందిస్తూ.. ప్రభుత్వ రంగ సంస్థలు, విద్యాసంస్థలను ఏర్పాటు చేయడం వల్లే బెంగళూరుకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, అదే ఐటీ విప్లవానికి బాటలు వేసిందని అన్నారు. ప్రతిపక్ష నేత ఆర్. అశోక్ మాట్లాడుతూ, మీడియానే రెండు నగరాలను పోలుస్తోందని, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున ఈ విషయం రాజకీయంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. డీకే శివకుమార్ బెంగళూరు ఘనతను వివరిస్తూ.. నగరంలో 26 లక్షల మంది ఐటీ నిపుణులు, 400 ఫార్చ్యూన్ 500 కంపెనీలు, 250 ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయని తెలిపారు. అమెరికాలోని సిలికాన్ వ్యాలీలో 13.5 లక్షల మంది ఇంజనీర్లు ఉంటే, ఒక్క బెంగళూరులోనే 26 లక్షల మంది ఉన్నారని, ఇదే బెంగళూరు బలమని అన్నారు. బెంగళూరు తనకు సర్వస్వం ఇచ్చిందని, నగరాభివృద్ధికి అందరూ సహకరించాలని ఆయన కోరారు.

# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, టిప్పర్ లారీ ఢీ

మొదటి పేజీ తరువాయి



12 మంది ప్రయాణికులు సజీవ దహనం అయిన విషయం తెలిసిందే. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఘటన తెలిసిన వెంటనే సీఎం చంద్రబాబు మార్కాపురం జిల్లా అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రమాదానికి గల కారణాలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి నివేదిక సమర్పించాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, మృతుల కుటుంబాలకు అండగా నిలవాలని అధికారులకు సూచించారు.

మార్కాపురం బస్సు ప్రమాదం అత్యంత బాధాకరం: మంత్రి నారా లోకేశ్

ప్రకాశం జిల్లా మార్కాపురం సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాయవరం వద్ద టిప్పర్, ప్రైవేటు బస్సు ఢీకొన్న ఘటనలో పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన ఆవేదన చెందారు. ఈ మేరకు గురువారం సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఈ దుర్ఘటన అత్యంత బాధాకరమని లోకేశ్ పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి అవసరమైన అత్యున్నత వైద్య సాయం అందించాలని ఇప్పటికే అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. "క్షతగాత్రులకు అవసరమైన వైద్యసాయంపై ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగింది. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను" అని తన పోస్టులో పేర్కొన్నారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ ఘటనలో టిప్పర్, ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొన్న తర్వాత బస్సులో మంటలు చెలరేగడంతో పలువురు ప్రయాణికులు సజీవ దహనమైన విషయం తెలిసిందే.

మార్కాపురం ఘోర ప్రమాదంపై మంత్రులు, వైఎస్ షర్మిల దిగ్భ్రాంతి

ప్రకాశం జిల్లా మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై పలువురు మంత్రులు విచారం వ్యక్తం చేశారు. హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ తక్షణమే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు. అనంతరం ఆమె హుటాహుటిన విజయవాడ నుంచి ఘటనా స్థలానికి బయలుదేరారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మంత్రులు గొట్టిపాటి రవికుమార్, ఆనం రామనారాయణ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, సవిత, బీసీ జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేశ్ తదితరులు కూడా ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్యం అందేలా చూడాలని, సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులకు సూచించారు.

మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు సాయం అందించాలి

ఈ ప్రమాదంపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని, ఘటనపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వడ్డెర్లకు మైనింగ్ లీజులు...
# మరో యువగళం హామీ నెరవేర్చిన లోకేశ్

అమరావతి: రాష్ట్రంలోని వడ్డెర సామాజికవర్గ అభ్యున్నతికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన ముందడుగు వేసింది. వారి కులవృత్తిని ప్రోత్సహించి, ఆర్థికంగా చేయూతనిచ్చే లక్ష్యంతో వడ్డెర కో-ఆపరేటివ్ సొసైటీలకు ప్రభుత్వ కొండ పోరంబోకు భూముల్లో మైనింగ్ లీజులు కేటాయించాలని ఏపీ క్యాబినెట్ మంత్రివర్గం నిర్ణయించింది. మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తన యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీని నెరవేర్చే క్రమంలో ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో లోకేశ్ పాదయాత్ర చేస్తున్న సమయంలో పలుచోట్ల వడ్డెర సామాజికవర్గానికి చెందిన సోదరులు ఆయన్ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. తమ కులవృత్తి అయిన రాళ్లు కొట్టడం, మట్టి పనులు చేసుకుని జీవించేందుకు ప్రభుత్వ ఆధీనంలోని కొండ పోరంబోకు భూముల్లో మైనింగ్ లీజులు కల్పిస్తే తమకు జీవనోపాధి లభిస్తుందని విన్నవించారు. వారి వినతికి సానుకూలంగా స్పందించిన లోకేశ్, తాము అధికారంలోకి రాగానే తప్పకుండా న్యాయం చేస్తామని అప్పట్లో భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం, ఇటీవలి కేబినెట్ సమావేశంలో మంత్రి లోకేశ్ ఈ అంశాన్ని ప్రతిపాదనగా తీసుకువచ్చారు. వడ్డెర సోదరుల సామాజిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. ఈ ప్రతిపాదనపై సమగ్రంగా చర్చించిన మంత్రివర్గం, వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులు కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. ఇందుకు సంబంధించిన పూర్తిస్థాయి మార్గదర్శకాలు, విధివిధానాలతో త్వరలోనే ప్రభుత్వం అధికారికంగా జీవో (ప్రభుత్వ ఉత్తర్వు) జారీ చేయనుంది. యువగళం పాదయాత్రలో ప్రతిరోజూ వివిధ వర్గాల ప్రజలతో సమావేశమై వారి సమస్యలను లోకేశ్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు, పాదయాత్రలో వివిధ సామాజికవర్గాలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారు. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వేలాది వడ్డెర కుటుంబాలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి.

# ప్రపంచంలో మోస్ట్ పాప్యులర్ నేతగా ప్రధాని మోదీ...
# పొంగిపోతున్న బీజేపీ నేతలు

ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేతగా మరోసారి నిలిచారు. అమెరికాకు చెందిన ప్రముఖ డేటా అనలిటిక్స్ సంస్థ 'మార్నింగ్ కన్సల్ట్' నిర్వహించిన సర్వేలో ఆయన 68 శాతం అప్రూవల్ రేటింగ్‌తో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు. మార్చి 2 నుంచి 8వ తేదీ మధ్య ఈ సర్వే నిర్వహించారు. ఈ సర్వే ఫలితాలను బీజేపీ నేతలు స్వాగతిస్తూ, ప్రధానిపై ప్రశంసలు కురిపించారు. ఈ విషయంపై ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య స్పందిస్తూ, "ప్రధాని మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచే ఉత్తమ నేత. ఇప్పుడు ప్రధానిగా ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడిగా కొనసాగుతున్నారు. కేవలం సర్వేల ఆధారంగానే కాకుండా, ఆయన జీవితాంతం చేసిన సేవ వల్లే ఈ గుర్తింపు లభించింది" అని అన్నారు. యూపీ మంత్రి డానిష్ ఆజాద్ అన్సారీ మాట్లాడుతూ, "మోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధిలో కొత్త శిఖరాలను అందుకుంది. ప్రపంచ పురోగతిలో భారత్ కీలక పాత్ర పోషిస్తుందని నిరూపించాం. ఆయన నాయకత్వం వల్లే ప్రపంచ దేశాలతో మన సంబంధాలు బలపడ్డాయి" అని వివరించారు. ఇదే అభిప్రాయాన్ని బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్, మహారాష్ట్ర మంత్రి గిరీష్ మహాజన్ కూడా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ప్రపంచంలోనే అత్యంత ప్రసిద్ధ నాయకుడని, ఆయన పనితీరు దేశానికి గర్వకారణమని వారు కొనియాడారు. ఈ ఘనత సాధించినందుకు ప్రధాని మోదీకి దేశం తరపున అభినందనలు తెలిపారు.

# మోత ప్రారంభం..
# పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిన నయారా

ఢిల్లీ: పశ్చిమాసియా యుద్ధం వల్ల అంతర్జాతీయంగా క్రూడాయిల్ సరఫరాకు ఆటంకాలు ఏర్పడుతున్న తరుణంలో, దేశీయంగా ఇంధన ధరల సెగ మొదలైంది. ముఖ్యంగా ప్రైవేట్ చమురు దిగ్గజం నయారా ఎనర్జీ తీసుకున్న నిర్ణయం ఇప్పుడు వాహనదారులకు పెద్ద షాక్ ఇచ్చింది. రష్యాకు చెందిన 'రాస్‌నెఫ్ట్' భాగస్వామ్యం ఉన్న ఈ సంస్థ... పెట్రోల్, డీజిల్ ధరలను భారీగా పెంచుతూ సామాన్యుడి జేబుకు చిల్లు పెట్టింది. నయారా ఎనర్జీ దేశ వ్యాప్తంగా ఉన్న తన 7,000 అవుట్‌లెట్లలో లీటరు పెట్రోల్‌పై రూ. 5, డీజిల్‌పై రూ. 3 వరకు ధరలను పెంచింది. కొన్ని రాష్ట్రాల్లో వ్యాట్ ప్రభావంతో ఈ పెంపు రూ. 5.30 కి కూడా చేరింది. ఇండస్ట్రియల్ డీజిల్ ధరను లీటరుకు ఏకంగా రూ. 22 పెంచింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరల అస్థిరత, సప్లై చైన్ సమస్యలనే కారణాలుగా చూపుతూ ఈ పెంపును తక్షణమే అమలులోకి తెచ్చారు. అయితే, ఊరట కలిగించే విషయం ఏంటంటే... మార్కెట్‌లో 90 శాతం వాటా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం, మరో ప్రైవేట్ దిగ్గజం రిలయన్స్-బీపీ ప్రస్తుతానికి సాధారణ ఇంధన ధరలను స్థిరంగా ఉంచాయి. యుద్ధం ముదురుతున్న కొద్దీ ప్రభుత్వ రంగ సంస్థలు కూడా రేట్లను పెంచుతాయేమోనన్న భయంతో వాహనదారులు బంకుల వద్ద క్యూ కడుతున్నారు. పశ్చిమాసియా సంక్షోభం ఇప్పట్లో ముగియకపోతే దేశవ్యాప్తంగా పెట్రోల్ ధరలు ఎక్కడికో వెళతాయనే ఆందోళన కూడా వ్యక్తమవుతోంది.

## అమరావతిపై అసెంబ్లీలో తీర్మానం అనేది
# చంద్రబాబు ఆడుతున్న డ్రామా: సజ్జల

అమరావతి: ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు కూటమి ప్రభుత్వం అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తుండటాన్ని వైసీపీ తీవ్రంగా తప్పుబట్టింది. ఈ పరిణామాలపై ఆ పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శలు గుప్పించారు. అసెంబ్లీలో తీర్మానం చేయడం అనేది కేవలం ప్రజలను మభ్యపెట్టడానికి చంద్రబాబు ఆడుతున్న 'డ్రామా' అని ఆయన అభివర్ణించారు. కేవలం అసెంబ్లీని మాత్రమే ఎందుకు సమావేశపరుస్తున్నారని, మండలిని ఎందుకు పిలవలేదని ఆయన ప్రశ్నించారు. రాజధానిని ఒక 'శాశ్వత కామధేనువు'గా మార్చుకుని చంద్రబాబు అక్కడ అవినీతి యజ్ఞం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో టెండర్లు ఖరారైన పనులకు మళ్లీ కొత్తగా టెండర్లు పిలవడం, డిజైన్ల పేరుతో రూ. 400 కోట్లు ఖర్చు చేయడం వెనుక పెద్ద గూడుపుఠాణి ఉందని ఆరోపించారు. జగన్ గారు ఎప్పుడూ అమరావతికి వ్యతిరేకం కాదని, అందుకే అధికారంలోకి రాకముందే అక్కడ ఇల్లు కట్టుకున్నారని గుర్తు చేశారు. తాము ప్రశ్నిస్తోంది కేవలం అక్కడ జరుగుతున్న దోపిడీ, పారదర్శకత లేని పనుల గురించేనని అన్నారు. రాజధాని కనెక్టివిటీ కోసం వెస్ట్ బైపాస్ వంటి పనులను వైసీపీ హయాంలోనే పూర్తి చేశామని, కానీ ఇప్పుడు చంద్రబాబు కేవలం అప్పులు తెచ్చి మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల రూపంలో కమీషన్లు కొట్టేస్తున్నారని ఆరోపించారు. రైతులకు ఇచ్చిన ప్లాట్లను అభివృద్ధి చేయకుండా, కేవలం తన సొంత ఇంటి నిర్మాణాన్ని మాత్రమే జోరుగా సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. అమరావతి పేరుతో రాష్ట్ర భవిష్యత్తును చీకట్లోకి నెడుతున్నారని, ప్రజల సొమ్మును పీల్చి పిప్పి చేస్తున్నారని సజ్జల రామకృష్ణారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

## అమరావతికి చట్టబద్ధత కల్పించేలా ఏపీ క్యాబినెట్ తీర్మానం

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన ఏపీ క్యాబినెట్ భేటీ ముగిసింది. రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ.. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్-5ను సవరించాల్సిందిగా మంత్రివర్గం తీర్మానం చేసింది. కొత్త రాజధాని స్థానంలో అమరావతి పేరును చేర్చాలని ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాకుండా నీరుకొండలో ఎస్ఆర్ఎం వర్సిటీ, 60 మీటర్ల ఎత్తు వరకు అకడమిక్ భవనాల నిర్మాణానికి క్యాబినెట్ అనుమతి ఇచ్చింది. రాష్ట్రంలో 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జిల కోర్టుల ఏర్పాటుకు ఆమోదం, వడ్డెర సంఘాలకు ప్రాధాన్యక్రమంలో ఖనిజ లీజుల కేటాయింపులపై చర్చ, ఖనిజ లీజుల కేటాయింపులో ప్రీమియం, సీనరేజ్ ఫీజుల్లో 50శాతం రాయితీ, కుప్పం బాలికల పాఠశాలలో పీఈటీ, నర్సు, రికార్డు అసిస్టెంట్ పోస్టుల మంజూరుకు ఆమోదం, 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ, జలవనరుల శాఖలో వివిధ ప్రాజెక్టుల ఆధునికీకరణ, మరమ్మతులకు పరిపాలన అనుమతులు, వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై నిర్ణయం తీసుకున్న రాష్ట్ర మంత్రివర్గం, ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని మంత్రి వర్గం నిర్ణయించింది.కొత్త రాజధానిగా సీఆర్డీఏ చట్టం పరిధిలోని అమరావతి పేరు చేర్చాలని క్యాబినెట్ తీర్మానించింది. ఎల్లుండి అసెంబ్లీలో 4 గంటలపాటు చర్చించి తీర్మానించాలని నిర్ణయించింది. రాజధాని చరిత్రను ప్రజలకు తెలియ జేయాలని సీఎం చంద్రబాబు క్యాబినెట్‌కు సూచించారు. క్యాబినెట్ సమావేశంలో భాగంగా విద్యుత్ వ్యవస్థపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఏప్రిల్ 5 నుంచి 14 లోపు ప్రతి నియోజకవర్గంలో 2 వేల చొప్పున సూర్యఘర్ కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయించారు. పీఎం కుసుమ్ ద్వారా పవర్ లాస్‌లు తగ్గించేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థల్ని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ల వద్ద ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సాంకేతికత అందిపుచ్చుకుంటూ సంస్కరణలు తీసుకొస్తూ విద్యుత్‌శాఖ ముందుకెళ్లాలని సూచించారు. " ఆదాయంలో 99శాతం జీతాలకే సరిపోతోంది. కేంద్ర సాయం అప్పులు, వడ్డీలు కట్టేందుకే సరిపోతోంది. క్లిష్టపరిస్థితుల్లోనూ సంక్షేమం అందిస్తూ అభివృద్ధి దిశగా నడిపిస్తున్నాం. కేంద్ర పథకాలను ఎక్కువగా మనం ఉపయోగించుకుంటున్నాం. ఈ పార్లమెంట్ భేటీలోనే రాజధానిగా అమరావతి చట్టబద్ధత సవరణ బిల్లు పెడతారు" అని సీఎం చంద్రబాబు అన్నారు.

## విద్య, పేదల వైద్యం మాకు అత్యంత ప్రాధాన్యాంశాలు

హైదరాబాద్: విద్య, పేదల వైద్యం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యాంశాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వైద్యానికి నిధులు కేటాయించి రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. శాసనసభలో సీఎం మాట్లాడారు. గత ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ బకాయిలను పెండింగ్‌లో ఉంచిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇప్పటివరకు తమ ప్రభుత్వం రూ.2,408 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేటు ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించినట్లు సీఎం వివరించారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. తమ ప్రభుత్వ హయాంలో రూ.2,046 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని చెప్పారు. గతంలో ఈ చెక్కుల విషయంలో అవినీతి జరిగిందన్నారు. 27 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామన్నారు. టీచింగ్ కాలేజీలకు రోగులు వెళ్లడం లేదని సీఎం అన్నారు. ఈ కాలేజీల నిర్వహణను గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని చెప్పారు. ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకొచ్చామని వివరించారు. విదేశాల్లో నిపుణులైన వైద్యుల సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. గోషామహల్‌లో 30 ఎకరాల్లో రూ.3వేల కోట్లతో ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నామన్నారు. ఆ పనులు వేగంగా జరిగేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



# శ్రీ సీతారామ దివ్య చరితం

## మంజుల పత్తిపాటి

జనకాత్మజా జానకీ జగదంబ రూపిణి
జ్యోతిర్మయి,
శుభలక్షణ శోభితాంగి శశిముఖి
శాంతస్వరూపిణి;
రఘువంశ తిలకుడైన రాముని
హృదయరత్నమై,
భువనమంత వెలుగొందె భక్తజన
పావన సౌభాగ్యము!

మృదుమందహాస విహారిణి మానస
సరస్సు కమలమై,
మంగళ గుణగణ గర్భిణి
మాతృస్వరూపిణి మాధుర్యమై;
అరణ్యాంతర గాఢవిపినమున
అనుబంధమై నిలిచినది,
అనురాగ దీప్తి సాక్షిగా అచంచల
సత్యసంకల్పమై!

రామో విగ్రహవాన్ ధర్మో రమణీయ
గుణసాగరో,
సీతా సహచర్యమున్ సదా
సౌమ్యమూర్తి సుపావనుడు;
సముద్రం సైతం సంభ్రమించు శౌర్య
గంభీర వైభవం,
సేతుబంధ కీర్తి సాక్షిగా సాగరమే
స్తుతించెను!

విరహాగ్ని వేడిలోనూ విశ్వాస దీప్తి
మాయంకాక,
సీతా హృదయం సత్యసింధు స్ఫటికమై
నిలిచెను;
రాముని నామస్మరణే రక్షణమై
మార్గదర్శిగా,
ధర్మదీపికగా దివ్యదాంపత్య గాథను
నిలిపెను!

అశోకవాటికలో ఆర్తిగా నిలిచిన ఆ
మంగళ రూపం,
అమృతధారల కన్నీరై ఆకాశమున్
పలికె గాథ;
ఆ దుఃఖ గాథతను చీల్చి
ఆంజనేయుని దర్శనముతో,
ఆశల చిగురులు విరిసె ఆత్మవిశ్వాస
సాక్షిగా!

లంకాపురి లయగర్జనలో రామబాణ
జ్వాలలతో,
దశముఖ దర్ప దహనమై ధర్మజయం
ఘోషించగా;
సీతా రాముల కలయికలో సర్వలోక
మంగళ గానం,
సత్యసంధాన సౌభాగ్యమై సకలజన
హృదయముల నిండె!

శ్రీరామ సీతల నామమిదే శాశ్వత
మంత్రస్వరూపము,
చిత్తశుద్ధి చెలిమెలై చిగురించే చైతన్య
దీపము;
భక్తి పరవశ తరంగిణిలో
భవసాగరము దాటించు,
పరబ్రహ్మ సాక్షాత్కార పథమిదే పావన
సత్యము

చైత్రమాస శుక్లపక్ష నవమి
పుణ్యకళ్యాణ పర్వదినంబున,
సేవాసౌభాగ్య సుధాసింధువై నా
చిత్తమున్ పరిపూర్ణమై;
మంజుల పత్తిపాటి
మృదులకరాంబుజములందు
శ్రీ సీతారామ కల్యాణ కృత్యము
సుగంభీరమై సాగుచుండగా,
కరుణామయ! కటాక్ష కృపాప్రవాహమే
కలిగించితివి ఈ మహాభాగ్యమున్
రామయ్య!
భక్తి పరవశ హృదయంతో శరణాగతి
సమర్పించగా,
జన్మార్థక పరమసాఫల్యమై
జయనినాదములై విరిసె!

శ్రీ సీతారామ చరణారవింద
సేవాసుధా ప్రసాదమున్ స్ఫూర్తి
సింధువై,
మంజుల కలమున్ కళామాత కృపతో
పద్యరత్నాల వికాసమై;
భక్తహృదయ భావసుమాల వాక్సుధా
ప్రవాహమున్ వెలిగించగా,
సీతారామ కటాక్షమే ధన్యజీవిత
సత్యమై నిలిచె!

శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ
శుభాకాంక్షలు!
రచన: మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్
కమిటీ డైరెక్టర్,
చరవాణి 9347042218
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం.



# దేశ ప్రజలకు మరో బిగ్ షాక్..
# ఏప్రిల్ 1 నుంచి మందుల ధరలు పెరుగుతాయ్!

రాజేంద్రనగర్,మార్చి26(నేటి శుభోదయ):ఏప్రిల్ 1,2026 నుండి దేశవ్యాప్తంగా సామాన్యులకు అత్యవసరమైన మందుల ధరలు స్వల్పంగా పెరగనున్నాయి. పెయిన్ కిల్లర్స్, యాంటీబయాటిక్స్, జ్వరాన్ని తగ్గించే మందులతో సహా సుమారు 1,000కు పైగా జీవన రక్షక ఔషధాల ధరల పెరుగుదలకు 'జాతీయ ఫార్మాస్యూటికల్ ధరల నిర్ణాయక అధికార సంస్థ' (ఎంపీపీఏ) పచ్చజెండా ఊపింది.ఈ ధరల సవరణ 'జాతీయ అత్యవసర మందుల జాబితా' (ఎన్ఎల్ఈఎం)లో ఉన్న మందులకు మాత్రమే వర్తిస్తుంది.న్యూస్18 హిందీ వెల్లడించిన కథనం ప్రకారం..ఈ ధరల పెరుగుదల ప్రధానంగా టోకు ధరల సూచిక (డబ్ల్యూపి ఐ) లో వచ్చిన మార్పుల ఆధారంగా జరుగుతుంది.వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం,గత ఏడాదితో పోలిస్తే 2025లో టోకు ధరల సూచిక 0.64956 శాతం మేర పెరిగింది.దీనిని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం,మందుల ధరలను కూడా దాదాపు 0.6 శాతం మేర పెంచడానికి అనుమతించింది.ఫార్మా కంపెనీలు తమ ఉత్పత్తి వ్యయాన్ని భర్తీ చేసుకోవడానికి వీలుగా ఏటా ఇలాంటి క్రమబద్ధమైన సర్దుబాట్లు చేయడం ఒక సాధారణ ప్రక్రియగా మారింది.ఈ నిర్ణయం వల్ల మనం నిత్యం వాడే అనేక సాధారణ మందుల ధరలు ప్రభావితం కానున్నాయి.ముఖ్యంగా జ్వరం, తలనొప్పి కోసం వాడే పారాసెటమాల్ వంటి మందులు ఖరీదైనవిగా మారుతాయి.వీటితో పాటు ఇన్ఫెక్షన్ల నివారణకు వాడే అజిత్రోమైసిన్, సిప్రోఫ్లోక్సాసిన్ వంటి యాంటీబయాటిక్స్, రక్తహీనతకు వాడే ఐరన్



మాత్రలు,విటమిన్, మినరల్ సప్లిమెంట్లు కూడా ఈ జాబితాలో ఉన్నాయి.కోవిడ్-19 చికిత్సలో వాడే కొన్ని మందులు,స్టెరాయిడ్ల ధరలు కూడా స్వల్పంగా పెరగనున్నాయి.ధరలు ఎందుకు పెరుగుతున్నాయ్ మందుల ధరలు పెరగడానికి ముడి పదార్థాల కొరత,వాటి ధరలు ఆకాశాన్నంటడమే ప్రధాన కారణమని ఫార్మా పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.ముఖ్యంగా ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయ సరఫరా వ్యవస్థ దెబ్బతింది.దీనివల్ల మందుల తయారీకి అవసరమైన 'యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్స్', లిక్విడ్స్ ధరలు 30 నుండి 35 శాతం వరకు పెరిగాయి.అలాగే ప్యాకేజింగ్ కోసం వాడే అల్యూమినియం ఫాయిల్,పీవీసీ,గ్లిజరిన్ ధరలు కూడా భారీగా పెరగడంతో,ఈ స్వల్ప ధరల పెంపు తమకు పెద్దగా ఊరటనివ్వదని కంపెనీలు భావిస్తున్నాయి.సామాన్యుల దృక్కోణంలో చూస్తే,ఈ ధరల పెంపు జేబుకు కొంత భారంగానే అనిపిస్తుంది.పెరుగుదల కేవలం 0.6 శాతమే అయినప్పటికీ,వేలాది మందుల మీద ఈ ప్రభావం పడటం వల్ల నెలవారీ మందుల ఖర్చు పెరుగుతుంది.ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ రోజూ మందులు వాడే మధ్యతరగతి,పేద కుటుంబాలపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది.అయితే,బ్రాండెడ్ మందుల కంటే జెనరిక్ మందులు తక్కువ ధరకే అందుబాటులో ఉంటాయని,వినియోగదారులు వాటిని ఎంచుకోవడం ద్వారా కొంత మేర ఖర్చు తగ్గించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.ఇవి కూడా చదవండి:8వ పే కమిషన్:ఉద్యోగుల జీతాల పెంపుపై అదిరిపోయే అప్డేట్ ఇచ్చిన ప్రభుత్వం..చిందులేసే సమయం వచ్చేసింది!.ప్రభుత్వం ఎన్‌పీపీఏ ద్వారా ధరలను నియంత్రిస్తూ,ప్రజలకు అత్యవసర మందులు నిరంతరం అందుబాటులో ఉండేలా చూస్తోంది. ఒకవేళ ధరలను అస్సలు పెంచకపోతే,కంపెనీలు ఉత్పత్తిని నిలిపివేసే ప్రమాదం ఉంది,తద్వారా మార్కెట్లో మందుల కొరత ఏర్పడవచ్చు.ఈ సమస్య తలెత్తకుండా ఉండటానికే ప్రభుత్వం ఈ సమతుల్య నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 1 నుండి అమలులోకి వచ్చే ఈ మార్పులను పర్యవేక్షిస్తూ,సామాన్యులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆశించవచ్చు.

# వైద్యులు అందుబాటులో ఉండాలి

**రోగులకు సమయానుగుణంగా వైద్యం అందించాలి**
**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి**
**- చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం అంగన్వాడీ కేంద్రాల సేవలు కీలకం**
**- విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం**
**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



జనగాం, నేటి శుభోదయ ::: గురువారం, జిల్లాలోని బచ్చన్నపేట మండల పరిధిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది రిజిస్టర్, ఓపి రిజిస్టర్, పిల్లల వార్డు, ఇన్ పేషేంట్ వార్డులను, మందుల నిల్వలను పరిశీలించారు.ఓపీ ద్వారా ప్రతి రోజు ఎంత మంది వైద్యం పొందుతున్నారు? అలాగే ఎంత మంది గర్భిణీ స్త్రీలకు ప్రసవాలు జరిగాయి? అని వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీల ప్రసవాల సంఖ్యను మరింతగా పెంచాలని, అందుకు తగ్గట్లుగా వైద్యాధికారులు, ఆశాలు పని చేయాలన్నారు.ఇన్ పేషేంట్ వార్డులోకి వెళ్లి రోగులతో మాట్లాడారు. ఏ సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో వైద్యం తీసుకుంటున్నారు? అని కలెక్టర్ ఆరా తీశారు.అలాగే ఆసుపత్రి లోపల, పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను తొలగించాలని, చెట్లను సంరక్షిస్తూ పచ్చదనాన్ని పెంపొందించాలని తెలిపారు. అనంతరం అదే మండలంలోని రాఘవాపూర్, మన్సాన్ పల్లి, లింగంపల్లి, కొన్నె, రామచంద్రాపురం, ఇటిక్యాల పల్లి గ్రామాల్లో జరుగుతోన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ పర్యవేక్షించారు.ఈ నేపథ్యంలో వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, నాణ్యతాప్రమాణాలను తప్పకుండా పాటించాలని అధికారులకు సూచించారు. పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మాణ సామగ్రి నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.అలాగే లబ్ధిదారులతో మాట్లాడి, ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, గృహ ప్రవేశాలు చేయాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి అర్హులైన కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించడమే లక్ష్యమని, అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ గారు స్పష్టం చేశారు. తదనంతరం అదే మండలంలోని మన్సాన్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, తనిఖీ చేపట్టారు.ఈ క్రమంలో కేంద్రంలో నమోదైన చిన్నారుల ఎత్తు, బరువు కొలతలను పరిశీలించారు. పిల్లల ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షించడం ఎంతో ముఖ్యమని, ప్రతి చిన్నారి ఎత్తు, బరువు వివరాలను క్రమం తప్పకుండా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి, వారికి ప్రత్యేక ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. అలాగే చిన్నారుల ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలను అడిగి తెలుసుకొని, వృద్ధి చార్టుల ఆధారంగా పిల్లల ఆరోగ్య స్థితిని విశ్లేషించి, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. చిన్నారుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం అంగన్వాడీ కేంద్రాల సేవలు కీలకమని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, గుడ్లు, పాలు, పప్పులు తదితరాల నాణ్యతను పరిశీలించారు. ఆహార పదార్థాల నిల్వ విధానం, వంటశాల పరిశుభ్రత, పిల్లల హాజరు వివరాలను పరిశీలించారు.అలాగే గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న సేవలు, పోషణ కార్యక్రమాల అమలు విధానంపై వివరాలు తెలుసుకున్నారు. రికార్డులను కూడా పరిశీలించి, సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.అనంతరం అదే మండలంలోని మన్సాన్ పల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ గారు సందర్శించి, ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న బోధన విధానం, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించారు.విద్యార్థులతో మాట్లాడి, వారి చదువు స్థాయి, అర్థం చేసుకునే సామర్థ్యాన్ని కలెక్టర్ పరీక్షించారు.పాఠ్యాంశాల బోధనను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు విధానాన్ని పరిశీలించి, ఆహార నాణ్యత, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు అనుకూలమైన వాతావరణం కల్పించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో హౌసింగ్ పీడీ మాతృ నాయక్ గారు, ఇతర సంబంధిత అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు జాగ్రత్తలతో రోడ్డు ప్రమాదాల నివారణ

**: త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ముందస్తు జాగ్రత్తలు పాటించడంతోనే రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు అన్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను తగ్గించాలనే సంకల్పంతో రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతిష్ఠాత్మకంగా పోలీసుశాఖ రూపొందించిన మూడోవ విడత 'అరైవ్, అలైవ్' ప్రచార కార్యక్రమంలో భాగంగా ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని మిర్చి మార్కెట్ లో రైతులకు, ట్రకు డ్రైవర్లకు, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మోహన్ బాబు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్ అలైవ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వివరించారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి, రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు, ప్రముఖులు, మీడియా, ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతలో తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది తమ ధ్యేయమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లలో సీటు బెల్టులు పెట్టుకోకపోవడం, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వాడడం, మద్యం సేవించి నడపడం, సిగ్నల్ జంప్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోల ఓవర్ లోడింగ్, ఎడమవైపు నుంచి ఓవర్ టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై ఈ ప్రచారంలో ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు.

# శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాముడు సత్యానికి, న్యాయానికి నిలువెత్తు ప్రతిరూపమని పేర్కొన్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, శాంతి, సహనం, విశ్వాసం వంటి విలువలు ఆదర్శమన్నారు. సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొని ప్రతి ఒక్కరూ శాంతియుతంగా జీవించాలని ఆకాంక్షించారు. యువత శ్రీరాముడి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో ముందుకు సాగాలని తెలిపారు. సీతారామచంద్రుల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఇంట సుఖశాంతులు నెలకొనాలని కోరుకున్నారు. భక్తి, శ్రద్ధలతో శ్రీరామ నవమిని జరుపుకోవాలని, ఈ పర్వదినం అందరికీ శుభ ఫలితాలను అందించాలని నామ ఆకాంక్షించారు.

## మహిళల సాధికారతకు ఉచిత కుట్టుమిషన్
# శిక్షణ కేంద్రం ప్రారంభం

**మేయర్ పునుకొల్లు నీరజ**



ఖమ్మం, నేటి శుభోదయ ::: మ్మం కార్పొరేషన్ పరిధిలోని 46వ డివిజన్‌లో మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడే ఉద్దేశంతో ఉచిత కుట్టుమిషన్ ట్రైనింగ్ సెంటర్‌ను ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ తన సొంత ఖర్చులతో శిక్షణ పొందుతున్న మహిళలకు టేపులు, కత్తెర్లు, నోట్‌బుక్స్‌తో పాటు కుట్టు మిషన్ నేర్చుకోవడానికి అవసరమైన పరికరాలను అందజేశారు.సత్యమార్గం సర్వీస్ సొసైటీ స్థాపకురాలు శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా ఖమ్మం నగరంలో వందలాది మహిళలు కుట్టు విద్యను నేర్చుకుని ఉపాధి పొందుతున్నారని తెలిపారు. కుట్టుమిషన్ నేర్చుకోవడం ద్వారా మహిళలు పంజాబీ డ్రెస్సులు వంటి దుస్తులను తయారు చేసి ఆర్థికంగా స్వావలంబన సాధించవచ్చని వివరించారు.మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ కుటుంబంలో భర్త ఒక్కరే సంపాదించే పరిస్థితి కాకుండా మహిళలు కూడా ఆదాయంలో భాగస్వాములు కావాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా బలపడినప్పుడే కుటుంబ అభివృద్ధి సాధ్యమవుతుందని, పిల్లల భవిష్యత్తు మెరుగుపడుతుందని అన్నారు.అలాగే మహిళలు తప్పనిసరిగా డ్వాక్రా గ్రూపుల్లో సభ్యత్వం పొందాలని, ఈ గ్రూపుల ద్వారా ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించి ఆర్థిక సహాయం పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, తదితరులు పాల్గొన్నారు.




# భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ ఉత్సవ కమిటీ మెంబర్ గా రంగా జనార్ధన్ రావు



వైరా, నేటి శుభోదయ ::: భద్రాచలం రామాలయం ట్రస్ట్ బోర్డు ఉత్సవ కమిటీ మెంబర్ గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లా వైరా కి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు రంగా జనార్దన్ రావు ను నియమించారు. ఈ సందర్భంగా రంగా జనార్దన్ రావు నా మీద నమ్మకంతో భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ ఉత్సవ కమిటీ మెంబర్ గా అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణకు ,మాజీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ కు, కార్పొరేషన్ చైర్మన్ లకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజాసేవలో బిజెపి నాయకుడు ఇంజమురి నర్సింహా

**-వెల్జాల్ చలివేంద్రం,3రోజులుగా మజ్జిగ పంపిణి**




నేటిశుభోదయ:తలకొండపల్లి (మార్చి:26)రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం దగ్గర తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ బీజేపీ నాయకుడు ఇంజమురి నర్సింహా వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు మజ్జిగ పంపిణి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఇంజమురి నర్సింహా మాట్లాడుతూ వెల్జాల గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహర్తిని తీర్చడానికి మంచి ఆలోచనతో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు. గ్రామంలో గెలిచిన ఓడిన ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా పనిచేయాలని,భారతీయ జనతా పార్టీ నేర్పిన స్ఫూర్తితోఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమణి రాఘవేందర్ గౌడ్,విజయ్ యాదవ్, శ్రీశైలం గౌడ్, చింతకాయల రాము, ఆయిల్ రాఘవేందర్ గౌడ్,శివ విజయ్ కుమార్, సత్యం గౌడ్,గుంత రవికుమార్,షఫీ, లింగమయ్య, బాలస్వామి, ఆంజనేయులు, కృష్ణ, రాజు, చందు,అయ్యాపు రెడ్డి,పృధ్వి,గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# కూరగాయల మార్కెట్లో అక్రమాలకు చెక్

**: ఎఎంసి చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్**



నేటి శుభోదయ వికారాబాద్ 26 మార్చి :తెలంగాణ శాసనసభ సభాపతి మరియు వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు వికారాబాద్ కూరగాయల మార్కెట్ (బీట్లు)ను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్, వైస్ చైర్మన్ మల్లేశం కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్‌కు వచ్చిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతులకు తమ పంటలకు సరైన ధర అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.మార్కెట్‌లో జరిగే కొనుగోలు-అమ్మకాలు పారదర్శకంగా ఉండాలని అధికారులు మరియు కమిషన్ ఏజెంట్లకు సూచించారు. ప్రతిరోజూ కూరగాయల ధరల పట్టికను స్పష్టంగా ప్రదర్శించి, మార్కెట్ కమిటీ సిబ్బందికి వివరాలు అందించాలని ఆదేశించారు. రైతుల నుంచి అనవసర వసూళ్లు జరగకుండా ముట్టిలు, హమాలీ వంటి అన్యాయ పద్ధతులను పూర్తిగా తొలగిస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం నిర్ణయించిన కమిషన్ మాత్రమే తీసుకోవాలని, ప్రతి విక్రయానికి రైతులకు తప్పనిసరిగా రసీదు (తడ్ పట్టి) ఇవ్వాలని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే కమిషన్ దారులపై



కఠిన చర్యలు తీసుకొని వారి లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు.రైతులు లాభపడేలా అందరూ సమన్వయంతో పని చేయాలని, కూరగాయల మార్కెట్‌లో త్వరలోనే అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెజిటేబుల్ మార్కెట్ కమిషన్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కిష్టారెడ్డి, కమిషన్ ఏజెంట్లు మరియు మార్కెట్ కమిటీ కార్యాలయ సిబ్బంది రాజు, ఆనంద్, రవి, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# రక్తాన్ని శ్రమగా మార్చి పంటలు పండిస్తున్న అన్నదాతలు

**వెంటనే మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి**

**మొక్కజొన్న కొనుగోళ్లపై పరిమితిని ఎత్తివేయాలి**

**అకాల వర్షాలను నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి**

**నిద్రపోతున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పందించకపోతే ప్రత్యక్ష ఆందోళనలు ఉధృతం**

**రాజకీయాలకు అతీతంగా హక్కుల కోసం రైతులు పోరాటంలోకి రావాలి**

**సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు**



బోనకల్, మార్చి 26 ::అన్నదాతలు రక్తాన్ని శ్రమగా మార్చి పంటలు పండిస్తున్నారని, వెంటనే మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, మొక్కజొన్న కొనుగోలుపై పరిమితిని వెంటనే ఎత్తివేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం లోని బోనకల్ మండల కేంద్రంలో సీపీఐ(ఎం), తెలంగాణ రైతు సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో రైతు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు రెండు గంటలపాట ఆందోళన నిర్వహించారు. తొలుత స్థానిక సిఐటియు కార్యాలయం నుంచి ప్రదర్శనగా బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయం, స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్ మీదుగా తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడే రెండు గంటలపాటు ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినత పత్రాన్ని తహశీల్దార్ మద్దెల రమాదేవికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అనంతరం ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్నకు రూ.330, పత్తికి రూ.800 బోనస్ ప్రకటించిన అన్నారు. తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా 10 లక్షల ఎకరాలలో మొక్కజొన్న పంట సాగు చేస్తే కేవలం ఖమ్మం జిల్లాలోని లక్ష ఎకరాలలో మొక్కజొన్న పంట సాగు చేశారన్నారు. ఎకరానికి 25 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తామని ప్రభుత్వాలు ప్రకటించడం దారుణమన్నారు. ఎకరానికి సుమారు 40 క్వింటాలు దిగుబడి వస్తుందని, మిగిలిన మొక్కజొన్న పంటను ఎవరు కొనుగోలు చేయాలని ఆయన ప్రశ్నించారు. నేడు మొక్కజొన్న రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర రూ. 2400 రూపాయల ప్రకటించిందని, కానీ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో దళారులు గ్రామాలలోకి రంగ ప్రవేశం చేసి క్వింటా కేవలం రూ.1600 రూపాయలకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారన్నారు. దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ ఏడాది అకాల వర్షాలు వలన పత్తి, మొక్కజొన్న పంట రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. నష్టపోయిన మొక్కజొన్న రైతులకు వెంటనే పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కోతుల నుంచి మొక్కజొన్న పంటను కాపాడుకోవడానికి అన్నదాతలు అనేక కష్టాలు పడ్డారన్నారు.

ఖమ్మంజిల్లాలుతాజా వార్తలుతెలంగాణ రౌండప్ రక్తాన్ని శ్రమగా మార్చి పంటల పండిస్తున్న అన్నదాతలు వెంటనే మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలిమొక్కజొన్న కొనుగోళ్లపై పరిమితిని ఎత్తివేయాలి అకాల వర్షాలను నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి నిద్రపోతున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పందించకపోతే ప్రత్యక్ష ఆందోళనలు ఉధృతం రాజకీయాలకు అతీతంగా హక్కుల కోసం రైతులు పోరాటంలోకి రావాలి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు నవతెలంగాణ బోనకల్ అన్నదాతలు రక్తాన్ని శ్రమగా మార్చి పంటలు పండిస్తున్నారని, వెంటనే మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, మొక్కజొన్న కొనుగోలుపై పరిమితిని వెంటనే ఎత్తివేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం లోని బోనకల్ మండల కేంద్రంలో సీపీఐ(ఎం), తెలంగాణ రైతు సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో రైతు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు రెండు గంటలపాట ఆందోళన నిర్వహించారు. తొలుత స్థానిక సిఐటియు కార్యాలయం నుంచి ప్రదర్శనగా బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయం, స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్ మీదుగా తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడే రెండు గంటలపాటు ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినత పత్రాన్ని తహశీల్దార్ మద్దెల రమాదేవికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్నకు రూ.330, పత్తికి రూ.800 బోనస్ ప్రకటించిన అన్నారు. తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా 10 లక్షల ఎకరాలలో మొక్కజొన్న పంట సాగు చేస్తే కేవలం ఖమ్మం జిల్లాలోని లక్ష ఎకరాలలో మొక్కజొన్న పంట సాగు చేశారన్నారు. ఎకరానికి 25 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తామని ప్రభుత్వాలు ప్రకటించడం దారుణమన్నారు. ఎకరానికి సుమారు 40 క్వింటాలు దిగుబడి వస్తుందని, మిగిలిన మొక్కజొన్న పంటను ఎవరు కొనుగోలు చేయాలని ఆయన ప్రశ్నించారు. నేడు మొక్కజొన్న రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర రూ. 2400 రూపాయల ప్రకటించిందని, కానీ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో దళారులు గ్రామాలలోకి రంగ ప్రవేశం చేసి క్వింటా కేవలం రూ.1600 రూపాయలకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారన్నారు. దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ ఏడాది అకాల వర్షాలు వలన పత్తి, మొక్కజొన్న పంట రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. నష్టపోయిన మొక్కజొన్న రైతులకు వెంటనే పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కోతుల నుంచి మొక్కజొన్న పంటను కాపాడుకోవడానికి అన్నదాతలు అనేక కష్టాలు పడ్డారన్నారు.

రైతులను వ్యవసాయం నుంచి దూరం చేసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని విమర్శించారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మన దేశంపై పెత్తనం చేస్తున్నాడని, దీనికి కారణం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతకాని తనం అన్నారు. అమెరికా నుంచి మనం ఏది దిగుమతి చేసుకోవాలో, పన్ను ఎంత చెల్లించాలో, అదేవిధంగా మన దేశం నుంచి అమెరికాకు ఏది ఎగుమతి చేయాలో ఎంత పన్ను విధించాలో రెండు కూడా డోనాల్డ్ ట్రంప్ నిర్ణయించడం బాధాకరమన్నారు. పెట్టుబడుదారులకు, కార్పొరేట్ సంస్థలకు వ్యవసాయ భూములను కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా మొక్కజొన్న పంట పండించే ఐదు మండలాలలో బోనకల్ మండలం ఒకటన్నారు. మొక్కజొన్న రైతులు అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులను ఆదుకోకుండా, మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకుండా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నిద్రపోతున్నాడా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు తగిన విధంగా న్యాయం చేయకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వం వైపు నుంచి స్పందన లేకపోతే రాజకీయాలకు అతీతంగా రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రైతుల కోసం సాగుతున్న పోరాటంలో రాజకీయాలకు అతీతంగా రైతులందరూ పాల్గొని తమ హక్కులు సాధించుకోవాలని కోరారు. సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, చింతలచెరువు కోటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కిలారు సురేష్, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కొమ్మినేని నాగేశ్వరరావు, తుళ్లూరు రమేష్, నాయకులు జొన్నలగడ్డ సునీత గుడ్డూరి ఉమ, దొండపాటి సత్యనారాయణ, జోనిబోయిన గురవయ్య, బంధం శ్రీనివాసరావు, గుగులోత్ నరేష్, కేతినేని నాగేశ్వరరావు, గుగులోతు పంతు, చలమల హరికిషన్ రావు, పుచ్చకాయల వల్లరాజు ముంగి వెంకన్న కారంగుల చంద్రయ్య ఎర్రదేశి నరసింహారావు, గుడ్డూరి వెంకట నరసయ్య, పొన్నం వెంకటేశ్వర్లు, తాత వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యాలయం, పెన్షన్ కేంద్రన్ని సందర్శించిన మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి

**కేఆర్ మనోహర్ రెడ్డి.**

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**



(నేటిశుభోదయ) మార్చి 26.:సిరికొండ మండలం పెద్ద వాల్గోట్ గ్రామంలో పంచాయతీ కార్యాలయంన్ని గురువారం ఎంపీడీవో కేఆర్ మనోహర్ రెడ్డి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్ వాడి, సబ్ హెల్త్ సెంటర్ లకు సంబంధించిన రికార్డులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విధుల్లో నిర్లక్ష్యం వహించకుండ రికార్డులను పక్కాగా నిర్వహించాలిని సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే పెన్షన్ పంపిణీ కేంద్రన్ని పరిశీలించి పెన్షన్ దారులకి ఎలాంటి ఇబ్బంది కలగకుండ సకాలంలో పెన్షన్ పేమెంట్ చేసి వృద్ధులకి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ చూడలని పోస్టల్ సిబ్బందికి తగు సూచనలు సూచించారు. వేసవి కాలం దృష్ట్యా పెన్షన్ దారులకి ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండ బీపీఎం మరియు గ్రామ పంచాయతీ సెక్రటరీ మరియు సర్పంచ్ సమన్వయత్వంతో పని చేయలని ఆలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టకంగా చేపట్టిన ఫేస్ రికగ్నిజడ్ తో పెన్షన్ చెల్లింపులను మండల్ కోర్డినేటర్ రమేష్ ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల్ కోర్డినేటర్ రమేష్, బీపీఎం అనిల్, సర్పంచ్ పిట్ల వనితనర్సింగ్, ఉపసర్పంచ్ రాములు, పంచాయతీ సెక్రటరీ రాజు నాయక్, తదితరులు పాల్గొన్నరు.



## పంచాయతీ సిబ్బందికి టోపీలు పంపిణీ

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**



(నేటిశుభోదయ)మార్చి25.:సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో పంచాయతీ సిబ్బందికి ఉపసర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో వేసవికాలం ప్రారంభమైన సందర్భంగా ఎండ తీవ్రతకు తట్టుకునేందుకు సిబ్బందికి ఉపసర్పంచ్ రొక్కాం సంపత్ రెడ్డి టోపీల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షేక్ మగ్గదు, సర్పంచ్ సంద్ర లతశంకర్, వార్డు సభ్యులు హేమంత్ పంచాయతీ కారోబార్ కార్మికులు తదితరులు పాల్గొన్నరు.



## అంగన్ వాడి కేంద్రంలో గర్భిణీ మహిళకి ఘనంగా శ్రీమంతం కార్యక్రమం ఏర్పాటు

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**



(నేటి శుభోదయ)మార్చి 25.:సిరికొండ మండలంలోని గోప్య తండా అంగన్ వాడి కేంద్రంలో సర్పంచ్ భూక్య మంజులసంతోష్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం గర్భిణీకి సాంప్రదాయబద్ధంగా శ్రీమంతం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీకి పండ్లను, పోషకాహార కిట్లను అందజేశారు. తల్లి,బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి కేంద్రం సిబ్బంది, ఆశ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొని గర్భిణికి శుభాకాంక్షలు తెలిపారు.

## 25వ డివిజన్ రిక్కాబజార్ సెంటర్ నందు ఇందిరమ్మ ఇల్లు ను లబ్ధిదారితో కలిసి ప్రారంభించిన కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకటేశ్వర్లు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో గల 25వ డివిజన్ రిక్కాబజార్ సెంటర్ నందు ఇందిరమ్మ ఇల్లు ను లబ్ధిదారితో కలిసి కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకటేశ్వర్లు ప్రారంభించారు . గత 30 సంవత్సరాలుగా 25వ డివిజన్ రిక్కా బజార్ సెంటర్ ప్రాంతంలో రేకుల ఇంట్లో నివాసమంటూ టీ స్టాల్ మీద కుటుంబాన్ని పోషించుకుంటూ గడుపుతున్నామని ఎప్పటినుంచో తను సొంతిల్లు కట్టుకొని దాంట్లో ఉండాలని కోరిక ఉండేది . కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మా సొంత ఇంటి కళ్ళ నెరవేరిందని లబ్ధిదారి గుమ్మడివెల్లి ఉషా భర్త సుబ్బారావు హర్ష వ్యక్తం చేశారు .



## డిగ్రీ కళాశాల కు నాలుగు అప్రెంటిస్ షిప్ డిగ్రీ కోర్సులు

ఖమ్మం, నేటి శుభోదయ ::: రానున్న వార్షిక విద్యాసంవత్సరం 2026-27నుండి స్థానిక ఎస్ ఆర్ బి జిఎన్.ఆర్ కళాశాలలో నాలుగు అప్రెంటిస్ షిప్ ఎంబెడెడ్ డిగ్రీ కోర్సులను దోస్త్ -2026 లో అందుబాటులో కి రానున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా కార్యదర్శి యోగితారాణా ఉత్తర్వులు జారీ చేశారని వెల్లడించారు.బి.ఎస్.సి.ఫిజికల్ సైన్స్ గ్రాఫిక్ డిజైన్ -డిజిటల్అడ్వర్టైజింగ్, బిబిఎ రిటైల్ ఆపరేషన్స్, బి.ఎస్.సి హెల్త్ కేర్ మేనేజ్మెంట్, బి.కాం బిఎఫ్ఎస్ఐకోర్సులు , అందుబాటులోకీ వచ్చాయని తెలిపారు.ప్రతిఒక కోర్సులో 60 సీట్లు ఉంటాయన్నారు.ఈకోర్సుల ప్రత్యేకత సంబంధిత డీగ్రీ కోర్సు చదువుతూనే పరిశ్రమలలో పని అనుభవం, స్టైఫండ్ పొందేలా రూపొందించిన విద్యా కోర్సులని స్పష్టం చేశారు.తరగతిగది అభ్యాసాన్ని, పని అనుభవంతో కలుపుతుందని వివరించారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## నేడు నిధి ఆప్ కె నికట్ కార్యక్రమం

**ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ శ్రీనివాస్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: నేడు (శుక్రవారం) జీవి మాల్, గొల్లగూడెం నందు నిధి ఆప్ కె నికట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రాంతీయ పీఎఫ్ కమీషనర్ వై.డి. శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ వరంగల్ ప్రాంతీయ కార్యాలయం తమ పరిధిలోని సంస్థల యాజమాన్యం, ఉద్యోగులు, పింఛనుదారుల కోసం నిధి ఆప్ కె నికట్ కార్యక్రమాన్ని ఉ. 9.30 గంటల నుంచి సా. 4.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఉద్యోగులకు ఆన్ లైన్ సేవల విధి విధానాలు, కొత్త సంస్థల యజమానుల పరిచయాలు, విధి విధానాలు, సంస్థల యజమానులకు ఆన్ లైన్ సేవల విధి విధానములు, పెన్షనర్లకు వారి సమస్యలు, జీవన ప్రమాణ సేవలు, పీఎం వికసిత భారత్ రోజ్ గార్ యోజన పై అవగాహన చేపట్టుట జరుగుతుందనిఆ ప్రకటనలో పీఎఫ్ ప్రాంతీయ కమీషనర్ పేర్కొన్నారు.

## గిరిజన భవన్ సమస్యపై అడిషనల్ కలెక్టర్ శ్రీజ ని కలిసిన గిరిజన సంఘం నేత భూక్యా వీరభద్రం



వైరా, నేటి శుభోదయ ::: వైరా నియోజకవర్గ కేంద్రంలో అసంపూర్తిగా నిలిచిపోయిన గిరిజన భవన్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని తెలంగాణ గిరిజన సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ కు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ దాదాపు 10 సంవత్సరాలుగా గిరిజన భవన్ నిర్మాణం పూర్తి కాకపోవడం బాధాకరమని తెలిపారు. ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ద్వారా తగిన నిధులు కేటాయించి, నిర్మాణ పనులను వెంటనే పునఃప్రారంభించి పూర్తి చేయాలని కోరారు. భవన నిర్మాణం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వైరా పర్యటనలో ఉన్న అడిషనల్ కలెక్టర్ శ్రీజ కు అసంపూర్తిగా ఉన్న గిరిజన భవన్ ప్రస్తుత పరిస్థితిని వివరించి సమస్య తీవ్రతను తెలియజేశారు. దీనిపై స్పందించిన అడిషనల్ కలెక్టర్ శ్రీజ సమస్య పరిష్కారానికి త్వరలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు భూక్యా కృష్ణ నాయక్, వైరా డివిజన్ నాయకులు బానోతు హరిచంద్, ధరావత్ నరసింహారావు నాయక్, తేజావత్ సీతారాములు, భానోత్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా**

**సీజనల్ గా వచ్చే వ్యవసాయ పంటలపై రాష్ట్ర ప్రభుత్వంకు ముందు చూపు లేదు**

**సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం**




వైరా, నేటి శుభోదయ ::: మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. అనంతరం తహశీల్దార్ సురేష్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భుక్యా వీరభద్రం మాట్లాడుతూ వ్యవసాయ పంటలపై రాష్ట్ర ప్రభుత్వంకు ముందు చూపు లేదని, వ్యవసాయ శాఖ మంత్రి మన జిల్లాలో ఉన్నప్పటికీ రైతులకు ఏవిధమైన ప్రయోజనం లేదని విమర్శించారు. వ్యవసాయ పంటలపై ప్రభుత్వం వైపు నుండి కొనుగోలు చేసి రైతులకు నష్టం లేకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని, సంబంధిత అధికారులతో చర్చించి పంటలను కొనుగోలు చేసే విధానం చూడాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్నలు పంట చేతికి వచ్చి రైతులు తక్కువ రేటుకు ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకుంటున్న సమయంలో కూడా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం రైతుల దురదృష్టమని అన్నారు. రైతులు యూరియా కట్టల కోసం పడి కాపులు కాసి పంట పండించి, అమ్ముకునే సమయానికి తక్కువ రేటుకు దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి కాంగ్రెస్ పాలనలో వచ్చిందని అన్నారు. వైరాలో మార్కెట్ ఉన్నప్పటికీ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం సిగ్గు చేటు అన్నారు. రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతూ నష్టపోతున్నారని, వెంటనే మొక్కజొన్నలు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే వైరా ప్రాజెక్టు క్రింద రబి ధాన్యం నెల రోజుల్లో వచ్చే అవకాశం ఉందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి గన్ని సంచులు సరిపడా వచ్చే విధంగా చూడాలని కోరారు .ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, డివిజన్ నాయకురాలు మచ్చా మణి, వైరా రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, పట్టణ నాయకులు హరి వెంకటేశ్వరరావు, కొంగర సుధాకర్, షేక్ నాగూల్ పాషా, కామినేని రవి, మల్లేంపాటి రామారావు, బెజవాడ వీరభద్రం, బాణాల కృష్ణమాచారి, మాడపాటి మల్లికార్జునరావు, నల్లమల కోటేశ్వరరావు, ముత్తమాల విజయరాజు, పాపగంటి రాంబాబు, మాదినేని శ్రీనివాసరావు, గుత్తా వాసు తదితరులు పాల్గొన్నారు.


## పీఎం స్వనిధి లబ్ధిదారులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు



ఖమ్మం, నేటి శుభోదయ :::రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు, ఖమ్మం మెప్మా సమన్వయంతో పీఎం స్వనిధి లబ్ధిదారులైన వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక 'ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం' నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఆర్‌బీఐ ఏజీఎం యశ్వంత్ సాయి, ఖమ్మం ఎల్‌డీఎం ఏ. రవి ప్రసాద్, టీఎంసీ సుజాత, టీజీబీ రీజినల్ మేనేజర్ ప్రసన్న కుమార్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీఎం హరినాథ్, ఎస్‌బీఐ మేనేజర్ శ్రీనివాస్, ఇతర బ్యాంక్ అధికారులు, సీఎఫ్ఎల్ ప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులు వీధి వ్యాపారులకు ఈ క్రింది అంశాలపై అవగాహన కల్పించారు. పొదుపు అలవాటు, వ్యాపార లాభాల్లో కొంత భాగాన్ని భవిష్యత్తు అవసరాల కోసం పొదుపు చేయడంలోని ప్రాముఖ్యత.డిజిటల్ లావాదేవీలు, నగదు రహిత చెల్లింపుల ద్వారా లభించే క్యాష్‌బ్యాక్ ఇతర ప్రయోజనాలు. కేవైసీ సైబర్ మోసాలు, బ్యాంకు ఖాతాల భద్రత, ఓటీపీ ఎవరికీ చెప్పకూడదని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బీమా పథకాలు, పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన, పీఎం సురక్ష బీమా యోజన ద్వారా తక్కువ ప్రీమియంతో లభించే రక్షణ.అదనపు రుణాలు, రుణాలు సకాలంలో చెల్లించడం ద్వారా తదుపరి విడతల్లో పెద్ద మొత్తంలో రుణాలు పొందే అవకాశం.ఈ సదస్సులో సుమారు 100 మంది లబ్ధిదారులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా ముగిసింది.

## గన్నవరం ప్రాథమిక పాఠశాలలో చైల్డ్ లీడ్ కార్యక్రమం పరిశీలన

**సమీక్షించిన సబ్ కలెక్టర్ ఆర్డీవో కల్లూరు అజయ్ యాదవ్**




వైరా, నేటి శుభోదయ ::: వైరా మండలంలోని ప్రాథమిక పాఠశాల వైరా మరియు ప్రాథమిక పాఠశాల గన్నవరం నందు కలెక్టర్ చే సూచించబడిన ఎవరి చైల్డ్ రీడ్ కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగింది. సబ్ కలెక్టర్, ఆర్డిఓ వైరా మండలంను ఎవరి చైల్డ్ రీడ్ కార్యక్రమంలో భాగంగా అడాప్షన్ ఇవ్వటం జరిగింది. అందులో భాగంగా విద్యార్థుల యొక్క పఠనా సామర్థ్యాలను పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ప్రాథమిక పాఠశాలలో చదవటంలో వెనుకబడిన విద్యార్థులను విడిగా గ్రూపులుగా చేసుకొని సామర్థ్యాల పెంపునకు కృషి చేయవలసిందిగా సూచించారు . అట్లే ప్రాథమిక పాఠశాల గన్నవరం నందు విద్యార్థులను పరిశీలించి తగు అభ్యసన సామర్థ్యాలు సాధించడంలో ఉపాధ్యాయుల నిర్లక్ష్యామును బాధ్యతారాహిత్యమును గుర్తించి మందలించడం జరిగింది. ఈ విషయంలో ఉపాధ్యాయుల నిర్లక్ష్యం పై అధికారులకు తెలియజేయవలసిందిగా మండల విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఈరోజు నుండి ఉపాధ్యాయులు ఎటువంటి సెలవులు పెట్టకుండా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధను పెట్టి అదనపు సమయం తీసుకుని తగు విద్య సామర్థ్యాలను పెంపొందించ వలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు , మండల నోడల్ అధికారి జి మాధవరావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి సత్యనారాయణ, సిఆర్పిలు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



## తడి పొడి చెత్తపై అవగాహన 30వ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య



నేటి శుభోదయ వికారాబాద్ 26 మార్చి :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 30వ వార్డులో తడి చెత్త పొడి చెత్తపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య పాల్గొని వార్డు ప్రజలకు స్వచ్ఛత ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెత్తను వీధుల్లో వేయకుండా మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు అందించాలని ప్రజలను కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరు డబ్బాలలో వేయడం ద్వారా వర్మి కంపోస్ట్ తయారు చేసి మొక్కలకు ఎరువుగా ఉపయోగించుకోవచ్చని సూచించారు.అనంతరం వార్డులో పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. నిరుపయోగంగా ఉండి శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లను యజమానులు తొలగించుకోవాలని సూచిస్తూ, వార్డులో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ విజయలక్ష్మి నాగరాజు, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఈ నెల 31న జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు

### జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎ. సురేష్



మంథని /పెద్దపల్లి, మార్చి– 26: నేటిశుభోదయ : తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ అనుమతితో ఈ నెల 31వ తేదీన జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు నిర్వహించ నున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎ. సురేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచి ఎంపికైన క్రీడాకారులకు జిల్లా స్థాయి పోటీలకు అర్హులని, మార్చి 31న మంగళవారం ఉదయం 10:00 గంటలకు పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ కళాశాల మైదానం లో జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామని, మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు నిర్ణీత సమయానికి మైదానానికి చేరుకోవాలని, ఎంపిక పోటీలకు వచ్చే క్రీడాకారులు, ఆధార్ కార్డు, ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుండి పొందిన బోనఫైడ్ సర్టిఫికేట్, పుట్టిన తేదీ ధృవీకరణ పత్రం, 3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్, ఐదు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, తాజా కుల ధృవీకరణ పత్రం, ఒక సెట్ ఒరిజినల్ , జిరాక్స్ పత్రాలతో హాజరు కావాలని, 4వ తరగతిలో ప్రవేశం కోరే విద్యార్థులు 2017, సెప్టెంబర్ 01 నుండి 2018 , ఆగష్టు 31 మధ్య జన్మించి ఉండాలి, 2026, ఆగష్టు 31 నాటికి వయస్సు పరిగణనలోకి తీసుకోబడుతుందని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## తిప్పారం గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుపై అవగాహన.



గజ్వేల్ నియోజకవర్గం 26 మార్చి 2026 : నేటి శుభోదయ: గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం వలన శాంతిభద్రతలతోపాటు నేరాలు తగ్గే అవకాశం ఉంటుందని ట్రైని ఐపీఎస్ ఆఫీసర్ ఆయషా ఫాతిమా అన్నారు. సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండలంలోని తిప్పారం గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఆకుల భద్రప్ప, తొగుట సిఐ లతీఫ్ లతో పాటు ముఖ్యఅతిథిగా ట్రైనింగ్ ఐపీఎస్ ఆఫీసర్ అయేషా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన కూడలిలా వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల గ్రామంలో నేరాలు తగ్గే అవకాశం ఉంటుందని, ఏవైనా నేరాలు, ప్రమాదాలు జరిగినప్పుడు కేసుల నిర్ధారణలో సీసీ కెమెరాలు పాత్ర ఎంతో ఉంటుందని తెలిపారు. గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడానికి ప్రజలు తమ వంతు సహకారం అందించాలని సూచించారు, అనంతరం ట్రైని ఐపీఎస్ ఆఫీసర్ సూచన మేరకు గ్రామంలోని పలు వ్యక్తులు సుమారు ఒక లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించారు. విరాళాలు అందించిన వారికి శాలువాతో చిరు సత్కారం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాసు, పోలీస్ సిబ్బంది, ఉప సర్పంచ్ ఇసాల నవీన్, వార్డు సభ్యులు తుడుం కనకరాజు, ముద్దపురం భారతమ్మ, కోరే రాజమణి, కోరే నాగరాజు, కానుగంటి సురేష్ గౌడ్, దాసరి బాబు, నేరేళ్ళ చంద్రకళ, గ్రామ మహిళలు, యువకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ, మురళీకృష్ణ



వైరా, నేటి శుభోదయ ::: శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలకు వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపాచంద్రకళ, మురళీకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాముడు సత్యానికి, న్యాయానికి నిలువెత్తు ప్రతిరూపమని పేర్కొన్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, శాంతి, సహనం, విశ్వాసం వంటి విలువలు ఆదర్శమన్నారు. సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొని ప్రతి ఒక్కరూ శాంతియుతంగా జీవించాలని ఆకాంక్షించారు. యువత శ్రీరాముడి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో ముందుకు సాగాలని తెలిపారు. సీతారామచంద్రుల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఇంట సుఖశాంతులు నెలకొనాలని కోరుకున్నారు. భక్తి, శ్రద్ధలతో శ్రీరామ నవమిని జరుపుకోవాలని, ఈ పర్వదినం అందరికీ శుభ ఫలితాలను అందించాలని నామ ఆకాంక్షించారు.

## భద్రాచలం రామాలయం ట్రస్ట్ బోర్డ్ ఉత్సవ కమిటీ మెంబర్ గా మిట్టపల్లి నాగేశ్వరరావు



వైరా, నేటి శుభోదయ ::: భద్రాచలం రామాలయం ట్రస్ట్ బోర్డు ఉత్సవా కమిటీ మెంబర్ గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లా వైరా కి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు మిట్టపల్లి నాగేశ్వరరావు (నాగి) ను నియమించారు. ఈ సందర్భంగా మిట్టపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ ఉత్సవ కమిటీ మెంబర్ గా అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులునూతిసత్యనారాయణకు ,మాజీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ కు, కార్పొరేషన్ చైర్మన్ లకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భద్రాచలం ట్రస్ట్ బోర్డు ఉత్సవ కమిటీ మెంబర్ గా నియమితులైన మిట్టపల్లి నాగేశ్వరరావును రాష్ట్ర మార్క్ ఫెడు వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, మచ్చా రామారావు, జాలాద్రి రామకృష్ణ, ఐలూరి మోహన్ రెడ్డి, దార్న రాజశేఖర్ తదితరులు హర్షం ప్రకటించారు.

## ఎమ్మెల్యే,కార్పొరేటర్ నిత్యం తిరిగే బస్తీలలోనే చెత్త కంపు తాండవం చేస్తున్న చర్యలు తీసుకున్న అధికారులే కరువయ్యారు


### తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఉస్మామూరి విజయ్ కుమార్.



రాజేంద్రనగర్,మార్చి26(నేటి శుభోదయ):ఎమ్మెల్యే,కార్పొరేటర్ నిత్యం తిరిగే బస్తీలలోనే చెత్త కంపు తాండవం చేస్తున్న చర్యలు తీసుకున్న అధికారులే కరువయ్యారని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఉస్మామూరి విజయ్ కుమార్ తెలిపారు.అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్ ఇండస్ట్రియల్ ఏరియా (ఐలా) సమస్యల సుడిగుండంలో చిక్కుకుంది.ఇక్కడి రోడ్లు,డ్రైనేజీ,పారిశుధ్యం,వీధి దీపాల నిర్వహణను అధికారులు గాలికి వదిలేశారని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఉస్మామూరి విజయ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.గురువారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ఐలా ప్రాంతంలో పర్యటించి,స్థానికులు ఎదుర్కొంటున్న కష్టాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన అధికారుల తీరుపై నిప్పులు చెరిగారు. మృత్యుపాశాలుగా మారిన రోడ్లు..ఐలా ప్రాంతంలోని ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్లన్నీ గుంతలమయంగా మారాయని,వాహనదారులు ఎప్పుడు ఏ ప్రమాదానికి గురవుతారో తెలియని భయానక స్థితి నెలకొందని విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.కోట్లాది రూపాయల ఆదాయం సమకూర్చే ఈ ప్రాంతంపై ఇంత వివక్ష ఎందుకు?" అని ఆయన ప్రశ్నించారు. వర్షం పడితే ఈ రోడ్లు చెరువులను తలపిస్తున్నాయని,కనీసం నడవడానికి కూడా వీల్లేకుండా తయారయ్యాయని మండిపడ్డారు.

### అంధకారంలో పారిశ్రామిక వాడ

పారిశ్రామిక వాడలో రాత్రి వేళల్లో వీధి దీపాలు వెలగకపోవడం వల్ల అటు కార్మికులు,ఇటు స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఇది నేరస్తులకు అడ్డాగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.చీకటిని ఆసరాగా చేసుకుని అసాంఘిక కార్యకలాపాలు పెరిగిపోతున్నా అధికారులు పట్టించుకోకపోవడం వెనుక మర్మమేంటని నిలదీశారు.మురుగు నీరు..ముక్కుపుటలు అదిరే దుర్వాసన,పారిశుధ్య నిర్వహణ పూర్తిగా అస్తవ్యస్తమైందని,వారం రోజులుగా చెత్త తరలించకపోవడంతో వీధులన్నీ నరకాన్ని తలపిస్తున్నాయని విజయ్ కుమార్ పేర్కొన్నారు.అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితిలో స్థానికులు రోగాల బారిన పడుతున్నారని,వెంటనే పారిశుధ్య పనులు చేపట్టి,బ్లీచింగ్ చల్లించాలని డిమాండ్ చేశారు.అధికారులు తమ మొద్దునిద్ర వీడి ఏసీ గదుల నుంచి బయటకు రావాలి.క్షేత్రస్థాయిలో ప్రజల కష్టాలను చూడాలి.వారం రోజుల్లో రోడ్ల మరమ్మతులు, వీధి దీపాల ఏర్పాటు, చెత్త తరలింపు పనులు ప్రారంభించకుంటే..



బాధితులతో కలిసి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం" అని విజయ్ కుమార్ ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటేష్ గౌడ్,యాదయ్య, శ్రీను, గోపాల్, జగన్,శేఖర్,కృష్ణ తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

## వైరా మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

### మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ




వైరా నేటి శుభోదయ.: వైరా మున్సిపాలిటీ ఆర్థిక సంవత్సరం 2026 .. 2027 సంవత్సరానికి ప్రత్యేక బడ్జెట్ సమావేశం నిర్వహించారు సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ కమిషనర్ గురులింగం మున్సిపల్ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ అభివృద్ధి చేసేందుకు 32 కోట్ల 63 లక్షల రూపాయలు తో బడ్జెట్ ప్రణాళిక ఏర్పాటు చేసి మున్సిపల్ కౌన్సిల్ పాలకవర్గం తో ఆమోదింప చేయడం జరిగిందని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేక గ్రాంట్ తెప్పించి మునిసిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్ సారథ్యంలో అభివృద్ధి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ కమిషనర్ గురులింగం వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు



## విశ్వభారతి డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫేర్‌వెల్ పార్టీ వేడుకలు



నేటి శుభోదయ వికారాబాద్ 26 మార్చి : వికారాబాద్ పట్టణంలోని విశ్వభారతి డిగ్రీ కళాశాలలో ఫేర్‌వెల్ పార్టీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా వికారాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘుకుమార్ హాజరయ్యారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సత్యనారాయణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బసవరాజ్ మరియు అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ముఖ్య అతిథి సి.ఐ రఘుకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే క్రమశిక్షణ, పట్టుదల చాలా అవసరమని ఆయన తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు.ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో ప్రతి విద్యార్థికి అవసరమైన అన్ని రకాల విద్యా సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో విశ్వభారతి డిగ్రీ కళాశాల మంచి గుర్తింపు పొందిందని, ఇక్కడ చదివిన విద్యార్థులు ఉన్నత పదవుల్లో కొనసాగుతున్నారని చెప్పారు. ప్రతి సంవత్సరం మంచి ఫలితాలు సాధించేందుకు కళాశాల కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు.జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బసవరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ప్రతి రంగంలో ప్రతిభ కనబరచాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది.




## వేం నరేందర్ రెడ్డి ని శుభాకాంక్షలు

### మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్



వైరా నేటి శుభోదయ.: హైదరాబాదులోని తాజ్ కృష్ణ హోటల్లో ఇటీవల నూతనంగా ఎన్నికైన రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఇచ్చిన విందులో కలుసుకొని రాజ్యసభ సభ్యులుగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకూరి కిరణ్ అనంతరం వైరా శాసనసభ్యులు శ్రీ మాలోతు రాందాస్ నాయక్ నూతనంగా వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ గా నియామకం అయిన కట్ల సంతోష్ ను, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకూరి కిరణ్ పరిచయం చేయడం జరిగింది.

## ప్రభుత్వ హాస్టల్లో పనిచేస్తున్న వర్కర్లను పర్మినెంట్ చేయాలి

### :ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్.



రాజేంద్రనగర్,మార్చి26(నేటి శుభోదయ): రంగారెడ్డి జిల్లా వ్యాపితంగా ఉన్న ప్రభుత్వ హాస్టల్లో సంవత్సరాల తరబడి పనిచేస్తున్న కార్మికులను పర్మనెంట్ చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం హాస్టల్లో పనిచేసే కార్మికులు శంషాబాద్ మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసుకొని అసెంబ్లీలో తమ సమస్యలు చర్చించడం కోసం కొత్తగూడెం శాసనసభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు వినతి పత్రం అందజేయాలని కార్మికులు విజ్ఞప్తి చేశారు.ఈసందర్భంగా పానుగంటి పర్వతాలు వారితో మాట్లాడుతూ..కచ్చితంగా మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ఎమ్మెల్యేని కలిసి వినతిపత్రం అందజేస్తానని ఏఐటియుసి ఆధ్వర్యంలో కూడా జిల్లా వ్యాప్తంగా సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విధంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గ విభజనపై అసెంబ్లీలో చర్చ


### సైబరాబాద్ లోనే రాజేంద్ర నియోజకవర్గని కొనసాగించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్పీకర్ కు ఫిర్యాదు



రాజేంద్రనగర్, మార్చి 26 (నేటి శుభోదయ): పస్తుతం జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో జీహెచ్ఎంసీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని సైబరాబాద్, హైదరాబాద్, ఫ్యూచర్ సిటీలుగా మూడు వేర్వేరు విభాగాలుగా విభజించడంపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభ్యంతరం వ్యక్తం చేశారు.పాలనాపరమైన ఇబ్బందులు,నియోజకవర్గం మూడు వేర్వేరు కమిషనరేట్లు,పరిధుల కిందకు రావడం వల్ల సామాన్య ప్రజలు పాలనాపరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు.ఒకే నియోజకవర్గం వేర్వేరు జోన్లలో ఉండటం వల్ల అభివృద్ధి పనులు,పోలీసు యంత్రాంగం మధ్య సమన్వయం లోపిస్తోందని పేర్కొన్నారు.ప్రజల సౌకర్యార్థం రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని పూర్తిగా సైబరాబాద్ లేదా ఫ్యూచర్ సిటీ పరిధిలోకి తీసుకువచ్చి, ఒకే కమిషనరేట్ కింద ఉంచాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.ఈ విభజనను సరిదిద్ది,పరిపాలనను క్రమబద్ధీకరించడం ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## పంచసూక్త సహిత రామ గాయత్రి యాగం

### శ్రీ కోదండ రామాలయంలో యాగం వేద పండితులు ఓజ్జల గణేష్ శర్మ



మంథని, మార్చి -26, నేటిశుభోదయ :మంథని గోదావరి పుష్కర ఘాట్ తీరాన గల శ్రీ కోదండ రామాలయంలో గురువారం పంచసూక్త సహిత రామ గాయత్రి యాగాన్ని ఘనంగా నిర్వహించారు. వేద పండితులు ఒజ్జల గణేష్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ యాగంలో మహావాది శివ, గట్టు రాముతో పాటు వేద పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈనెల 19న ప్రారంభమైన నవరాత్రి ఉత్సవములు శుక్రవారం శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణం రోజున ముగియనున్నాయి. శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణమును పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ కోదండ రామాలయం, శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం, శ్రీరాంనగర్ లోని రామాలయం, మైదుపల్లి గ్రామంలోని రామాలయం, ఎగ్లాస్ పూర్ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంతో పాటు అన్ని గ్రామాల్లోనూ సీతారాముల కళ్యాణం కొరకు అన్ని రకాల ఏర్పాటు పూర్తి చేశారు. శ్రీరాముడు జన్మించిన చైత్ర శుద్ధ నవమి రోజున కళ్యాణం నిర్వహించడం సాంప్రదాయం. శ్రీరాముడు జన్మించిన నవమి తిథి రోజునే కళ్యాణం నిర్వహించాలని సృష్టికర్త శ్రీరామదాసు సుమారు 4 వందల సంవత్సరాల క్రితం శ్రీ సీతారాములకు కళ్యాణం నిర్వహించాలని శ్రీ భక్త రామదాసు నిర్ణయించారు.



## పంచాయతీ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

### 100% పన్ను వసూళ్ల పై అధికారులు దృష్టి సారించాలి

### ఏప్రిల్ 2 న గ్రామ సభ నిర్వహణకు చర్యలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్, మార్చి–26, నేటి శుభోదయం :గ్రామాలలో 100 శాతం పన్ను వసూళ్ల పై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ....గ్రామంలో ఉన్న ప్రతి నిర్మాణం యొక్క అసెస్మెంట్ 100% పూర్తి చేయాలని, ప్రతి ఇంటి నుంచి ఆస్తి పన్ను తప్పనిసరిగా వసూలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో అక్రమ నిర్మాణాలు జర్గకుండా చర్యలు తీసుకోవాలని, అనుమతి లేకుండా చేపట్టిన నిర్మాణాలకు వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. మండల కేంద్రాలలో ఉన్న వ్యాపార సంస్థల యొక్క సంపూర్ణ వివరాలు దగ్గర అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఆస్తి పన్ను చెల్లించని పక్షంలో రైస్ మిల్లర్లు, ఇతర వాణిజ్య కార్యక్రమాలను మూసి వేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఆర్టిసి బస్ స్టాండ్, ప్రభుత్వ కార్యాలయాలు , వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాలు కూడా పన్ను చెల్లించాల్సి ఉంటుందని, పెండింగ్ ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా డిమాండ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు.గ్రామాలలో అక్రమ నిర్మాణాలను రెగ్యులరైజ్ చేయాలని లేని పక్షంలో తొలగించాలని అన్నారు. రోడ్ల పై చెత్త ఉండకుండా రెగ్యులర్ పారిశుధ్య చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో ఖాళీ స్థలంలో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని, మద్యం షాపుల వద్ద చెత్త ఉంటే భారీ స్థాయిలో జరిమానాలు విధించి సేకరించాలని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 2న జరిగే గ్రామ సభ కు పటిష్ట ఏర్పాట్లు చేయాలి, గ్రామ సభ లో ప్రభుత్వం గత 2 సంవత్సరాలుగా అమలు చేస్తున్న వివిధ పథకాల వివరాలు, గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులను, ఆర్థిక సంఘం నిధుల వినియోగం పై ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామ సభ కార్యక్రమం పై ముందస్తుగానే ప్రచారం చేయాలని కలెక్టర్ సూచించారు. ఏప్రిల్ 16 న మండల స్థాయిలో నిర్వహించే కార్యక్రమానికి ప్రజలకు స్వశక్తి మహిళా సంఘాల బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ, వ్యవసాయ యాంత్రీకరణ, వివిధ శాఖలలో ఏమైనా ఆస్తుల పంపిణీ ఉంటే ఆరోజు పెట్టుకోవాలని, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయాలని, స్థానిక ప్రజాప్రతినిధులను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, డి ఎల్ పి ఓ లు, ఎంపీ ఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డిజిపి శివధర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన రోహిత్ రాజు



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: భద్రాచలంలో శుక్రవారం జరగనున్న శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి కి స్వాగతం పలికిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు. జిల్లా ఆర్మడ్ రిజర్వ్ పోలీసుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించిన డిజిపి శివధర్ రెడ్డి.



## ఆసుపత్రి అవసరమైన పరికరాల ప్రతిపాదనలు అందించాలి

### రామగుండం జనరల్ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని / రామగుండం, మార్చి-26, నేటిశుభోదయ :ఆసుపత్రి అవసరమైన పరికరాల ప్రతిపాదనలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ రామగుండం జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అవుట్ పేషెంట్ విభాగాలను, క్రిటికల్ కేర్ సెంటర్, ఎస్.ఎన్.సి.యూ, ఎక్స్ రే ఏరియా, అల్ట్రా సౌండ్, చిన్న పిల్లల విభాగం, ఫిజియోథెరపీ విభాగాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.... రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు ఆసుపత్రికి అవసరమైన పరికరాల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఆసుపత్రిలో అదనంగా ఒక ఎక్స్ రే మేషిన్, అల్ట్రా సౌండ్ ఏర్పాటు చేయాలని, ఫిజియోథెరపీ నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామక చేపట్టాలని అన్నారు. సదరం విభాగంలో చేసిన ఏర్పాట్ల పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రి న్యూ బ్లాక్ లో అవుట్ పేషంట్ రూమ్ లను కలెక్టర్ పరిశీలించారు. వైద్యులు సకాలంలో విడుదలకు హాజరవుతూ రోగులకు మంచి సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టర్ ఎన్టిపిసి సిఎస్ఆర్ నిధులతో గోదావరి ఖని లో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహాన్ని పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట వైద్య అధికారులు డాక్టర్ అరుణ ,డాక్టర్ కృపా భాయ్, డాక్టర్ రాజు, నర్సింగ్ పర్యవేక్షకులు మరదలిన, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ట్యాంకర్ డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమం

### రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలి

### సీటు బెల్ట్ - హెల్మెట్ ధరించాలి మద్యం సేవించి వాహనాలు నడపరాదు

### ఏసిపి మడత రమేష్ , సిఐ ప్రవీణ్ కుమార్



మంథని / అంతర్గాం, మార్చి -26, నేటి శుభోదయ:పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామంలోని ఐఓసీఎల్ పెట్రోల్, డిపోలో అరైవ్ అలైవ్ కార్యక్రమం మూడవ దశలో భాగంగా అంతర్గం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి ఆధ్వర్యంలో కుందనపల్లి లోని డిపోలో ట్యాంకర్ డ్రైవర్లకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ మడత రమేష్ రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్ ట్యాంకర్ డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ప్రతి డ్రైవర్ బాధ్యత అని ఏసిపి రమేష్, సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై బోయ వెంకటస్వామి తెలిపారు. ముఖ్యంగా ట్యాంకర్ డ్రైవర్లు దూర ప్రాంతాలకు ప్రయాణాలు చేసే సందర్భంలో జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని, అలసటతో డ్రైవింగ్ చేయరాదని, అలసట వచ్చిన వెంటనే డ్రైవర్లు పది నిమిషాలు పక్కకు ఆపుకొని విశ్రాంతి తీసుకొని డ్రైవింగ్ మొదలు పెట్టాలని సూచించారు. వేగ పరిమితులను పాటించడం, సీటుబెల్ట్ ధరించడం, మొబైల్ ఫోన్ వినియోగాన్ని నివారించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని స్పష్టం చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ట్యాంకర్ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణిస్తామని డ్రైవర్స్ పోలీస్ శాఖ వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపి మడత రమేష్, రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రవీణ్ కుమార్ ,అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి ,పోలీస్ సిబ్బంది, ట్యాంకర్ డ్రైవర్స్, ఓనర్స్, తదితరులు పాల్గొన్నారు.



# సొంతింటి కలకు ప్రభుత్వ అర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**: ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి**

**ప్రతి మండలంలో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలి**

**- అధికారులు నిర్మాణాల పురోగతిని నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి**

**- తిరుమలాయపాలెం మండలం ఇస్లావత్ తండా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అందిస్తున్న ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఇస్లావత్ తండా గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. లబ్ధిదారులతో నిర్మాణంలో ఉన్న ఇండ్ల ప్రస్తుత పరిస్థితుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తిరుగుతూ నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల దశలను ప్రత్యక్షంగా పరిశీలించి, లబ్ధిదారులకు ఇళ్లు త్వరితగతిన పూర్తయ్యేలా పనులను వేగవంతం చేసేలా అధికారులు సహకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలంలో మొత్తం 802 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 736 ఇండ్ల నిర్మాణాలు వివిధ దశలలో, కొన్ని గృహ ప్రవేశాలకు సిద్దంగా, రూఫ్ స్థాయి, లేంటల్ స్థాయి, బేస్మెంట్ స్థాయిలలో ఉన్నాయని తెలిపారు.పునాది పూర్తయిన తర్వాత, గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత, స్లాబ్ దశలో, నిర్మాణం పూర్తిగా పూర్తయిన తర్వాత మొత్తంగా ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వ అర్థిక సాయం లబ్ధిదారుల ఖాతాలో జమచేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. అర్హులై పునాది స్థాయి వరకు కట్టుకోలేని వారికి మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించుటకు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ అన్నారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు కొన సాగించేందుకు సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పనులు ఆలస్యం కాకుండా నిర్దేశిత గడువులో పూర్తి చేసి లబ్ధిదారులకు గృహాలను ప్రారంభోత్సవం కు సిద్ధం చేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించడమే లక్ష్యమని, ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనులు నిర్వహించుకోవాలని, దశలకు అనుగుణంగా బిల్లు వస్తున్నాయి కాబట్టి నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా వేగవంతంగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తే ప్రభుత్వ నిధులు కూడా త్వరగా విడుదల అవుతాయని, అందువల్ల లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అధికారులు కూడా పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సహకారం అందించాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రతి లబ్ధిదారు సొంత ఇంటి కలను నెరవేర్చుకోవాలని తెలిపారు. అధికారులు ఇండ్ల పురోగతిని నిరంతర పర్యవేక్షణ చేయాలని, లబ్ధిదారులకు ప్రతి దశలో ప్రభుత్వం నుండి సహకారం అందించాలని, తక్కువ ధరలో నాణ్యమైన నిర్మాణం చేపట్టేలా సలహాలు, సహకారం అందించాలని అన్నారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమని, అధికారులు వ్యక్తిగత శ్రద్ధతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, హౌజింగ్ డిఇ జగ్రాం, ఏఇ నవ్య, పంచాయతీ కార్యదర్శి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాలలో మహేశ్వరి మెడికల్‌పై ఆరోపణలు

**అర్హత లేని సిబ్బంది వల్ల రోగుల్లో గందరగోళం**

**ట్రాఫిక్ సమస్యలపై ఆగ్రహం**




మంచిర్యాల మార్చి 26, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో :మంచిర్యాలలో మహేశ్వరి మెడికల్‌పై ఆరోపణలుఅర్హత లేని సిబ్బంది వల్ల రోగుల్లో గందరగోళం ట్రాఫిక్ సమస్యలపై ఆగ్రహంమంచిర్యాల జిల్లా కేంద్రంలో ఉన్న మహేశ్వరి మెడికల్‌పై స్థానిక ప్రజలు, రోగులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అర్హత లేని సిబ్బంది ద్వారా మందులు అందించడం వల్ల రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపిస్తున్నారు.వైద్యులు సూచించిన ప్రిస్క్రిప్షన్ ప్రకారం మందులు ఇవ్వాల్సిన చోట, సిబ్బంది తమ స్వంత విధానంలో వివరాలు చెప్పడం వల్ల రోగులు గందరగోళానికి గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. దీనివల్ల రోగుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇదే కాకుండా, ఈ మెడికల్ షాప్ వద్ద ట్రాఫిక్ సమస్యలు కూడా తీవ్రమవుతున్నాయి. మెడికల్‌కు వచ్చే వాహనదారులు రోడ్డుపైనే వాహనాలు నిలిపివేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందని, ఇతర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.ఈ సమస్యలపై ట్రాఫిక్ అధికారులు మాత్రమే కాకుండా జిల్లా వైద్యశాఖ అధికారులు కూడా వెంటనే స్పందించి, పరిస్థితిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.అర్హత లేని సిబ్బందిని తొలగించడం, నిబంధనలు ఉల్లంఘిస్తున్న మెడికల్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న మహేశ్వరి మెడికల్‌పై స్థానిక ప్రజలు, రోగులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అర్హత లేని సిబ్బంది ద్వారా మందులు అందించడం వల్ల రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపిస్తున్నారు.వైద్యులు సూచించిన ప్రిస్క్రిప్షన్ ప్రకారం మందులు ఇవ్వాల్సిన చోట, సిబ్బంది తమ స్వంత విధానంలో వివరాలు చెప్పడం వల్ల రోగులు గందరగోళానికి గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. దీనివల్ల రోగుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇదే కాకుండా, ఈ మెడికల్ షాప్ వద్ద ట్రాఫిక్ సమస్యలు కూడా తీవ్రమవుతున్నాయి. మెడికల్‌కు వచ్చే వాహనదారులు రోడ్డుపైనే వాహనాలు నిలిపివేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందని, ఇతర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.ఈ సమస్యలపై ట్రాఫిక్ అధికారులు మాత్రమే కాకుండా జిల్లా వైద్యశాఖ అధికారులు కూడా వెంటనే స్పందించి, పరిస్థితిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.అర్హత లేని సిబ్బందిని తొలగించడం, నిబంధనలు ఉల్లంఘిస్తున్న మెడికల్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## రాజేంద్రనగర్ లో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ శాఖ కార్మికులు సమ్మె



రాజేంద్రనగర్,మార్చి 26(నేటి శుభోదయ):తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఉద్యోగుల సంయుక్త చర్య కమిటీ పిలుపు మేరకు గురువారం రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ శాఖ కార్మికులు సమ్మెకు దిగారు.ఆర్టిసన్ కార్మికులను ఒకే సంధిలోకి తీసుకురావాలని,ఏపీఎస్ఈబీ నిబంధనలు,విద్యార్హతల ఆధారంగా 04-12-2016 నాటికి అర్హతలు ఉన్నప్పటికీ ఇంకా విలీనం కాని కార్మికులను ఆర్టిసన్లుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు.అలాగే టీజీఎస్పీడీసీఎల్,టీజీఎన్పీడీసీఎల్ పరిధిలో పనిచేస్తున్న కార్మికులను ఆర్టిసన్లుగా గుర్తించడంతో పాటు 2026 వేతన సవరణను వెంటనే అమలు చేయాలని జేఏసీ నాయకత్వం కోరింది.ఈ నేపథ్యంలో 26న అన్ని విభాగ కార్యాలయాల్లో కార్మికులు సమ్మె నిర్వహించారు.రాజేంద్రనగర్ విభాగ కార్యాలయంలో సర్కిల్ చైర్మన్,సర్కిల్ కన్వీనర్ స్వామి,విభాగ చైర్మన్ కాజా పాషా,విభాగ కన్వీనర్ సీతారాం నాయక్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కార్మికులు సమ్మెలో పాల్గొని తమ డిమాండ్లను వినిపించారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని కార్మికులు డిమాండ్ చేశారు.

## “మిల్స్ కాలనీ ఎస్సై సస్పెండ్

**మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎం. సురేష్‌ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు.**




వరంగల్ ప్రతినిధి : మార్చి 26 నేటి శుభోదయ:ఈ క్రమంలోనే అలా సమాజానికి చెడు చేసే పోలీసులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, తప్పు చేసిన పోలీస్ ఆఫీసర్ ఎంతటి వాడైనా సరే కచ్చితంగా అందుకు తగిన శిక్ష అనుభవిస్తాడని పోలీస్ వ్యవస్థ ఎప్పటికప్పుడు చెబుతూనే ఉంది. ఈ క్రమంలోనే తాజాగా వరంగల్ నగరంలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పనిచేస్తున్న ఎం సురేష్ పైన సస్పెన్షన్ వేటు పడింది.గ్రేటర్ వరంగల్ నగరంలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎం. సురేష్‌ను సస్పెండ్ చేస్తూ బుధవారం రాత్రి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్సైపై వచ్చిన ఆరోపణలు అధికారుల విచారణలో రుజువు కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. గత కొంతకాలంగా ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వచ్చాయి. గొడవలు, కేసుల నమోదు విషయంలో నిర్లక్ష్యం, అలాగే కొన్ని కేసుల్లో అధికార పార్టీ నేతలకు మద్దతు ఇస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఎస్సైను సస్పెండ్ చేశారు.“



# శ్రీరామ నవమి శుభాకాంక్షలు

### లంకా లక్ష్మీకాంత్ రెడ్డి



నేటి శుభోదయ వికారాబాద్ 26మార్చి :22వ వార్డు కౌన్సిలర్ లంకా లక్ష్మీకాంత్ రెడ్డి వికారాబాద్ పట్టణ ప్రజలకు మరియు తన వార్డు ప్రజలందరికీ శ్రీరామ నవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీరాముని జీవితం ధర్మం, నిజాయితీ, న్యాయం, త్యాగం మరియు ప్రజల పట్ల బాధ్యతకు ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ పవిత్రమైన రోజు ప్రతి ఇంటిలో ఆనందం, ఐక్యత, శాంతి నెలకొనాలని ఆకాంక్షిస్తూ, శ్రీరాముని ఆశీస్సులు అందరికీ కలగాలని కోరుకున్నారు.ఈ శ్రీరామ నవమి పర్వదినం మనందరిలో మంచితనం పెంపొందించి, సమాజంలో సౌభ్రాతృత్వం, సేవాభావం మరింత బలపడేలా చేయాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధి చెందాలని, వికారాబాద్ పట్టణం శాంతి, పురోగతితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## ఉత్సాహపూరితంగా ముగిసిన ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర మహాసభ

### నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం



(నేటిశుభోదయ)మార్చి 25.:కామారెడ్డి జిల్లా కేంద్రంలో మార్చి 24,25 తేదీలలో జరిగినటువంటి అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకెఎంఎస్) రాష్ట్ర ప్రథమ మహాసభలో సిరికొండ వాసులకు ముగ్గురికి చోటు దక్కింది. సిరికొండ మండలం గడ్కోల్ గ్రామనికి చెందిన పి.రామకృష్ణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, అదే గ్రామనికి చెందిన బి.కిషోర్ కార్యవర్గ సభ్యుడిగా, రావుట్ల గ్రామనికి చెందిన ఈ.రమేష్ కార్యవర్గ సభ్యుడిగా ఎంపిక అయ్యారని ఆయన తెలియజేసారు. వ్యవసాయ కార్మిక సంఘం ఏర్పడ్డప్పటి నుంచి రాష్ట్రంలో జిల్లాలో మండలంలో సంఘం అభివృద్ధికి, వ్యవసాయ కూలీల కోసం బలమైన పోరటాలు ఉద్యమలు చేయడం వల్ల, క్రియశీలకంగ వ్యవహరించడం వల్ల వీరికి రాష్ట్ర కమిటీ గుర్తించి ప్రధానమైన బాధ్యతలు అందించిందని ఆయన అన్నారు. పి. రామకృష్ణ 30ఏళ్లుగా క్రియాశీలకంగ పని చేస్తు ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా, జిల్లావ్యాప్తంగా ఉద్యమలు నిర్మిస్తూ తనదైన శైలిలో పనిచేస్తరు అన్నారు. వీరు ముగ్గురు సహితం అనేక భూపోరటలు, ప్రజసమస్యలపై ఉద్యమలు నిర్మించారు. వీరు అంకితభావంతో సంఘం అభివృద్ధి కోసం పని చేయడం, వల్ల వీరు రాష్ట్రనాయకత్వ స్థాయిలోకి ఎన్నుకున్నట్టు ఆయన పేర్కొన్నారు.

## పేకాట ఆడుతూ పట్టుబడ్డ జైపూర్ ఎంపీడీవో

**ఉద్యోగులపై వేధింపుల ఆరోపణలు**

**అధికారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని” డిమాండ్**



మంచిర్యాల మార్చి 26, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో:మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవో సత్యనారాయణ జన్నారం మండలంలో పేకాట ఆడుతూ పట్టుబడిన ఘటన సంచలనం రేపుతోంది. ఈ సంఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. ఇదిలా ఉండగా, సంబంధిత అధికారిపై మరోవైపు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వ్యక్తిగత అవసరాల కోసం కిందిస్థాయి ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని సమాచారం. ఈ విషయంపై ఉద్యోగుల్లో అసంతృప్తి నెలకొన్నట్లు తెలుస్తోంది.ఈ ఘటనపై స్పందించిన స్థానికులు, ఇలాంటి అవినీతి అధికారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ వ్యవహారంపై శాఖపరమైన విచారణ జరుగుతుందా? తప్పు నిరూపితమైతే ఎలాంటి చర్యలు తీసుకుంటారు అన్నది ఆసక్తికరంగా మారింది.

## వన్య ప్రాణుల దాహార్తి కోసం నీటివసతి ఏర్పాటు

**-చొరవ తీసుకున్న టీజీ ఎఫ్ డీసీ**



మంచిర్యాల మార్చి 26, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో:ఎండలు మండి పోతున్న ఈ వేసవిలో అడవులు, ప్లాంటేషన్ లలో సంచరించే వన్య ప్రాణుల దాహం తీర్చ దానికి తెలంగాణా అటవీ అభివృద్ధి సంస్థ (టీజీ ఎఫ్ డీసీ ) ఆధ్వర్యంలో బుధవారం నీరు నిల్వ ఉండేలా వసతి సౌకర్యం ఏర్పాటు చేశారు. ..వివరాల్లోకి వెళ్తే మంచిర్యాల రేంజ్ పరిధిలోని జైపూర్ మండలం ముదికుంట అటవీప్రాంతం లో టీజీ ఎఫ్ డీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్లాంటేషన్ లలో ఒక కాలువ లో ఒక చోట నీటి ఊటను ప్లాంటేషన్ వాచర్ శంకర్ గమనించారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే టీజీ ఎఫ్ డీసీ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ దీనికి ఒక కార్య రూపం దాల్చారు. గురువారం ప్లాంటేషన్ వాచర్ శంకర్, కొంత మంది కూలీల సహాయం తో జంతువులు తాగడానికి వీలుగా నీటి ఊట నీరు వృధాగా పోకుండా కొంత మేరకు మట్టి పూడిక తీయించి అడ్డు కట్ట వేయడం తో నీరు నిల్వ గా ఆగిపోయింది. ఈ సందర్భంగా ప్లాంటేషన్ మేనేజర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ మూగ జీవాలైన వన్య ప్రాణులు వేసవిలో తాగు నీరు దొరకక చాలా ఇబ్బందులు పడుతుంటాయని, వాటి దాహార్తి తీర్చడం కోసం చిరు ప్రయత్నం చేసినట్లు తెలిపారు.

# నక్సలైట్లకు 72 గంటల అల్టిమేటం

**: ఐజీ సుందర్రాజ్**



ఖమ్మం, హైదరాబాద్ , నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి , "నేటి శుభోదయ" తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్ ) ::: ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, సామాజిక సంక్షేమం 2026 మార్చి 31 నాటికి దేశం నుండి నక్సలిజాన్ని నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువు ఇప్పుడు చాలా దగ్గరపడింది. ఈ గడువును చేరుకోవడానికి కేవలం కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ నేపథ్యంలో, బస్తర్లో మావోయిస్టు వ్యతిరేక అణచివేత ఒక కీలక దశకు చేరుకుంటున్నట్లు కనిపిస్తోంది. మావోయిస్టు కమాండర్ పాపారావు లొంగిపోయిన తరువాత, పోలీసులు ఇప్పుడు మిగిలిన నక్సలైట్లపై కఠిన వైఖరిని అవలంబించారుబస్తర్ ఐజీ సుందర్రాజ్ పి, క్రియాశీల మావోయిస్టులకు 48 నుంచి 72 గంటల గడువు ఇచ్చారు. ఇక సమయం చాలా తక్కువగా ఉందని, మీ ఆయుధాలను అప్పగించండి లేదా పరిణామాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండండి అని ఆయన స్పష్టంగా చెప్పారు.బస్తర్లో చురుకైన మావోయిస్టులు కొద్దిమందే మిగిలి ఉన్నారని, వారికి సమయం చాలా తక్కువగా ఉందని ఐజీ సుందర్రాజ్ సూటిగా చెప్పారు. గడువులోగా లొంగిపోవడమే వారికి ఉన్న ఏకైక మార్గమని ఆయన స్పష్టం చేశారు. గడువు ముగిసిన తర్వాత నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ మరింత తీవ్రతరం అవుతుందని, దూకుడుగా మారుతుందని ఆయన హెచ్చరించారు. ముందుకు రాని ఏ మావోయిస్ట్ అయినా భద్రతా దళాల చర్యను ఎదుర్కోవలసి వస్తుందని ఆయన తెలిపారు.బస్తర్ పోలీసుల ఈ అల్టిమేటం, పరిస్థితి ఇప్పుడు "లొంగిపోండి లేదా అంతం"గా మారిందని, అడవిలో దాక్కున్న మావోయిస్టులకు గడిచే ప్రతి గంటా కష్టంగా మారబోతోందని స్పష్టంగా సూచిస్తోంది.

## శ్రీరామ నవమి పండుగ సందర్భంగా షాద్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి సమావేశం



షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి మార్చ్ 26 :శ్రీరామ నవమి పండుగను దృష్టిలో ఉంచుకుని షాద్ నగర్ పోలీస్ స్టేషన్‌లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం శాంతి సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. షాద్ నగర్ పట్టణం పరిసర ప్రాంతాలకు చెందిన వివిధ మతాల ప్రతినిధులు, మత గురువులు, సామాజిక నాయకులు, ప్రజాప్రతినిధులు గౌరవనీయ పౌరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మత పెద్దలు, స్థానిక నాయకులు శ్రీరామ నవమి పండుగను పరస్పర అవగాహనతో, ఐక్యతతో మరియు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. సమాజంలో శాంతి, సౌహార్ద్రతలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని వారు అభిప్రాయపడ్డారు.సమావేశంలో ఎసిపి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... పండుగ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరడ

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా యడ్లపల్లి రమేష్





ఖమ్మం లీగల్, నేటి శుభోదయ ::: గురువారం జరిగిన ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షుడి గా సీనియర్ న్యాయవాది యడ్లపల్లి రమేష్ గెలుపొందారు. గురువారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4-30:గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. మొత్తం 981 ఓట్ల కు గాను 855 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నార ని ఎన్నికల అధికారి ప్రకటించారు. అధ్యక్ష పదవికి ముగ్గురు పోటీ పడగా ఇద్దరి మధ్యనే ప్రధాన పోటీ జరిగింది. అధ్యక్షునిగా యడ్లపల్లి రమేష్(349) ప్రధాన కార్యదర్శి గా కొప్పుల రవి కుమార్ మిగతా పోస్టులు కుఅభ్యర్థులు ఏకగ్రీవంగా ఏన్నికైనట్లు ఏన్నికల అధికారిపిఏజే శేఖర్ రాజ్ ప్రకటించారు. ఫలితాల అనంతరం న్యాయవాదులు సంబరాలు చేసుకున్నారు. నూతన కార్యవర్గానికి సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

## మృత్యుపాశాలుగా విద్యుత్ తీగలు ఇన్ముల్ నర్వ రైతులకు తప్పని ప్రాణసంకటం!

**ప్రాణనష్టం జరిగితే బాధ్యులెవరు పది రోజులుగా**

**ఫిర్యాదు చేసినా పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు**

**విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం నిలువునా కనిపిస్తున్న వైనం**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 26 : కొత్తూరు మండలం ఇన్ముల్ నర్వ గ్రామంలోని ఎస్సీ కాలనీ వ్యవసాయ పొలాలకు వెళ్లే విద్యుత్ లైన్ ప్రస్తుతం అత్యంత ప్రమాదకరంగా మారింది.వంగిన స్తంభాలు.. వేలాడుతున్న తీగలు,విద్యుత్ స్తంభం ఒక పక్కకు ఒరిగిపోయి ఏ క్షణానైనా కూలిపోయే స్థితిలో ఉంది. దీనివల్ల విద్యుత్ తీగలు నేలకు అతి సమీపంలోకి, సాగులో ఉన్న పంటపైకి వేలాడుతున్నాయి. పొలంలో పనులు చేసుకోవాలన్నా, అడుగు వేయాలన్నా రైతులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని గడపాల్సి వస్తోంది. పొరపాటున ఈ తీగలు తగిలితే జరిగే ప్రాణనష్టానికి బాధ్యులెవరని రైతులు ప్రశ్నిస్తున్నారు.గత పది రోజులుగా ఈ సమస్యపై రైతులు మొత్తుకుంటున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు.పంట చేతికి వచ్చే సమయంలో ఇలాంటి ప్రమాదకర పరిస్థితులు ఉండటం వల్ల రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, వెంటనే వంగిపోయిన స్తంభాన్ని సరిచేసి, తీగలను సరిదిద్దాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిరసన చేపడతామని ఎస్సీ కాలనీ రైతులు హెచ్చరిస్తున్నారు.

## అంగన్ వాడి కేంద్రంలో గర్భిణీ మహిళకి ఘనంగా శ్రీమంతం కార్యక్రమం ఏర్పాటు

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**




(నేటిశుభోదయ)మార్చి 26.:సిరికొండ మండలంలోని గోప్య తండా అంగన్ వాడి కేంద్రంలో సర్పంచ్ భూక్య మంజులసంతోష్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం గర్భిణీకి సాంప్రదాయబద్ధంగా శ్రీమంతం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీకి పండ్లను, పోషకాహార కిట్లను అందజేశారు. తల్లి,బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి కేంద్రం సిబ్బంది, ఆశ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొని గర్భిణికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆగి ఉన్న 2 డీసీఎం వాహనలలో డీజిల్ చోరీ

**-చోరీ చేసిన దొంగల ముఠాలు పట్టుకోవాలని ఫిర్యాదు**



నేటిశుభోదయ: తలకొండపల్లి (మార్చి:26)తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ఆగి ఉన్న (డి సి ఎం) వాహనాలో డీజిల్ చోరికి గురైంది.ఈ విషయం పై గ్రామ పంచాయతీ కార్యదర్శి కి మరియు తలకొండపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన వాహనం యజమానులు గుంత రవికుమార్,తిరుమణి రవి గౌడ్,సోషల్ మీడియాలో పెట్రోల్ డీజిల్ కొరత ఉందని సమాచారం రావడంతో తేదీ25/03/2026 రోజున ఉదయం డీసీఎంలలో డీజిల్ ఎక్కువగా పోసుకోవడం జరిగింది.తేదీ-26/03/2026 రోజు న రాత్రి సమయంలో గుంత రవి డీసీఎం వాహనం లో దాదాపు 140 లీటర్ల డీజిల్ మరియు తిరుమణి రవి గౌడ్ డీసీఎం లో దాదాపు 120 లీటర్ల డీజిల్ రెండు వాహనాలలో కలిపి దాదాపు 260 లీటర్ల డీజిల్ ను దొంగలు రాత్రి సమయంలో తీసుకెళ్లడం జరిగింది.ఈ దొంగతనం పై విచారణ జరిపించి దొంగతనం చేసిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకొని మాకు న్యాయం చెయ్యాలని అధికారులు ను కోరిన వాహనం దారులు.వెల్జాల్ గ్రామపంచాయతీలో గతంలో కూడా పలుమార్లు దొంగతనాలు జరిగాయి దొంగతనాలను అరికట్టడానికి ప్రజల సంక్షేమానికై నిఘా నేత్రాలను (సి సి కెమెరా)లను ఏర్పాటు చేస్తే చోరీ చేసిన దొంగలను తొందరగా పట్టుకోవడానికి వీలుంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయిల్ శ్రీశైలం గౌడ్,తిరుమణి రాఘవేందర్ గౌడ్, శివ విజయ్ కుమార్,ఎండి ఆరిఫ్, చింతకాయల రాము,ఆయిల్ రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## సాయిబాబా విగ్రహ ప్రతిష్ట చేసి 22 సంవత్సరాలు

**అన్న వితరణ చేసిన బ్యాంక్ ఆఫ్ జిరాక్స్ ఓనర్ జనార్ధన్ రెడ్డి**



తార్నాక ( నేటి శుభోదయ)తార్నాక చౌరస్తాలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అక్కడి గణపతి ఆలయంలో సాయిబాబా విగ్రహ ప్రతిష్టకు 22 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఆఫ్ జిరాక్స్ ఓనర్ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఉదయం నుంచే ఆలయంలో భక్తుల రద్దీ కనిపించింది. సాయిబాబాకు మాజీ కార్పొరేటర్ ఎం ఆర్ శ్రీనివాసరావు భక్తులతో పాటు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ సాయిబాబా విగ్రహ ప్రతిష్ట జరిగిన రోజున ప్రతి సంవత్సరం ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని తెలిపారు. భక్తుల సహకారంతో కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానికులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని భక్తిశ్రద్ధలతో సేవ కార్యక్రమాల్లో భాగమయ్యారు.

## ఖమ్మం కార్పొరేషన్ ఉద్యోగులను ఒకే తాటి మీద కు తీసుకొస్తాం

**- ఉద్యోగులందరి తో మున్సిపల్ ఉద్యోగ జేఏసీ ఏర్పాటు చేస్తాం**

**- సుమారు 1200 మంది ఉద్యోగులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తాం**

**- ఖమ్మం కార్పొరేషన్ లో కార్పొరేటర్ల కొందరి ఏక పక్ష ధోరణి ని అడ్డుకుంటాం**

**ఖమ్మం జిల్లా లోని అన్ని ఉద్యోగ సంఘాల మద్దతు మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులకు**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ ఉద్యోగులకు అండగా నిలిచి వారి సాధక బాధల్లో వెన్నంటి ఉంటామని వ్యక్తలు పేర్కొన్నారు. గురువారం టి ఎన్ జి ఓ కార్యాలయం లో ఖమ్మం కార్పొరేషన్ లోని ముఖ్య నాయకులతో జేఏసీ ఏర్పాటు కి సంబంధించిన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఖమ్మం జిల్లా ఉద్యోగ జేఏసీ ఛైర్మెన్ గుంటుపల్లి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో టి ఎన్ జి ఓ కార్యాలయంలో ఖమ్మం కార్పొరేషన్ లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ముఖ్య ఉద్యోగ నేతలతో జేఏసీ కి సంబంధించిన అంశాల పై చర్చించడం జరిగింది.ఇటీవల నిర్దిష్ట అభియోగం లేకుండా ఒక ఉద్యోగిని సరెండర్ చేయాలన్న కార్పొరేటర్ ల తీర్మానాన్ని ఉద్యోగులందరూ వ్యతిరేకించారు.చాలా మంది కార్పొరేటర్ లు మాకు విషయం చెప్పకుండా తీర్మాన కాపీ ల మీద సంతకాలు సేకరించారని ఉద్యోగ సంఘాల నేతల వద్ద చెప్పారని ఇదే విషయాన్ని మంత్రి తుమ్మల దృష్టికి తీసుకెళ్తామని ఉద్యోగ సంఘాల నేతలు తెలియ చేశారు. ఖమ్మం కార్పొరేషన్ లో పనిచేస్తున్న సుమారు 1200 మంది ఉద్యోగుల తో ఉద్యోగ జేఏసీ ఏర్పాటు చేసి ఉమ్మడి సమస్యల పరిష్కారం కోసం ఒక వేదిక ను ఏర్పాటు చేయడానికి ఈ రోజు సన్నాహక సమావేశం ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు . ఈ సమావేశంలో టి ఎన్ జి ఓ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్,టిజిఓ కార్యదర్శి వేలాద్రి , టి ఎన్ జి ఓ జాయింట్ సెక్రటరీ తాళ్లూరి శ్రీకాంత్,నాల్గోవ తరగతి ఉద్యోగుల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు బిక్కు, రమణ, టి ఎన్ జి ఓ ఖమ్మం పట్టణ అధ్యక్షులు ప్రభాకర చారి,మున్సిపల్ ఉద్యోగుల ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్, శ్రీనివాస్, మున్సిపల్ ఉద్యోగుల నాల్గోవ సంఘం అధ్యక్షులు బుర్రి వెంకటేశ్వర్లు , వెంకట లక్ష్మి , బుర్రి నాగేశ్వర రావు ,హేమంత్,కవిత, రవీందర్,నాగరాజు, వసంత,ప్రేమ్ రెడ్డి ,సాంబయ్య,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఆరుట్ల లోఅడ్మిషన్లు ప్రారంభం


**టి పి ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు గిరిధర్.**

**టి పి ఎస్ ఆరుట్లలో 2026- 27 విద్యా సంవత్సరం**


**నర్సరీ నుండి 12వ తరగతి వరకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మార్చి 26:మంచాల మండలంలోని తెలంగాణలో మొట్టమొదటి పబ్లిక్ స్కూల్ గా ఆరుట్ల ఎన్నిక కావడం జరిగింది. విద్యార్థులకు సకల సౌకర్యాలతో , అత్యాధునిక పరికరాలతో విద్యా బోధన చేయడం.జరుగుతుంది.ప్రపంచస్థాయి ఆట



స్థలాలు అందుబాటులో ఉన్నాయి.ప్రతి తరగతిలో ప్రతి



సెక్షన్లో డిజిటల్ ప్యానెల్ బోర్డులో ఉన్నాయి, అద్భుతమైనటువంటి లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, ఉన్నాయి.ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం నాణ్యమైన మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ తో పాటు ఫిల్టర్ మంచినీటి సదుపాయం కలదు వివిధ గ్రామాల నుండి ఆయాల సంరక్షణలో బస్సు సౌకర్యం కలదుప్రపంచస్థాయి సౌకర్యాలతో తయారైనటువంటి తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఆరుట్లలో వచ్చే విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయ సంప్రదించవలసిన నెంబర్: 8374478322. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని కోరుతున్నాను.

## మేధినిపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా ఈసీసీ డే

**-పిల్లల ఎదుగుదలలో తల్లుల పాత్ర అత్యంత కీలకం**

**-సర్పంచ్ బూర్గు మధు మోహన్**



గజ్వేల్ నియోజకవర్గం : 26 గురువారం మార్చి 2026 :నేటి శుభోదయ సిద్దిపేట జిల్లా కూకునూరుపల్లి మండలం మేదినిపూర్ గ్రామంలోని స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో ఈసీసీ డే వేడుకలను గ్రామ సర్పంచ్ బూర్గు మధుమోహన్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని చిన్నారుల తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బూర్గు మధు మోహన్ మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలలో తల్లుల పాత్ర అత్యంత ముఖ్యమని, అంగన్‌వాడీల్లో లభించే పౌష్టికాహారం, విద్యను తల్లులు పర్యవేక్షించాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, వెంకటరమణ, వెంకటలక్ష్మి, పాల్గొని, పిల్లల ప్రాథమిక విద్యా వికాసం, ఆరోగ్య సూత్రాలను తల్లులకు వివరించారు. అంగన్‌వాడీ టీచర్లు ఉమా రాణి, పుష్పాలత లు ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి, చిన్నారులకు, తల్లులకు అవగాహన కల్పించారు. తల్లులు తమ పిల్లలతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారుల ఆటపాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఆయాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ అనుమతులపై అవగాహన

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**



(నేటిశుభోదయ)మార్చి 26.:సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో గల రైతు వేదికలో గురువారం ఆయా గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు శిక్షణ నిర్వహించారు. లేఅవుట్లు, భవన నిర్మాణ అనుమతులపై ట్రైనర్లు బాలకృష్ణ, నరేష్, నాగేష్ అవగాహన కల్పించారు. అయితే మొత్తం 88 మంది వార్డు సభ్యులకు గాను కేవలం 19 మంది వార్డు సభ్యులు మాత్రమే హాజరుకావడం గమనార్హం. ప్రజాప్రతినిధుల గైర్హాజరీపై అధికారులు అసహనం వ్యక్తం చేశారు.

## రైతులకు 18 గంటల కరెంట్ ఇవ్వాలని డిమాండ్

**: వంటేరు ప్రతాపరెడ్డి విద్యుత్తు కోసం రోడ్డెక్కిన రైతన్నలు**

**నాట్లు వేయకముందే కేసీఆర్ రైతు బంధు ఇచ్చేవారు, కోతలొచ్చాక కాంగ్రెస్ ఇస్తోంది.**

**కాంగ్రెస్ సర్కార్‌పై వంటేరు ఫైర్ మెదినీపూర్ సబ్ స్టేషన్ ముట్టడి**

**డిమాండ్లు నెరవేరకపోతే గజ్వేల్‌లో వంటా-వార్పు: బీఆర్ఎస్ హెచ్చరిక.**



గజ్వేల్ నియోజకవర్గం 26 గురువారం మార్చి 2026 : నేటి శు భోదయ శుభోదయం:సిద్దిపేట జిల్లా : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు కష్టాలు మొదలయ్యాయని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు ఉత్త ప్రగల్భాలకే పరిమితమైందని కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి సర్కార్ రైతులను నిలువునా ముంచుతోందని మండిపడ్డారు. సిద్దిపేట జిల్లాకుకునూరుపల్లి మండలం మెదినీపూర్ సబ్ స్టేషన్ వద్ద రైతులతో కలిసి బిఆరెస్ నాయకులు ధర్నా నిర్వహించిన అనంతరం విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి



మాట్లాడుతూ వ్యవసాయానికి విద్యుత్ కోతలు విధించడాన్ని నిరసిస్తూ సబ్ స్టేషన్‌ను ముట్టడించామని, గతంలో కేసీఆర్ నాట్లు వేయకముందే రైతుబంధు ఖాతాల్లో వేసేవారని, కానీ నేడు వరి కోతలకు వచ్చినా తర్వాత రైతుబంధు వేస్తున్నారని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో రైతులకు కరెంట్ అందడం లేదని, తక్షణమే అధికారులు స్పందించి వ్యవసాయానికి పూర్తిస్థాయిలో కరెంట్ ఇవ్వాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ రాష్ట్ర స్థాయి నేతలతో కలిసి గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలో వంటా-వార్పు వంటి భారీ ధర్నా కార్యక్రమాలు చేపడతామని వంటేరు హెచ్చరించారు. కేసీఆర్ హయాంలో మూడు లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండించిన రికార్డు ఉందని గుర్తు చేస్తూ రైతు సంక్షేమం కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు.

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



మంథని, మార్చి -26, నేటిశుభోదయ : హైదరాబాద్ షాలిని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన కండె సుదర్శన్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.

## మంథనిలో రెండు ఆలయాల్లో హుండీల లెక్కింపు

**శ్రీ లక్ష్మీ నారాయణస్వామి హుండీ ఆదాయం రూ. 1,07,644**

**శ్రీ మహాలక్ష్మి ఆలయ హుండీ ఆదాయం రూ. 82,652**



మంథని, మార్చి-2 6నేటి శు భోదయ:మంథని లోని శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో గురువారం హుండీ లెక్కించారు. భక్తులు అమ్మవారికి హుండీలో వేసిన నగదు రూ. 82 వేల 653 రూపాయలు సమకూరింది. అలాగే స్థానిక శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో హుండీల ద్వారా రూ. 1,07,644/- రూపాయల ఆదాయం సమకూరింది. ఈ దేవాలయాలలో మంథని పట్టణానికి చెందిన శ్రీ మహాలక్ష్మి సేవా సమితి సభ్యులు స్వచ్ఛందంగా పాల్గొని హుండీలను లెక్కించారు. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ పి సత్యనారాయణ ఆధ్వర్యంలో వేరు వేరుగా జరిగిన హుండీల లెక్కింపులో శ్రీ మహాలక్ష్మి ఆలయ కార్యనిర్వాహణాధికారి రాజకుమార్, శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ కార్య నిర్వహణ అధికారి ముద్దసాని శంకర్ తో పాటు శ్రీ మహాలక్ష్మి దేవాలయ అర్చకుడు మారుపాక ప్రశాంత్ శర్మ, శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయ అర్చకుడు తీరువరంగం ప్రసాదాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

## గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా కిరణ్ సాగర్ విజయం

గజ్వేల్, 26 గురువారం మార్చి 2026 : నేటి శుభోదయ :సిద్దిపేట జిల్లా : గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికల్లో కిరణ్ సాగర్ భారీ విజయం సాధించారు, సమీప ప్రత్యర్థికి 18 ఓట్లు కిరణ్ సాగర్ కు 52 ఓట్లు రావడంతో కిరణ్ సాగర్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లాయర్ కిరణ్ సాగర్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరస్తు, గజ్వేల్ బార్ అసోసియేషన్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు వైస్ ప్రసిడెంట్, నరేష్, జనరల్ సెక్రెటరీ కరుణాకర్, జాయింట్ సెక్రెటరీ ఉమారాణి, స్పోర్ట్స్ అండ్ లైబ్రరీ ఎం డి అబ్దుల్ గఫర్, ట్రెజరర్ అశోక్, లుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లాయర్స్, నూతన కార్యవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## త్రివేణి పాఠశాలలో అంబరాన్నంటిన శ్రీరామనవమి ఉత్సవాలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: శ్రీరామనవమి సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో శ్రీరామనవమి వేడుకలను విద్యార్థినీ విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది అందరూ కలిసి విద్యార్థిని విద్యార్థుల చేత శ్రీ సీతారామచంద్ర స్వామి వారి మూర్తులకు పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు వడపప్పు పానకం పులిహోరలు విద్యార్థిని విద్యార్థులకు పంచడం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తమ సందేశంలో శ్రీరామచంద్రుడు మర్యాద పురుషోత్తముడని రామచంద్రుని నుండి మర్యాద మరియు సాత్వికమైన జీవనము పితృవాక్య పరిపాలన మొదలైన ఉత్తమ లక్షణాలను విద్యార్థులు అలవర్చుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ శ్రీరాముడు ప్రపంచానికి ఆదర్శ పురుషుడని ఆ పురుషోత్తముని జీవనము మానవాళికి నిత్యము ఆచరణీయమని ఆ విధంగా విద్యార్థిని విద్యార్థులు శ్రీరాముని యొక్క జీవితం నుంచి మంచి లక్షణాలను అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంగెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన వరంగల్ పోలీస్ కమిషనర్

**స్టేషన్లో బాధితులకు న్యాయం అనే నమ్మకం కల్పించాలి**

**నగర కమిషనర్ సన్ ప్రీత్ సింగ్,ఐపీఎస్**




వరంగల్ ప్రతినిధి : మార్చి 26 నీటి శుభోదయ :పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు, ఫిర్యాదుదారులకు భరోసా కల్పించడం పోలీసుల ప్రాథమిక విధి అని, బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని కలిగించాలని పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో పోలీసులు మర్యాదగా ప్రవర్తించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అధికారులకు స్పష్టం చేశారు.వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్,ఐపిఎస్ గురువారం సంగెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్‌కు పోలీస్ అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలకగా, ముందుగా సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, స్టేషన్ ఆవరణలో మామిడి మొక్కను నాటారు.అనంతరం సీపీ పోలీస్ స్టేషన్‌ను సమగ్రంగా పరిశీలించిన కమిషనర్, స్టేషన్ పరిధిలోని గ్రామాలు, ప్రజల జీవన




విధానం,స్థానికంగా జరుగుతున్న నేరాలు,రౌడీ షీటర్లు, అనుమానితులపై వివరాలను ఇన్స్‌పెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు.అలాగే పోలీస్ సిబ్బంది పనితీరు,బీట్ వ్యవస్థ,పెట్రోలింగ్,రికార్డుల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.అనంతరం స్టేషన్‌లో నమోదు అయిన కేసులు, పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టుకు సంబంధించిన అంశాలపై రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడికి న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగేలా పనిచేయాలని సూచించారు.ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని,విధి నిర్వహణలో అలసత్వం లేకుండా, పారదర్శకంగా సేవలు అందించాలని తెలిపారు. ప్రజల విశ్వాసం పొందే విధంగా పోలీసులు తమ విధులను నిర్వర్తించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, మామూనూర్ ఏసీపీ వెంకటేష్, పర్వతగిరి సిఐ రాజగోపాల్, సంగెం ఎస్. ఎస్. ఐ వంశీ కృష్ణతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## సంగెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన వరంగల్ పోలీస్ కమిషనర్

**స్టేషన్లో బాధితులకు న్యాయం అనే నమ్మకం కల్పించాలి**

**: నగర కమిషనర్ సన్ ప్రీత్ సింగ్,ఐపీఎస్**



వరంగల్ ప్రతినిధి : మార్చి 26 నీటి శుభోదయ :పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు, ఫిర్యాదుదారులకు భరోసా కల్పించడం పోలీసుల ప్రాథమిక విధి అని, బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని కలిగించాలని పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో పోలీసులు మర్యాదగా ప్రవర్తించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అధికారులకు స్పష్టం చేశారు.వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్,ఐపిఎస్ గురువారం సంగెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్‌కు పోలీస్ అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలకగా, ముందుగా సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, స్టేషన్ ఆవరణలో మామిడి మొక్కను నాటారు.అనంతరం సీపీ పోలీస్ స్టేషన్‌ను సమగ్రంగా పరిశీలించిన కమిషనర్, స్టేషన్ పరిధిలోని గ్రామాలు, ప్రజల జీవన విధానం,స్థానికంగా జరుగుతున్న నేరాలు,రౌడీ షీటర్లు, అనుమానితులపై వివరాలను ఇన్స్‌పెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు.అలాగే పోలీస్ సిబ్బంది పనితీరు,బీట్ వ్యవస్థ,పెట్రోలింగ్,రికార్డుల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.అనంతరం స్టేషన్‌లో నమోదు అయిన కేసులు, పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టుకు సంబంధించిన అంశాలపై రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడికి న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగేలా పనిచేయాలని సూచించారు.ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని,విధి నిర్వహణలో అలసత్వం లేకుండా, పారదర్శకంగా సేవలు అందించాలని తెలిపారు. ప్రజల విశ్వాసం పొందే విధంగా పోలీసులు తమ విధులను నిర్వర్తించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, మామూనూర్ ఏసీపీ వెంకటేష్, పర్వతగిరి సిఐ రాజగోపాల్, సంగెం ఎస్. ఎస్. ఐ వంశీ కృష్ణతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## తార్నాక చౌరస్తా సాయిబాబా విగ్రహ ప్రతిష్ట చేసి 22 సంవత్సరాల వేడుకలు

**అన్నదాన వితరణ చేసింది బ్యాంక్ ఆఫ్ జిరాక్స్ ఓనర్ జనార్దన్ రెడ్డి**

**22 సంవత్సరాల వేడుకలో అన్నదాన వితరణ అనేది పుణ్యకార్యమని ఎం ఆర్ శ్రీనివాస్ మాజీ కార్పొరేటర్**



హైదరాబాద్ మార్చ్ 26 (నేటి శుభోదయ)సికింద్రాబాద్ జోన్ తార్నాక చౌరస్తాలో గణేశుని దేవాలయంలో సాయిబాబా విగ్రహం ప్రతిష్ట చేయడం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నదని నిర్వాహకులు. అక్కడి గణపతి ఆలయంలో సాయిబాబా విగ్రహ ప్రతిష్టకు 22 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఆఫ్ జిరాక్స్ ఓనర్ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఉదయం నుంచే ఆలయంలో భక్తుల రద్దీ కనిపించింది. సాయిబాబాకు మాజీ కార్పొరేటర్ ఎం ఆర్ శ్రీనివాసరావు భక్తులతో పాటు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ సాయిబాబా విగ్రహ ప్రతిష్ట జరిగిన రోజున ప్రతి సంవత్సరం ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని తెలిపారు. భక్తుల సహకారంతో కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులు మోసపోవద్దు

**తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ పోనుగోటి సంపత్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: తొలి దశ, మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి చిరకాల స్వప్నమైనటువంటి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల పూటకొకటి ఉద్యమకారుల జేఏసీ పేరుతో పుట్టకొస్తున్న బూటకపు సంఘాల మోసపూరిత వాగ్దానాలతో మోసపోవద్దని తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పోనుగోటి సంపత్ పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలుపరిచే వరకు ఉద్యమిస్తామని అనేక బూటకపు సంఘాలు తెరపైకి వస్తున్నాయని ఆ సంఘాలు నడిపేటటువంటి నాయకులు ఉద్యమ సమయంలో ఎక్కడున్నారో, ఏ పార్టీలో ఉన్నారో నిక్కర్సైన ఉద్యమకారులు గుర్తించాలని, ఉద్యమ సమయంలో కేసులకు భయపడి ఇంటి నుండి కాలు బయటకు పెట్టని వారు నేడు ఉద్యమకారుల జేఏసీ పేర్లతో బూటకపు సమావేశాలు ఏర్పాటు చేసుకొని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న 250 గజాల ఇంటి స్థలం, మరియు ఇల్లు నిర్మాణం, అమరవీరుల కుటుంబాలకు ఆర్థిక భరోసా, అమరవీరుల కుటుంబాలకు ఇంటికో ఉద్యోగం, పెన్షన్ మరియు స్వతంత్ర సమరయోధులుగా గుర్తింపు కార్డులు ఇచ్చి అన్ని విధాలుగా ఉద్యమకారులను ఆదుకుంటాం అనే అంశాన్ని ఆసరాగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారం చేయడమే కాక వారి ఆర్థిక స్వలాభాల కోసం సభ్యత్వాల పేరుతో, వారి సంఘాల గుర్తింపు కార్డుల పేరుతో, ఇంటి స్థలాలు ఇప్పిస్తామని, పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని కనీసం రిజిస్ట్రేషన్ లేని సంఘాలు అమాయకపు ఉద్యమకారులను ఆర్థికంగా దోపిడీ చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ఆధారంగా ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చే విధంగా ప్రభుత్వం ఒకవైపు చర్యలు తీసుకుంటూ ఉండగా, ఈ బూటకపు సంఘాలు ఇప్పటికే ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా నష్టపోయిన ఉద్యమకారులను ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉసిగొలుపుతూ ప్రభుత్వానికి నిజమైన ఉద్యమకారులకు దూరం పెంచే విధంగా చర్యలు చేపడుతున్నారని దానికి తగిన మూల్యం త్వరలో చెల్లించక తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే కోదండరాం గారి నేతృత్వంలో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని, దానికి అనుగుణంగా నిజమైన, నిక్కర్స్ అయినా ఉద్యమకారులను గుర్తించే పనిలో రాష్ట్ర ఇంటలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్, సిఐడి, తదితర నిఘ వర్గాల ద్వారా ఇప్పటికే అన్ని జిల్లాల నుండి ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన వారి వివరాలు సేకరించడం జరిగిందని, నిజమైన ఉద్యమకారులు అనగా ముందస్తు అరెస్టులు, బైండ్ఓవర్ కేసులు, పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్లు, జైల్ రికార్డులు ఎవరైనా కోల్పోయినట్లయితే సమాచార హక్కు చట్టం ద్వారా పొందవచ్చని, కేసులు ఉంటేనే ఉద్యమకారులు లేదంటే ఉద్యమకారులు కాదని ఈ బూటకపు సంఘాల ప్రచారం చేస్తున్నాయని చాలామంది తెలంగాణ జేఏసీ ఇచ్చిన కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించినప్పటికీ కేసులు కాలేదని అంతమాత్రాన వారి ఉద్యమకారులు కాదని అనడం విడ్డూరంగా ఉందన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులని వివిధ విభాగాలుగా గుర్తిస్తుందని తెలిపారు. కనీసం ఉద్యమ సమయంలో రోడ్డెక్కని నాయకులు స్వతాగా సంఘాలు ఏర్పాటు చేసుకొని వారి ఆర్థిక ప్రయోజనాల కోసం వారి మనుగడ కాపాడుకోవడం అమాయకపు తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వానికి దూరం చేయొద్దని కోరారు. ముందుగా ఉద్యమకారుల జేఏసీల పేరుతో వస్తున్న వారు ఆ నాయకుల ఉద్యమ నేపథ్యం జైలు జీవితాలు, పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల వివరాలు, రౌడీ షీట్లు, పీడి యాక్ట్ ,వారు చేసిన ఉద్యమ నేపథ్యం ఉద్యమకారులకు తెలిపిన తర్వాతనే సమావేశాలు ఏర్పాటు చేయాలని లేని పక్షంలో నిజమైన ఉద్యమకారుల సమన్వయంతో చట్టపరమైన చర్యలకు సిద్ధపడుతామని హెచ్చరించారు.

## జనగణన కార్యక్రమాన్ని పకడ్బందిగా నిర్వహించాలి

**భవిష్యత్తు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రణాళికకు గణాంకాలు కీలకం**

**జనగణన 2027 హౌస్ లిస్టింగ్ పై సంబంధిత అధికారులతో రివ్యూ**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



మంథని/పెద్దపల్లి, మార్చి-26 నేటి శుభోదయ:జనగణన కార్యక్రమాన్ని పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జనగణన 2027 కార్యక్రమం నిర్వహణలో భాగంగా తొలిదశలో నిర్వహించనున్న హౌస్ లిస్టింగ్ , హౌసింగ్ సెన్సెస్ నిర్వహణ పై సంబంధిత అధికారులకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... జనగణన తొలి దశ లో నిర్వహించాల్సిన హౌస్ లిస్టింగ్ కార్యక్రమం నిబంధనలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గతంలో పలు మార్లు సామాజిక, ఆర్థిక సర్వే నిర్వహించామని, ఇందులో సమాచారం అందించడం ఐచ్ఛికమని, కానీ జనగణన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. జనగణన కార్యక్రమంలో సమాచారం ఇవ్వడానికి నిరాకరించినా, తప్పుడు సమాచారం అందించిన చట్టం ప్రకారం కేసు నమోదు చేసే అవకాశం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఎన్యుమరేటర్లకు జనగణన సంబంధించి అన్ని అంశాలలో పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. జనగణన సంబంధించి అధికారులకు ఇచ్చిన మేటిరియల్ ఒకటి రెండు సార్లు చదవాలని అన్నారు. జనగణన సంబంధించి సాఫ్ట్ వేర్ పని తీరు గమనించాలని, ప్రతి ఒక్క అంశాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కింది స్థాయి సిబ్బందికి వదిలి పెట్టవద్దని అన్నారు. జనగణన కార్యక్రమం దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజల నివాస గృహాల వివరాలు, మౌలిక సదుపాయాల స్థితి, కుటుంబాల వివరాలు తదితర అంశాలను ఈ దశలో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. శిక్షణలో భాగంగా డేటా సేకరణ విధానం, డిజిటల్ పరికరాల వినియోగం, ఫీల్డ్ స్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. మే 11 నుంచి జనగణన కార్యక్రమం ప్రారంభమై అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికకు అవసరమైన ఖచ్చితమైన గణాంకాలు సిద్ధమవుతాయని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మండల/ మున్సిపల్/ మున్సిపల్ కార్పోరేషన్ ఎంపీఎస్ ఓ లు మరియు టెక్నికల్ అసిస్టెంట్లు ,సిబ్బంది తదితరులు ,పాల్గొన్నారు.



## రోజుకో మలుపు తిరుగుతున్న మొయినాబాద్ డ్రగ్స్ కేసు

హైదరాబాద్, నేటి శుభోదయ ::: మొయినాబాద్ డ్రగ్స్ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. ఈ కేసును విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్ ఐటి) తాజాగా జూబ్లీహిల్స్ కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ బాలాజీని అదుపులోకి తీసుకుంది. ఈ అరెస్టుతో డ్రగ్స్ నెట్వర్క్ ఉన్న మరిన్ని పేర్లు వెలుగులోకి వస్తున్నాయి.

**- ఫామ్ హౌస్ కేంద్రంగా డ్రగ్స్ పార్టీలు**

విచారణలో తేలిన వివరాల ప్రకారం, రోహిత్ రెడ్డి కి చెందిన ఫామ్ హౌస్ ను డ్రగ్స్ పార్టీల కోసం ఒక 'డెన్'గా వినియోగించినట్లు సిట్ గుర్తించింది. గతంలో పట్టుబడిన రోహిత్ రెడ్డి, రితీష్ రెడ్డిలను విచారించిన సమయంలో డాక్టర్ బాలాజీ పేరు బయటకు వచ్చింది. డ్రగ్ పెడ్లర్ రాకేష్ వర్మ నుంచి డాక్టర్ బాలాజీకి ఎం డిఎంఎ వంటి ప్రమాదకరమైన డ్రగ్స్ అందినట్లు ఆధారాలు లభించాయి.

**- నిందితుల సంఖ్య 15కు చేరిక**

ఈ కేసులో లోతైన విచారణ జరుగుతున్న కొద్దీ నిందితుల జాబితా పెరుగుతోంది. ఇప్పటివరకు 11 మందిగా ఉన్న నిందితుల సంఖ్య, తాజా అరెస్టులతో 15కు చేరింది. పెడ్లర్ రాకేష్ వర్మ, అభిషేక్, డాక్టర్ బాలాజీలతో పాటు మరో వ్యక్తిని కూడా నిందితుల జాబితాలో చేర్చారు.

**- ముగ్గురి కోసం వేట**

ప్రస్తుతం ఈ కేసులో ప్రమేయం ఉన్న మరో ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నారు. వారి కోసం సిట్ బృందాలు గాలిస్తున్నాయి. డాక్టర్ బాలాజీకి డ్రగ్స్ సరఫరా చేయడమే కాకుండా, అతను ఈ పార్టీల నిర్వహణలో ఏవైనా ఇతర బాధ్యతలు చేపట్టాడా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. ఉన్నత వర్గాలకు చెందిన వారు ఈ కేసులో ఇరుక్కోవడంతో నగరంలో తీవ్ర కలకలం రేగ ుతోంది.

## పట్టణ కేంద్రంలో తైబజార్ వేలం నిర్వహణ

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీమ్ గల్ పట్టణం**



(నేటిశుభోదయ)మార్చి 26.:భీమ్ గల్ పట్టణ కేంద్రంలో గల పురపాలక సంఘ కార్యాలయం నందు గురువారం 2026-27 ఆర్థిక సంవత్సరనికి గాను తైబజారు వేలం నిర్వహించగా మొహమ్మద్ అబ్దుల్ ఫయజు మరియు చెప్పల గంగాధర్ లు పాల్గొనడం జరిగింది. అందులో భాగంగా మొహమ్మద్ అబ్దుల్ ఫయజు గత సంవత్సరం కంటే సుమారుగా 5% హెచ్చింపు చేసి 10లక్షల 41వేయిల రూపాయలకు పాట పాడి వేలం దక్కించుకున్నారు. గత సంవత్సరం 2025-26 ఆర్థిక సంవత్సరం 9లక్షల 91,000ల రూపాయలు వేలం పాట ఖరారుఅయినదని పట్టణ కమిషనర్ గంగాధర్ తెలిపారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల వేతనం ఇవ్వాలి

**సిఐటియు మండల కమిటీ డిమాండ్**



అశ్వారావుపేట మార్చి 26 (నేటి శుభోదయ)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంమధ్యాహ్న భోజనం కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు పదివేల రూపాయల వేత నం పెంచాలని,మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించా లని సిఐటియు మండల కమిటీ ఆ ధ్వర్యంలో ఎంఈ ఓకార్యాలయం లో రికార్డ్ అసిస్టెంట్ విజయ్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సం దర్భంగా సిఐటియు మండల కమి టీ సభ్యురాలు యామిని మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవే శపె ట్టిన నూతన బడ్జెట్లో మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాల వాగ్దా నాల కు సంబంధించి ప్రస్తావనే లే దని అన్నారు. మార్కెట్లో ధరలకు తగ్గట్లుగా విద్యార్థుల మెనూచార్జీ లు పెంచకపోవడం వలన వంట ఏజెన్సీ లపై మోయలేని భారం ప డుతుందని అన్నారు. వంట గ్యా స్ ప్రభుత్వమే సరఫరా చేయాలని వి ద్యార్థులకు మెనూ సార్జీలు పెంచా లని ప్రభుత్వమే గుడ్లు పాఠశాలల కు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికు ల సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 28న ఇందిరాపార్క్ వద్ద ధ ర్నా నిర్వహించనున్నట్లు తెలిపా రు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పద్మ నన్ని శారమ్మ, మహాలక్ష్మి సీత తదితరులు పా ల్గొన్నారు.

## పంట మార్పిడితో భూసారం పెరుగుదల

**-- మున్సిపల్ ఛైర్పర్సన్ శశికళ - ఉద్యాన సాగు తో దీర్ఘకాలిక ఆదాయం**

**సీడీబీ డీడీ మంజునాథ్ రెడ్డి కొబ్బరి సాగు కు ఎరువులు హర్షణీయం**


**రైతు సంఘం నాయకులు పుల్లయ్య**

అశ్వారావుపేట మార్చి 26 (నేటి శుభోదయ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం పంట మార్పిడి అంటే ఒకే భూమి లో ఒకే పంటను వరుసగా వేయ కుండా, వేర్వేరు పంటలను మారు స్తూ సాగు చేయడం అని,ఈపంట మార్పిడితో భూసారాం పెరుగు తుంది అని,పప్పుధాన్యాలు (పెస లు, మినుములు) సాగు చేయడం ద్వారా నేలలో నత్రజని మెరుగు పడుతుంది అని మున్సిపల్ ఛై ర్పర్సన్ జూపల్లి శశికళ అన్నారు. కొబ్బరి అభివృద్ధి మండలి ఆధ్వ ర్యంలో కొబ్బరి ఆధారిత పంటల విధానం ద్వారా ఉత్పాదకత పెం పు పథకం లో భాగంగా రైతులకు ఎరువులు అందజేత కార్యక్రమం లో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కొబ్బరి సాగు దారు లు సంఘం బాధ్యులు కొక్కెరపాటి పుల్లయ్య అధ్యక్షతన గురువారం స్థానికంగా ఏర్పాటైన కార్యక్రమం లో వారు మాట్లాడుతూ పంట మా ర్పిడితో కీటక వ్యాధులు తగ్గుతా యని,ఒకే పంట వేస్తే వచ్చే కీటకా లు తగ్గుముఖంపడతాయని ఎరు వుల వాడకం తగ్గడంతో ఖర్చు త గ్గుతుంది అన్నారు.సహజంగా నేల లో పోషకాలు పెరుగుతాయని, త ద్వారా ఉత్పత్తి పెరుగుతుంది అ ని,భూమి ఆరోగ్యంగా ఉండటం వల్ల దిగుబడి మెరుగవుతుంది.నీటి వినియోగం సమతుల్యం వేర్వేరు పంటలకు వేర్వేరు నీటి అవసరం ఉంటుంది అన్నారు.కొబ్బరి అభివృద్ధి మండలి డి ప్యూటీ డైరెక్టర్ మంజునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యాన సాగు తో లాభాలు అనేకం ఉన్నాయి అని,ఉద్యాన సాగు అంటే పండ్లు, కూ రగాయలు, పూలు వంటి పంటల పండించడమేనని తెలిపారు. ఉ ద్యాన సాగుతో అధిక ఆదాయం తో పాటు, సాధారణ పంటల కంటే ఎక్కువ లాభం వస్తుంది అన్నారు.అంతే గాకుండా ఉపాధి అవకాశా లు పెరుగుతాయని, ఎక్కువ శ్రమ అవసరం ఉండటం వల్ల పనివారికి ఉపాధి కల్పన, ఉద్యాన పంటలతో పోషకాహారం లభిస్తుందని,పండ్లు, కూరగాయలు ఆరోగ్యానికే గాక ఎ గుమతి అవకాశాలు ఉండి మామి డి, ద్రాక్ష వంటి పండ్లు విదేశాలకు ఎగుమతి అవడంతో విదేశీ మారక ద్రవ్యం పెరిగే అవకాశం ఉందని తె లిపారు.తక్కువ భూమిలో ఎక్కువ లాభం వచ్చేలా సాగు చేయవచ్చు అన్నారు.రైతు సంఘం నాయకు లు కే.పుల్లయ్య మాట్లాడుతూ తె లంగాణ ఏర్పాటు అయ్యాక ఇన్నే ళ్ళు కు కొబ్బరి అభివృద్ధి మండలి నుండి ఇక్కడి కొబ్బరి రైతులకు ఎ రువులు అందడం ఇదే మొదటిసా రి కావడం ఎంతో ఆనందంగా ఉం దని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్య క్రమంలో కొబ్బరి అభివృద్ధి మండ లి వేగివాడ కొబ్బరి నర్సరీ డైరెక్ట ర్,సీనియర్ సైంటిస్ట్ రఘోత్తం,డీఓ శరత్, ఉద్యాన శాఖ విస్తరణాధి కారి ఈశ్వర్,రైతు సంఘం నాయ కులు తుంబురు ఉమా మహేశ్వర రెడ్డి,తలసిల ప్రసాద్,తాడేపల్లి రవి,ప్రమోద్,కానూరి మోహన్ రావు లు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతకు అండగా నిలుస్తున్న,

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,**

**మొగిలిగిద్ద గ్రామ బొడ్రాయి పునః ప్రతిష్ట - కోట మైసమ్మ పండుగ భక్తి కార్యక్రమానికి రూ. 1,00,116/- విరాళం,**



షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 25:ఫరూఖ్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో కోట మైసమ్మ - బొడ్రాయి పునః ప్రతిష్ట భక్తి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం కోసం గ్రామ సర్పంచ్ బుగ్గ కృష్ణయ్య, నాయకులు మహేష్, బాలరాజు, శ్రీనివాస్, నరేష్ తదితరులు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారిని కలవగా, ఈ పవిత్ర కార్యక్రమం కోసం మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ రూ. 1,00,116/- విరాళం ప్రకటించి తన భక్తి భావాన్ని చాటుకున్నారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం మరింత బలపడాలని, దేవాలయాల అభివృద్ధి ద్వారా ప్రజల్లో ఐక్యత, శాంతి నెలకొనాలని ఆకాంక్షిస్తూ అంజయ్య యాదవ్ గారు ఎప్పటికప్పుడు తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, భక్తులు ఆయన సేవాభావాన్ని ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలకు ఆయన అందిస్తున్న మద్దతు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.

# వడ్డేపల్లి గ్రామాభివృద్ధే మా లక్ష్యం

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం

సర్పంచ్ రాజాగారి రేణుక రాజగౌడ్



రాయపోల్, సిద్దిపేట జిల్లా 26 మార్చి 2026 : నేటి శుభోదయ:సిద్దిపేట జిల్లా : రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ రాజాగారి రేణుక రాజగౌడ్ బుధవారం నాడు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యతను తనిఖీ చేసి, కాంట్రాక్టర్లకు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రత్యేక సహకారంతో, ఉపాధి హామీ (చీ=+ూ) నిధుల నుండి 10 లక్షల రూపాయల వ్యయంతో ఈ సీసీ రోడ్డు పనులను చేపట్టడం జరుగుతోందని తెలిపారు. గ్రామస్తుల చిరకాల కోరికైన మెరుగైన రవాణా సౌకర్యాలను కల్పించేందుకు ఈ నిధులు ఎంతో దోహదపడతాయని వారు పేర్కొన్నారు. వడ్డేపల్లి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే మా ప్రధాన లక్ష్యం. ఎంపీ సహకారంతో మరిన్ని నిధులు రాబట్టి, గ్రామంలో మిగిలిపోయిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మర్యాల స్వామి, వార్డు మెంబర్ కరుణాకర్, రవి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆఫీస్ సూపరిండెండెంట్ అనిల్ కుమార్ కు వినతి పత్రం అందజేసిన రామ రాజేష్ ఖన్నా

-ఆరు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి



వరంగల్ ప్రతినిధి : మార్చి 26 నేటి శుభోదయ:జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఆరు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వరంగల్ జిల్లా డీఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో ఆఫీస్ సూపరిండెండెంట్ అనిల్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, గత సెప్టెంబర్ నుంచి ఫిబ్రవరి వరకు ఆరు నెలల జీతాలు అందకపోవడంతో ఉద్యోగులు పరిస్థితి దయానీయంగా మారిందని ఇంటి కిరాయిలు, పిల్లల బడి ఫీజులు, ఈ.ఎం.ఐ.లు, కుటుంబ పోషణ కష్టంగా మారిందని ప్రభుత్వ వెంటనే వేతనాలు విడుదల చేయాలని, ప్రతి నెలా 5వ తేదీ లోపు ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను యధావిధిగా కాంట్రాక్ట్ లో కొనసాగించాలని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని లేదా ప్రభుత్వమే నేరుగా ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని, మహిళ ఉద్యోగులకు వేతనంతో ప్రసూతి సెలవులు 180 రోజులు మంజూరి చేయాలని, పై సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేదంటే ఈ నెల 29న హైదరాబాద్ ఇందిరా పార్కు లో మహాధర్నా చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అజ్మీర్ విజయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు...

# రాజకీయ పార్టీలకు అతీతంగా మార్చి 30న జరిగే అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయండి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) రాష్ట్ర చైర్మన్ ఓరుగంటి ఆనంద్ పిలుపుమేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు . రాజకీయ పార్టీలకు అతీతంగా తెలంగాణ ఉద్యమ సంఘాలలో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యమకారులందరూ పెద్ద ఎత్తున హాజరై మార్చి 30న జరిగే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ ల స్కీం లో భాగంగా ఆరోవ గ్యారెంటీగా ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల స్థలం , ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మరియు 25 వేల రూపాయలను పెన్షన్స్ సౌకర్యంగా కలపిస్తామన్నారు . కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమకారులను పూర్తిగా విస్మరించింది . ఉద్యమకారుల గుర్తింపు కమిటీని వేసి హామీలను నెరవేరుస్తామని చెప్పి మూడు సంవత్సరాలు కావస్తున్నా ఇంకా ఎటువంటి కదలిక లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు . గత 8 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమ ఫోరం ఉద్యమకారుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డును పదివేల కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయాలని ఉద్యమ చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో పగడాల నరేందర్ , లింగన బోయిన సతీష్ , నేలవెల్లి వెంకటేశ్వర రావు , భూక్య శ్రీనివాస్ నాయక్ , మహిళా జిల్లా అధ్యక్షురాలు రెడ్డే బోయిన వరలక్ష్మి , మీగడ రామారావు , కొట్టే ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు .

# మహిళలు స్వయం ఉపాధి పై దృష్టి పెట్టాలి

: మేయర్ పునుకొల్లు నీరజ

**46వ డివిజన్ లో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభించిన మేయర్ పునుకొల్లు నీరజ.**




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ఆధ్వర్యంలో వారి డివిజన్ మహిళల కోసం నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల కోసం ఇట్టి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కార్పొరేటర్ ని అభినందించారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని కోరారు. కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో యువనేత తుమ్మల యుగంధర్ నాయకత్వంలో డివిజన్ లో అభివృద్ధి, ప్రజా సంక్షేమం విజయవంతంగా కొనసాగుతుందని, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, వారికి స్వయం ఉపాధి కల్పించాలనే సదుద్దేశంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించడం జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఈ శిక్షణ ఉపయోగ పడుతుందని టైలరింగ్ ద్వారా అదేవిధంగా అగరు బత్తిల తయారీ మరియు మగ్గం వర్క్ చేయడం ద్వారా ఆర్థికంగా సహాకారం లభిస్తుందని వారు తెలిపారు. గతంలో కూడా మహిళల కోసం ఇటువంటి కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ఇప్పుడు మరొకసారి ఏర్పాటు చేశామని ఈ అవకాశాన్ని డివిజన్ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇట్టి శిక్షణకు సహకరిస్తున్న సత్యమార్గం సర్వీసెస్ సొసైటీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఫౌండర్ శ్రీలక్ష్మి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నాయకులు ఎమ్మె రామకృష్ణ, కన్నం రమేష్ స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికత, సంస్కృతి సమ్మేళనం, శ్రీ చైతన్యోత్సవ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక పాన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో రెండవ రోజు కలర్స్ ఆఫ్ సెలెబ్రేషన్స్ లో భాగంగా ప్రముఖ గాయకుడు హేమచందర్ తన లైవ్ మ్యూజిక్ తో రెండు గంటల ప్రదర్శన తో విద్యార్థులను అలరించారు. ఆయన పాడిన పాటలకు విద్యార్థులు ఉత్సాహంగా నృత్యం చేస్తూ కార్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. మొత్తం ప్రాంగణం ఉత్సాహ కేరింతలతో మార్మోగింది. ఈ సందర్భంగా కళాశాల లో జరిగిన కార్యక్రమం లో ముఖ్య అతిధిగా తెలంగాణ స్టేట్ టెక్నికల్ ఎడ్యుకేషన్ బోర్డు చైర్మన్ పుల్లయ్య మాట్లాడుతూ ప్రపంచంలో వేగంగా జరుగుతున్న సాంకేతిక మార్పులను ఇంజనీరింగ్ విద్యార్థులు అర్థం చేసుకోవాలని సూచించారు. సెమికండక్టర్స్, ఎలక్ట్రిక్ వెహికల్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా అనలిటిక్స్ వంటి రంగాలలో నైపుణ్యాలు పెంపొందించుకోవడం ద్వారా ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు సమాజానికి ఉపయోగపడేలా ఉన్నాయని , వాటిలో సృజనాత్మకత ప్రతిబింబించిందని అభినందించారు .కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ జీవితంలో విజయం సాధించాలంటే పట్టుదల, కృషి, సమయపాలన ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ శ్రీ చైతన్యోత్సవ్ ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించుకునే అవకాశం కలిగిందని, సాంకేతిక, సాంస్కృతిక రంగాలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కళాశాల ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తానా ప్రతినిధి జయశేఖర్ మాట్లాడుతూ ఈ రోజుల్లో ప్రపంచం వేగంగా మారుతోంది అని కొత్త టెక్నాలజీలు, ఆవిష్కరణలు ప్రతి రోజు వస్తున్నాయి అని, ఈ మార్పులను అర్థం చేసుకొని, వాటిని నేర్చుకుని, మీరు మీ భవిష్యత్తును నిర్మించుకోవాలి అని, మంచి ఇంజనీర్స్ గా , మంచి మనుషులుగా ఎదగి దేశానికి, సమాజానికి ఉపయోగపడేలా మీ ప్రతిభను వినియోగించాలి అని స్కిల్ డెవలప్మెంట్, రీసెర్చ్, ఇన్నోవేషన్ వంటి వాటి పై శ్రద్ధ పెట్టాలని అన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ రావ్ తేజ మాట్లాడుతూ తల్లిదండ్రులు మరియు సమాజం పట్ల విద్యార్థులు తమ బాధ్యతను గుర్తించాలన్నారు. మంచి విలువలు, నైతికతతో ముందుకు సాగాలని, సోషల్ మీడియాను సమయాన్ని వృథా చేసే సాధనంగా కాకుండా జ్ఞానం పెంపొందించుకునే సాధనంగా వినియోగించుకోవాలని సూచించారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ ఇలాంటి ఈవెంట్స్ ద్వారా టీమ్‌వర్క్, లీడర్‌షిప్ నైపుణ్యాలు పెరుగుతాయని తెలిపారు. ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ప్రాక్టికల్ నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీ విద్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవ కార్యక్రమాలలో కూడా చురుకుగా పాల్గొనాలని తెలిపారు. శ్రీ చైతన్యోత్సవ్ లో భాగంగా అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలు సందర్శించడం, రక్తదానం వంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో మానవతా విలువలను పెంపొందిస్తున్నామని చెప్పారు. ప్రతి విద్యార్థి టెక్నికల్, కల్చరల్, స్పోర్ట్స్ మరియు సామాజిక సేవ కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రత్యేకంగా కార్యక్రమాలు రూపొందించామని తెలిపారు. కళాశాల బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సభ్యులు డాక్టర్ పన్నాల కృష్ణమూర్తి మాట్లాడుతూ ఇలాంటి ఉత్సవాలు విద్యార్థులలో ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహిస్తాయని అన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ప్రాక్టికల్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, సామాజిక సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమం లో వర్ధమాన నటుడు కిషోర్ దాస్, ఎందరో మహానుబాబులు సినీ హీరో తల్లాడ సాయి కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ టెక్నికల్ ఈవెంట్స్, ఆటల పోటీలలో గెలిచిన విద్యార్థులకు అతిధుల చేతుల మీదగా బహుమతి ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి నారాయణ, డి జి మ్ చేతన్, అకాడమిక్ డీన్ డాక్టర్ సుదర్శన్, ఏవో వైశాలి, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ రాజేష్, డిప్లొమా ఇంచార్జి కృష్ణ ప్రసాద్, ఏ జి మ్ లు బ్రహ్మం, గోపాల్ కృష్ణ, ప్రకాష్, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ జ్యోతి, డాక్టర్ ప్రణతి , డాక్టర్ చార్యులు , శ్రీకుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరకట్న, శారీరక, మానసిక వేధింపులే కారణం

**నిందితుడికి ఏడేళ్ల జైలు శిక్ష 30 వేల జరిమానా...**

**అదనపు జిల్లా న్యాయమూర్తి తీర్పు...**

**ప్రెస్ నోట్ లో వివరించిన షాద్ నగర్ పోలీసులు**

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 26: మానసిక వేధింపులు అదనపు కట్నం కోసం శారీరక హింసలు పెట్టి ఒక వివాహిత మహిళ ఆత్మహత్యకు కారణమైన నిందితుడికి ఏడేళ్ల కఠిన కారాగాల శిక్షతో పాటు 30 వేల జరిమానాలను విధిస్తూ జిల్లా ఆదనపు న్యాయమూర్తి ఈ తీర్పును వెల్లడించారు..

**ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఈ రోజు పోలీసులు పత్రికా ప్రకటనను లో వివరిస్తూ..**

నందిగామ మండలం మండలం చెందిన చెందిన స్వాతి అలియాస్ శ్రీజ (20)అనే యువతిని ఫరుక్ నగర్ మండలం దూసకల్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తికి ఇచ్చి ఘనంగా వివాహం జరిపించారు. పెళ్లయిన ఆరు నెలలోనే భర్తతోపాటు అత్తింటి వారు అదనం కట్నం కోసం వేధించారు. దీంతో ఆ వివాహక మహిళ స్వాతి 19 జులై 2020 సంవత్సరంలో ఈ వేగింపులకు భరించలేక ఆత్మహత్యకు పాల్పడింది.

**అప్పట్లో కేసు నమోదు చేసి.. చార్జి షీట్ దాఖలు చేసిన పోలీసులు...**

ఈ కేసు పై అప్పటి దర్యాప్తు అధికారి సురేందర్, ఏసిపి షాద్ నగర్.. పర్యవేక్షణ అధికారి సీతారాం, సి డి వో శ్రీనివాస్ తదితర ఉన్నతాధికారుల పర్యవేక్షణలో కేసుకు సంబంధించిన వివరాలను న్యాయస్థానానికి వెల్లడించారు.

**ఫిర్యాదు మేరకు... అతడికి జైలు...**

ఈ కేసులో మృతురాలి తండ్రి బొమ్మ గళ్ళ రాములు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు పూర్వాపరాలను పరిశీలించి ఏవన్ ప్రధాన ముద్దాయిగా ఉన్న కల్లేపల్లి శ్రీనివాస్ కు ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 30,000 జరిమానాలను జిల్లా అదనపు న్యాయమూర్తి విధించారు. అలాగే ఈ కేసులో మరికొందరు నిందితులైన వారు నిర్దోషులుగా కోర్టు తీర్పు ను ప్రకటించింది.

# పోతరవేని క్రాంతి ని సన్మానించిన ఈటెల రాజేందర్



మంథని, మార్చి-26 నేటి శుభోదయ:ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మంథని మున్సిపల్ బోయిన్ పేట్ 6వ వార్డ్ సింహం గుర్తు నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా భరిలో నిలిచి 670 ఓట్లు సాధించి పెద్దపల్లి జిల్లా లోనే అత్యంత భారీ రికార్డ్ 474 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన పోతరవేని శ్రీలత-క్రాంతి ని తెలంగాణ తొలి ఆర్థికశాఖ మంత్రి మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ శాలువాతో సన్మానించి, బోయిన్ పేట్ ప్రజలకు ప్రస్తుతం చేస్తున్న సేవలను ఇలానే చేస్తూ అందరి మన్ననలను పొందుతూ ఇంకా ఇలాంటి విజయాలు ఎన్నో సాధించాలి అని ఆశీర్వధించారు.

## భద్రాచలంలో శ్రీరామనవమి వేడుకలకు

# పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

- డ్రోన్ కెమెరాలు, సీసీటీవీల పర్యవేక్షణలో భద్రాచలం పట్టణం

భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా 2000 మంది పోలీసులతో ప్రత్యేక నిఘా

- ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన చర్యలు : ఎస్పీ రోహిత్ రాజు



ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: శుక్రవారం నాడు జరగనున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం, శనివారం నాడు జరగనున్న పట్టాభిషేకం మహోత్సవాలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ప్రత్యేక బృందాలతో పటిష్టమైన నిఘా ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. సుమారుగా రెండు వేల మంది పోలీసులతో ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భక్తుల కొరకు ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్, ఆన్లైన్ లింకును రూపొందించడం జరిగిందని తెలిపారు. భద్రాచలం పట్టణం మొత్తం డ్రోన్ కెమెరాలు, సీసీటీవీ లతో నిరంతర పర్యవేక్షణలో ఉంటుందని తెలిపారు. భద్రాచల పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ఈ రెండు రోజులపాటు పోలీసు వారు విధించే ట్రాఫిక్ ఆంక్షలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు.

# సేవా ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్ఐ దామోదర్

కీర్తి శేషులు తాండా మల్లయ్య గౌడ్ జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభం



గజ్వేల్ నియోజకవర్గం 26 గురువారం మార్చి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో గురువారం సామాజిక కార్యకర్త, సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాండ బాలకృష్ణ గౌడ్, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎస్ ఐ దామోదర్ మరియు ఫ్లాష్ ఫ్రేమ్ బృందంతో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉందని, ప్రజల దాహార్తి తీర్చడంలో చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని, తాండ బాలకృష్ణ గౌడ్ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని, అలాగే వారు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమం 25 వ కార్యక్రమం కాబట్టి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు అని అన్నారు, అనంతరం సేవా ఫౌండేషన్ చైర్మన్ తాండ బాలకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తి తీర్చడానికి, మా తండ్రి కీర్తిశేషులు తాండ మల్లయ్య గౌడ్ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని, చలివేంద్రం ప్రారంభించడానికి వచ్చిన ఎస్ఐ దామోదర్ కు పోలీస్ బృందానికి ఫ్లాష్ ఫ్రేమ్ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,

# ఏప్రిల్ 7న ముంబైలో జరుగు ఎంఆర్పిఎస్ జాతీయ సదస్సును విజయవంతం చేయండి

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ,



వరంగల్ ప్రతినిధి : మార్చి 26 నేటి శుభోదయ:ముంబైలో ఏప్రిల్ 7న జరగబోయే ఎంఆర్పిఎస్ జాతీయ కార్యవర్గ సమావేశానికి హనుమకొండ జిల్లాలోని ప్రతి ఎంఆర్పిఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు రావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం హనుమకొండ నగరం నయీమ్ నగర్ లో ఎమ్మార్పీఎస్ హనుమకొండ మండల అధ్యక్షులు బొక్క రాజేష్ మాదిగ అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ హాజరై మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశానుసారం ఏప్రిల్ 7న ముంబైలో జాతీయ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని. ఆ జాతీయ కమిటీ సమావేశంలో ఎమ్మార్పీఎస్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఇంకా వర్గీకరణ అమలు కానీ రాష్ట్రాలలో వర్గీకరణ అమలుకై ఎమ్మార్పీఎస్ పోరాటాన్ని ఉధృతం చేయడం కోసం మరియు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దేశంలో దళితులపై జరుగుతున్న దాడుల విషయం మరియు ప్రజా సమస్యల పైన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, నాయకత్వంలో దేశంలో మిగిలి ఉన్న ప్రజా సమస్యల పైన చర్చించడం జరిగి భవిష్యత్ కార్యాచరణ మందకృష్ణ మాదిగ జాతీయ కమిటీ సమావేశంలో ప్రకటిస్తారని తెలియజేశారు. ఈ యొక్క జాతీయ కమిటీ సమావేశానికి హనుమకొండ జిల్లాలో ఉన్న అన్ని మండలాల నుండి ఎంఆర్పిఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు ఏప్రిల్ 7న జరుగు జాతీయ కమిటీ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కార్యదర్శి సుంచు రజిని కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు రేణుకుంట్ల రాజేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఎర్ర రాము మాదిగ, ఎమ్మార్పీఎస్ డివిజన్ గౌరవ అధ్యక్షులు ఎర్ర వరద రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ 56 డివిజన్ అధ్యక్షులు ఇమ్మడి రాజీవ్ మాదిగ, ఎమ్ ఎస్ ఎఫ్ మండల అధ్యక్షులు సుంచు కార్తీక్ మాదిగ, సిలువేరు కిరణ్ మాదిగ, దామెర అరుణ్ మాదిగ, ల్యాదేళ్ళ పవన్ మాదిగ, కిన్నెర రాజేష్ మాదిగ, ఎర్ర కాలి మాదిగ, ఎర్ర రాజు మాదిగ, మునిగాల గోపాల్ మాదిగ, హనుమకొండ విక్రమ్ మాదిగ అనుబంధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి యూతంగా శ్రీరామ నవమి వేడుకలు జరుపుకోవాకోవాలి ఆమన్గల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు




రంగారెడ్డి జిల్లా బ్యూరో, మార్చి26(నేటి శుభోదయ):శ్రీరామ నవమి పండుగల సందర్భంగా ప్రజలందరూ శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని ఆమన్గల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. అన్ని వర్గాల ప్రజలు పండుగలను సోదర భావంతో కలిసిమెలిసి నిర్వహించుకో వాలన్నారు. ఏ మతాన్ని, వర్గాన్ని కించపరిచేవిదంగా ప్రవర్తించరాదన్నారు. శ్రీరామనవమి వేడుకల సందర్భంగా నిర్వహించే శోభ యాత్రను ప్రధానంగా యువత సోదర భావంతో శాంతి యూతంగా జరుపుకొనేలా జాగ్రత్త వహించాలన్నారు. ఇక శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని అన్ని రామాలయాల్లో భక్తులు భక్తి శ్రద్దలతో పూజలు చేయాలన్నారు. ఇక ఎక్కడ కూడా ఎలాంటి అవాంచానీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ప్రత్యేకంగా బ్లూ కొల్ట్స్ పోలీసులు, ఇతర ప్రత్యేక పోలీసు సిబ్బంది బందోబస్త్ తో పాటు పోలీసు నిఘాను ఏర్పాటు చేశామన్నారు. ఎక్కడైనా అనుమానిత వ్యక్తులు, వాహనాలు సంచారిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదంటే డయాల్ 100 నెంబర్ కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. ఎవరైనా కావాలని శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నం చేసినా లేదా మతభావాలను దెబ్బతీసే చర్యలకు పాల్పడినా, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## శాంతి యూతంగా శ్రీరామ నవమి వేడుకలు
# జరుపుకోవాకోవాలి:సిఐ సత్యనారాయణ



రాజేంద్ర నగర్,మార్చి26(నేటి శుభోదయ):శ్రీరామ నవమి పండుగల సందర్భంగా ప్రజలందరూ శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని మైలర్ దేవ్ సిఐ సత్యనారాయణ సూచించారు.అన్ని వర్గాల ప్రజలు పండుగలను సోదర భావంతో కలిసిమెలిసి నిర్వహించుకో వాలన్నారు.ఏ మతాన్ని,వర్గాన్ని కించపరిచేవిదంగా ప్రవర్తించరాదన్నారు .శ్రీరామనవమి వేడుకల సందర్భంగా నిర్వహించే శోభ యాత్రను ప్రధానంగా యువత సోదర భావంతో శాంతి యూతంగా జరుపుకొనేలా జాగ్రత్త వహించాలన్నారు.ఇక శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని అన్ని రామాలయాల్లో భక్తులు భక్తి శ్రద్దలతో పూజలు చేయాలన్నారు.ఇక ఎక్కడ కూడా ఎలాంటి అవాంచానీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.ప్రత్యేకంగా బ్లూ కొల్ట్స్ పోలీసులు,ఇతర ప్రత్యేక పోలీసు సిబ్బంది బందోబస్త్ తో పాటు పోలీసు నిఘాను ఏర్పాటు చేశామన్నారు.ఎక్కడైనా అనుమానిత వ్యక్తులు,వాహనాలు సంచారిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదంటే డయాల్ 100 నెంబర్ కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు.ఎవరైనా కావాలని శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నం చేసినా లేదా మతభావాలను దెబ్బతీసే చర్యలకు పాల్పడినా,వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## తనికెళ్ల గ్రామ శివాలయం చైర్మన్ గా నూతనంగా
## ఎన్నికైన సందర్భంగా ఎండోమెంట్ సభ్యులతో ఆలయ పునర్నిర్మాణం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం, తనికెళ్ళ గ్రామం శివాలయం నందు దృఢమైన సంకల్పం ఉంది. గ్రామ పెద్దలు, సర్పంచ్ నూతనంగా ఎన్నికైన ,ఆలయ ఎండోమెంట్ కమిటీ సభ్యులు, సహాయ సహకారాలతో ,ఆలయ పునర్నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో తెలుగు సంవత్సరం ఉగాది నుంచి మళ్లీ ఆలయ పునర్నిర్మాణ సంబంధించి పనులు, పునః ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా ఎన్నో గుళ్ళు కట్టినటువంటి అనుభవం ఉన్న ఆళ్లగడ్డ నుండి హేమ సుందర్ చారి ,తనికెళ్ళ గ్రామ శివాలయాన్ని ,చూడటానికి వచ్చారు. వారు తనికెళ్ళ గ్రామ గుడిని చూసి, గుడి యొక్క కొలతలు వేయడం జరిగింది. త్వరలో వారు టెంపుల్ బ్లూ ప్రింట్ ఇస్తామని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కొనిజర్ల మండలం సిపిఐ మండల కార్యదర్శి గడల భాస్కర్, గ్రామ సభ్యులు, ప్రజలు, భక్తులు, ఆలయ అర్చకులు , నూతన ఎండోమెంట్ కమిటీ,సభ్యులు , ఆలయ పునర్నిర్మాణ బృందం తదితరులు పాల్గొనడం జరిగింది.

## సీతారాముల వారి పెళ్లికి ముస్తాబు
# అయినశిరిడి సాయిబాబా మందిరం

**సాంప్రదాయ బద్ధంగా కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో పంచామృత అభిషేకం**

**ఏర్పాట్లు పూర్తి చేసిన వైరా షిరిడి సాయిబాబా ఉత్సవ కమిటీ,**



వైరా నేటి శుభోదయ: వైరా లోని షిరిడి సాయిబాబా మందిరంలో శ్రీరామనవమి వేడుకలనుశుక్రవారంసాంప్రదాయబద్ధంగా అత్యంత భక్తిశ్రద్ధల తో అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఉత్సవ కమిటీతెలిపింది.సీ తారామచంద్ర స్వామి దివ్య కళ్యాణ మహోత్సవం ప్రతి సంవత్సరం లాగే అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుం దన్నారు.ఉదయం 7 గంటలకు సాయిబాబాకు పంచామృత అభిషేకం,10 గంటలకు శ్రీ సీతారామచంద్ర స్వామి వా రి సామూహిక దివ్య కళ్యాణ మహోత్సవం నిర్వహించడ జరుగుతుందన్నారు. అం దుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఇ ప్పటికే పూర్తిచేసినట్టుతెలిపారు.ఈ పవి త్ర మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు.అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ తెలిపింది భక్తులందరూ ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

## గోదంగూడ గ్రామ అభివృద్ధికి ఎంపీ కొండా
## విశ్వేశ్వర్ రెడ్డి సహకారం గ్రామ ప్రజల కృతజ్ఞతలు



నేటి శుభోదయ వికారాబాద్ 26 మార్చి :వికారాబాద్ జిల్లా చేవెళ్ళ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు గోదంగూడ గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తూ మా గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి రూ.5,00,000లను ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి కేటాయించడం గ్రామ ప్రజలకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. ఈ నిధుల విడుదలతో గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్ద ఎత్తున దోహదపడింది. మంచి రహదారులు ఏర్పడడం ద్వారా గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటమే కాకుండా గ్రామం అభివృద్ధి దిశగా ముందడుగు వేసింది.గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ మా గ్రామ అవసరాలను గుర్తించి నిధులు మంజూరు చేసినందుకు గోదంగూడ గ్రామ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం. భారతీయ జనతా పార్టీ పట్ల గ్రామ ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించడంలో ఈ సహాయం కీలకంగా నిలిచింది. భవిష్యత్తులో కూడా మా గ్రామ అభివృద్ధికి ఇదే విధంగా సహకారం కొనసాగించాలని కోరుకుంటూ మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

# డీలిమిటేషన్‌పై పార్టీల్లో ఆశలు

**- తెలంగాణలో అధికారం ఎవరిదో నిర్ణయించేది ఆ రెండు జిల్లాలేనా**

**- తెలంగాణలో అధికారంలోకి వచ్చేది ఎవరో డిసైడ్ చేసేది ఆ రెండు జిల్లాలేనా**

**- గ్రేటర్‌లో మెజార్టీ సీట్లు గెలిచిన వారికే పవర్ దక్కనుందా**

**- నెక్స్ట్ తెలంగాణ రాజకీయాల్లో ఆ రెండు జిల్లాలే చుట్టే తిరగనున్నాయా**

**అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది**




హైదరాబాద్, నేటి శుభోదయ ::: నియోజకవర్గాల పునర్విభజనతో ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోనే అత్యధికంగా అసెంబ్లీ సీట్లు పెరగబోతున్నాయని అంచనా. అదే జరిగితే ఆ రెండు జిల్లాలే తెలంగాణలో పవర్ ఎవరిదో డిసైడ్ చేసే అవకాశం ఉంది.నియోజకవర్గాల పునర్విభజనతో తెలంగాణ రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారనుంది. నియోజకవర్గాల సంఖ్య పెరగనుండటంతో కొత్త తరం నాయకులు తెరపైకి వస్తున్నారు. నియోజకవర్గాల్లో పాతుకుపోయిన సీనియర్ల తర్వాత టికెట్ కోసం ఎదురుచూస్తున్న లీడర్లకు కేంద్రం తీసుకున్న నిర్ణయంతో ఆశలు చిగురిస్తున్నాయి. కేంద్రం చెబుతున్న ప్రకారం తెలంగాణలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య 119 నుంచి 179కు, లోక్‌సభ సీట్ల సంఖ్య 17 నుంచి 26కు పెరగనుంది. దీంతో కొత్తగా 60 సెంబ్లీ సీట్లు, 9 లోక్‌సభ సీట్లు ఏర్పడనున్నాయి.

### - టికెట్ పొందలేకపోయిన నేతల్లో చిగురిస్తున్న ఆశలు

ప్రస్తుతం చాలా నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీలకు చెందిన సీనియర్ నేతలు పాతుకుపోయి ఉండటం, వారిని ఆ స్థానం నుంచి కదిలించడం పెద్ద సవాల్‌గా మారింది. ఇప్పుడు పునర్విభజనతో సీనియర్లు, ఇతర కారణాలతో గతంలో టికెట్ పొందలేకపోయిన నేతల్లో ఆశలు చిగురిస్తున్నాయి. మరోవైపు దామాషా పద్ధతిలో మంత్రుల సంఖ్య కూడా పెరగనుంది. ప్రస్తుతం క్యాబినెట్‌లో సీఎం సహా 18 మందికే అవకాశముండగా రాష్ట్రంలో 179 మంది ఎమ్మెల్యేలకుగాను సీఎం సహా 27 మందికి మంత్రివర్గంలో చోటు దక్కనుంది.

### - రంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా సీట్లు పెరుగుతాయని అంచనా

నియోజకవర్గాల పునర్విభజనతో పాటు ఉమెన్ రిజర్వేషన్లు అమల్లోకి వస్తే సీన్ మరింత మారనుంది. అసెంబ్లీ సీట్ల సంఖ్య 179కి పెరగనుండగా అందులో 60 సీట్ల దాకా మహిళలకే రిజర్వ్ కానున్నాయి. అలాగే 7 పార్లమెంటు సీట్లూ రిజర్వ్ కానున్నాయి. పైగా నియోజకవర్గాల పునర్విభజనతో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే అత్యధికంగా సీట్లు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. ఈ జిల్లా పరిధిలో శేరిలింగంపల్లి, ఉప్పల్, ఎల్బీనగర్, మేడ్చల్, కూకట్‌పల్లి, మల్కాజిగిరి నియోజకవర్గాల్లో సగటున 4 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు. శేరిలింగంపల్లిలో 7.32 లక్షలు, ఉప్పల్‌లో 4.54 లక్షలు, మల్కాజ్‌గిరిలో 4.30లక్షల మంది ఓటర్లు ఉన్నారు.

### ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే 20 కొత్త నియోజకవర్గాలు

పునర్విభజనలో ఒక నియోజకవర్గానికి ఓటర్ల సంఖ్య గరిష్ఠంగా 2.20 లక్షలకు కుదించే అవకాశముంది. అదే జరిగితే ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే 20 కొత్త నియోజకవర్గాలు ఏర్పాటవుతాయన్న అంచనా ఉంది. అలాగే సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలోని జూబ్లీహిల్స్, సనత్‌నగర్, అంబర్‌పేట్, ముషీరాబాద్, నాంపల్లి, సికింద్రాబాద్ నియోజకవర్గాల్లోనూ పరిమితికి మించి ఓటర్లు ఉన్నారు. హైదరాబాద్ జిల్లాలోని హైదరాబాద్, సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో కొత్తగా 8 నుంచి 10 వరకు కొత్తగా అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పడే అవకాశం ఉందని అంటున్నారు.హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలు కలుపుకొని 28 నుంచి 30 అసెంబ్లీ సీట్లు, 2 నుంచి 4 లోక్ సభ సీట్లు పెరిగే ఛాన్స్ ఉంది. ఈ రెండు జిల్లాల్లో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య 57 నుంచి 59 వరకూ చేరుకోవచ్చు. డీలిమిటేషన్‌తో 179 నియోజకవర్గాలు అయితే అందులో అత్యధికంగా 59 నియోజకవర్గాలు రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో ఉండనున్నాయి. ఇదే జరిగితే ఇక్కడ మెజార్టీ సాధించిన పార్టీలే అధికారంలోకి వచ్చే అవకాశం ఉంటుందని రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది. ఓల్డ్ సిటీ సీట్లు పెద్దగా పెరిగే అవకాశం లేకపోవడంతో ఎంఐఎం ప్రభావం కొంతమేర తగ్గే ఛాన్స్ ఉందని లెక్కలు వేసుకుంటున్నారట. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకునే సీఎం రేవంత్ రెడ్డి జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించడంతో గ్రేటర్ హైదరాబాద్‌లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టారనే టాక్ వినిపిస్తోంది

# మన పిల్లలకు ఇచ్చేది ఆరోగ్యమా అనారోగ్యమా

**దేశంలో, రాష్ట్రంలో కల్తీలు పెరిగిపోతున్న పట్టించుకోని ప్రభుత్వాలు, నిఘా పెంచని నిఘా సంస్థలు ఈ విషయం గాలికి వదిలేస్తున్న తల్లిదండ్రులు**

**ఒక పదార్థం కల్తీ అయితే అది ఎంతో మంది పై ప్రభావం చూపుతుంది**

**నిలువ పెట్టిన చికెన్ అమ్మకాలతో పలు రకాల అనారోగ్యాలు**

**రాబోయే రోజుల్లో కల్తీ పదార్థాలతో అనారోగ్య జాగ్రత్తలు పాటిస్తారా నియంత్రణ కోల్పోతారా**

**వ్యాపారం డబ్బుల కోసమే పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దు అంటున్న నిపుణులు**

**రాబోయే రోజుల్లో పిల్లల జీవనం ప్రశ్నార్థకం చేద్దామా మనం జాగ్రత్తలు తీసుకుందామా**

**కల్తీ పదార్థాల పై టాస్క్ ఫోర్స్ అధికారుల నిఘా పెంచాలి అంటున్న నిపుణులు**





గంగి కృష్ణ హైదరాబాద్ మార్చ్ 26 (నేటి శుభోదయ) దేశంలో, రాష్ట్రంలో కల్తీ పదార్థాలు ఎక్కువ కావడంతో తీవ్ర అనారోగ్యానికి గురవుతున్న పిల్లలు పట్టించుకోని తల్లిదండ్రులు అంటున్నా ఆహార పదార్థాల పై నిపుణులు సూచన పట్టించుకోని ప్రభుత్వాలు. మన పిల్లలకు ఇచ్చేది ఆరోగ్యమా అనారోగ్యమా కల్తీ పాలు, కల్తీ ఆహార పదార్థాలు ఈరోజుల్లో మనం పిల్లలకు అందిస్తున్న ఆహారం నిజంగా ఆరోగ్యాన్ని ఇస్తుందా ? లేక మెల్లగా అనారోగ్యానికి దారి తీస్తుందా అనే ప్రశ్న ప్రతి తల్లిదండ్రిని ఆలోచింపజేస్తోందని నిపుణులు అంటున్నారు. మార్కెట్‌లో విస్తరిస్తున్న కల్తీ ఆహార పదార్థాలు పిల్లల ఆరోగ్యం పై తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయని, నిపుణుల సూచనలు సలహాలు పట్టించుకోని తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం బాగుండేది ఎలా.కల్తీ పాలు ప్రమాదకర వాస్తవం పాలు పిల్లల పెరుగుదలకు ముఖ్యమైన పోషకాహారం. అయితే ఇటీవల పాలలో నీరు, యూరియా, డిటర్జెంట్లు వంటి హానికర పదార్థాలు కలపడం పెరుగుతోంది. ఇటువంటి కల్తీ పాలు తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు, కిడ్నీ సమస్యలు, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కల్తీ ఆహార పదార్థాలు మౌన విపత్తు కూరగాయలు, పండ్లు, మసాలాలు, తీపి పదార్థాల్లో కూడా కల్తీ పెరుగుతోంది. రంగులు, రసాయనాలు, కృత్రిమ పదార్థాలు కలిపి ఆహారాన్ని ఆకర్షణీయంగా మార్చినా, అవి ఆరోగ్యానికి ప్రమాదకరం. పిల్లలలో అలర్జీలు, హార్మోన్ల అసమతుల్యత, ఊబకాయం వంటి సమస్యలు పెరుగుతున్నాయి. ఆహార నియంత్రణ ప్రభుత్వ బాధ్యత ఆహార భద్రతపై కఠిన నియంత్రణ అవసరం. నాణ్యత ప్రమాణాలు పాటించని తయారీదారుల పై కఠిన చర్యలు తీసుకోవాలి. పరీక్షా కేంద్రాల సంఖ్య పెంచి, మార్కెట్‌లో నిరంతర తనిఖీలు నిర్వహించడం అత్యవసరం. ఆరోగ్య శుభ్రత మన చేతుల్లోనే ఆహారం పరిశుభ్రత చాలా ముఖ్యమైనది. ఇంట్లో తయారుచేసిన ఆహారం, సురక్షిత నిల్వ పద్ధతులు పాటించడం ద్వారా కల్తీ ప్రభావాన్ని తగ్గించవచ్చు. కల్తీ పదార్థాల పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు నమ్మకమైన బ్రాండ్లు, సరఫరాదారుల నుంచి మాత్రమే కొనుగోలు చేయాలి ప్యాకేజింగ్ పై తేదీలు, నాణ్యత గుర్తులు పరిశీలించాలి అనుమానాస్పద రుచి, వాసన ఉంటే ఉపయోగించకూడదు పండ్లు, కూరగాయలు బాగా కడిగి



ఉపయోగించాలి సాధ్యమైనంతవరకు ఆర్గానిక్ ఆహారాన్ని ప్రాధాన్యం ఇవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు. తల్లిదండ్రుల పాత్ర కీలక బాధ్యత పిల్లల ఆరోగ్యం తల్లిదండ్రుల చేతుల్లోనే ఉందని, జంక్ ఫుడ్‌కు బదులుగా పోషకాహారం అందించడం, పిల్లలకు మంచి ఆహార అలవాట్లు నేర్పించడం అవసరం. కల్తీ ఆహారం పై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తు తరాలను రక్షించవచ్చు. కల్తీ ఆహారం ఒక మౌన ప్రమాదం అని, భవిష్యత్ తరాల పిల్లల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టడమే తల్లిదండ్రుల బాధ్యత నా లేదా నిర్లక్ష్య వ్యవహారమా అన్న ఆందోళనకు వాళ్లకు వాళ్లే ప్రశ్న వేసుకోవాలి. కల్తీని అరికట్టడానికి ప్రభుత్వం, తయారీదారులు మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడు బాధ్యత వహించాలి. "మన పిల్లలకు ఇచ్చేది ఆరోగ్యమా ? అనారోగ్యమా ?" అనే ప్రశ్నకు సరైన సమాధానం ఇవ్వడం మన




చేతుల్లోనే ఉంది. ఆరోగ్యమే మహాభాగ్యం ఆరోగ్యం ఉంటే అన్నీ ఉన్నట్లే అని పెద్దలు ఎప్పుడో చెప్పిన మాటలు మనము విస్మరిస్తున్న మా అన్న మాటకు మనలో మనమే ప్రశ్న వేసుకోవాలంటున్న నిపుణులు సూచిస్తున్నారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా తమ పిల్లలు ప్రతిరోజు ఏమి తింటున్నారు ఏమి తాగుతున్నారు పిల్లలపై శ్రద్ధ పెట్టినట్లయితే భావితరాల జీవితం ప్రశ్నార్థకం కాకుండా ఉంటుందని, మన పిల్లల భవిష్యత్తు మనమే కాపాడుకోవాలంటూ ఆరోగ్యం ఉంటే అన్నీ ఉన్నట్టే అని తమ ఆరోగ్యం తాము చూసుకుంటేనే జీవితం ముందుకు సాగుతుందని లేకుంటే ఆసుపత్రుల చుట్టూ మందు షాపుల చుట్టూ రోజుల తరబడి సంవత్సరాల తరబడి డబ్బులు వెచ్చించి మానసికంగా శారీరకంగా ఎంతో ఆందోళనకు గురి అవుతామన్న ప్రశ్నకు మనమే సమాధానం వెతుక్కోవాలి అంటున్న నిపుణులు అంటున్నారు. మనం ఒక వ్యాపారం చేసినట్లయితే మనము కల్తీ చేసి ఇతరుల ప్రాణాలను అనారోగ్యాలకు గురి చేస్తుంటే మనము తినే ఆహారం ఇతరులు కల్తీ చేసి మన ఆరోగ్యానికి కారణం అవుతున్నారు అందుకే ప్రతి ఒక్క వ్యాపారి ప్రతి ఒక్క మనిషి ప్రతి ఒక్కరు ఆలోచించి మనం చేసే పని ఎంతవరకు కరెక్టు అన్నా సమాధానానికి వాళ్లకు వాళ్లే ప్రశ్న వేసుకొని భావితరాల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టకుండా మంచి బంగారు భవిష్యత్తు ఇచ్చేలా ప్రయత్నాలు సాగుతాయని ఆశిద్దాం అని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేశారు.


# ఏకశిలా విగ్రహంపై సీతారామ లక్ష్మణ విగ్రహ మూర్తులు కొలువైన అమ్మపల్లి దేవాలయంలో

**దేశవ్యాప్తంగా గుడులూ గోపురాలూ ఎన్నో ఉన్నాయి. చారిత్రక ప్రాధాన్యం రీత్యానో స్థలపురాణ ప్రాశస్త్యంతోనో వాస్తుకళతోనో అవన్నీ ప్రాచుర్యం చెందుతుంటాయి. అరుదుగా కొన్ని గుడులు మాత్రం వాటన్నింటితోపాటు సినిమా షూటింగులపరంగానూ వివాహ వేదికలుగానూ భక్తుల ఆదరణను చూరగొంటాయి.ఆ కోవకే చెందుతుంది.**






రాజేంద్రనగర్,మార్చి 26(నేటి శుభోదయ):శంషాబాద్ సమీపంలోని అమ్మపల్లి సీతారామచంద్రస్వామి ఆలయం.చుట్టూ పచ్చని పరిసరాలు,సువిశాలమైన ఆవరణ,ఎత్తైన రాజగోపురం,పొడవాటి ప్రాకారాలతో అలరారే అమ్మపల్లి ఆలయం,అతి పురాతనమైనది.సీతమ్మవారు ఇక్కడ కొలువు తీరడంతో ఆ ఊరికి అమ్మపల్లి అని పేరు వచ్చిందట.ఆలయంలోని రాములవారు కళ్యాణరాముడుగానూ సీతమ్మవారు సంతాన ప్రదాయినిగానూ భక్తుల పూజలందుకుంటున్నారు.పెళ్లి కావాలనుకునేవాళ్లూ సంతానం కోసం కలలుగనేవాళ్లూ ఈ గుడిలోని సీతారాముల్ని దర్శించి మొక్కుకుంటారట.ఈ ఆలయాన్ని 13వ శతాబ్దంలో వేంగీని పాలించిన కల్యాణీ చాళుక్యులు కట్టించినట్లు చారిత్రక ఆధారాల ద్వారా తెలుస్తోంది.అయితే ఇక్కడి విగ్రహాలు మాత్రం అంతకన్నా పూర్వకాలం నాటివనీ బహుశా 7-11వ శతాబ్దం మధ్యకాలానికి చెందినవై ఉంటాయనేది పురావస్తు నిపుణుల అంచనా.ఈ ఆలయం గర్భగుడిలోని సీతారామలక్ష్మణుల ప్రతిమలు మకర తోరణాలను కలిగి ఉండటంతోబాటు ఏకశిలమీద చెక్కి ఉండటం విశేషం.ఏకశిలా విగ్రహాలు మనకు తెలిసినంత వరకూ రెండే ఉన్నాయనీ,ఒకటి ర్యాలీ జగన్మోహన ఆలయంలో ఉందనీ రెండోది అమ్మపల్లి ఆలయంలోనిది అనీ చరిత్రకారుల అభిప్రాయం.ఇక్కడ రాములవారు కుడిచేతిలో బాణాలూ ఎడమచేతిలో విల్లునీ పట్టుకున్న కోదండరాముడుగా దర్శనమిస్తాడు.పద్నాలుగేళ్ల వనవాస సమయంలో రాముడు సంచరించిన ప్రాంతాల్లోనే ఈ కోదండరాముడి ఆలయాలు కనిపిస్తాయి.ముఖ మంటపంలో కూర్మం ఉండటం వల్ల ఈ క్షేత్ర దర్శనం మోక్షాన్ని ప్రసాదిస్తుందనీ విశ్వసిస్తారు.సుమారు 9 ఎకరాల్లో ఉన్న ఈ ఆలయ ప్రాంగణానికి పౌరాణిక ప్రాశస్త్యం ఉందట.సీతాలక్ష్మణ సమేతంగా రాముడు దండకారణ్యంలో సంచరించే సమయంలో ఇక్కడ ఒక రాత్రి సేదతీరాడనీ అప్పటికి అంజనీసుతుణ్ణి కలవలేదనీ,అందుకే హనుమ విగ్రహాన్ని ఎదురుగా ఉన్న ముఖమంటపంలో తరవాత ప్రతిష్ఠించి ఉంటారనీ చెబుతారు.ఇక్కడే గరుత్మంతుడి విగ్రహం కూడా కనిపిస్తుంది.తొంభై అడుగుల ఎత్తులో ఏడు అంతస్తులుగా ఉన్న గాలిగోపుర నిర్మాణ చాతుర్యం అద్భుతంగా ఉంటుంది.కాల్చిన ఇటుకలూ సున్నపురాయితో ఎంతో పటిష్ఠంగా కట్టిన ఈ గోపురం,నాటి చార్మినార్ కట్టడానికి స్ఫూర్తిగా నిలిచిందనీ అంటారు.ప్రవేశద్వారానికి పైభాగంలో శేషతల్పసాయిగా ఉన్న విష్ణుమూర్తి విగ్రహం చూపరుల కళ్లను కట్టిపడేస్తుంది.ఆలయగోపురం, ప్రాంగణంలోని మెట్లబావి రాజస్థానీ వాస్తునిర్మాణాన్ని పోలి ఉన్నాయనీ బహుశా అవి తరవాతి కాలంలో కట్టి ఉంటారనీ భావిస్తున్నారు.ఈ రకమైన ఉత్తరాది నిర్మాణం దక్షిణాదిన కనిపించడం కూడా అరుదైన సంగతే.మెట్లబావి చుట్టూ ఉన్న కొబ్బరిచెట్లు భక్తులకు ఆహ్లాదం గొలుపుతుంటాయి.నిత్యపూజలతోపాటు శ్రీరామనవమికి ఇక్కడ సీతారామ కల్యాణాన్ని వైభవంగా జరిపిస్తారు.అమ్మపల్లి ఆలయం ప్రాచీనకాలంనాటిది కావడం ఒక ఎత్తైతే,సినీ దేవాలయంగా ప్రాచుర్యం పొందడం మరో విశేషం.ముఖ్యంగా 'మురారి' సినిమాతో ఇది సినీ గుడిగా స్థిరపడిపోయింది.ఆ సినిమా సూపర్ హిట్టవడంతో తరవాత మరెన్నో సినిమాల్లో కనీసం ఒక్క షాట్ అయినా ఇక్కడ తీస్తే సినిమా విజయవంతం అవుతుందన్న నమ్మకం చలనచిత్ర పరిశ్రమలో బలపడింది.ఇక్కడ విశాలమైన ఆవరణ,గుడి గోపురం కూడా అద్భుత శిల్పకళా చాతుర్యంతో ఉండటం...వంటి ఎన్నో విశేషాలకు నిలయం కావడంతో సినిమా ప్రారంభంలోనో శుభం





కార్డులోనో ఏదో ఒక షాట్లో ఈ ఆలయం కనిపిస్తుంటుంది.అందుకే వందలాది తెలుగు సినిమాలతోపాటు తమిళ,హిందీ సినిమాల్లోనూ ఈ ఆలయాన్ని చూడొచ్చు.ఇక,గుడిలో వివాహం చేసుకోవాలీ అనుకోగానే చాలామందికి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి,అన్నవరం సత్యనారాయణస్వామి,భద్రాచలం సీతారామచంద్రస్వామి గుడులే స్ఫురిస్తాయి.అయితే ఇటీవల వీటితోపాటుగా శంషాబాద్లోని అమ్మపల్లి ఆలయం సైతం పెళ్లి వేడుకలకి ప్రత్యేక వేదికగానూ నిలుస్తోంది.సినిమాల్లో మాదిరిగానే ఆలయాన్ని తమకు నచ్చినట్లుగా దేదీప్యమానంగా అలంకరించుకుని పెళ్లిళ్లూ ఫొటోషూట్లూ చేసుకునే వీలు ఉండటమే కారణం.దాంతో పురాతన అమ్మపల్లి ఆలయం మరింత ప్రాచుర్యంలోకి వచ్చి భక్తుల్ని విశేషంగా ఆకర్షిస్తోంది.5



## తాడిపత్రి ఆలయాలకి పర్యాటక వలయంతో మహర్దశ



తాడిపత్రి మార్చి 26 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక:అనంతపురం జిల్లా ఆలయ పట్టణమైన తాడిపత్రికి పర్యాటకపరంగా మహర్దశ పట్టనుందని తాడిపత్రి పురపాలక తాజా మాజీ అధ్యక్షులు జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రకటించారు. సుమారు 250 కోట్ల తో పర్యాటక అభివృద్ధికి ప్రాథమిక నివేదిక సిద్ధమైందని ఆ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపి కార్యాచరణను అమలు చేస్తామని ఆయన చెప్పారు. తాడిపత్రిలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి సన్నిధి మరియు శ్రీ చింతల వెంకటరమణ స్వామి గుడి ప్రధాన ఆకర్షణగా తాడిపత్రి పర్యాటక వలయాన్ని రూపొందిస్తున్నామని అందుకు సంబంధించి ఒక ప్రాథమిక నివేదిక తయారైందని వెంకటరమణ స్వామి సన్నిధిలో జరిపిన పూజల అనంతరం తెలిపారు. శ్రీ బుగ్గ రామలింగేశ్వర ఆలయం వద్ద సౌండ్ అండ్ లైట్ షో, వెంకటరమణ స్వామి సన్నిధి సమీపంలో లేజర్ షో, పురావస్తు శాఖ ప్రదర్శనశాల, ధార్మిక సదస్సు మందిరం, ఆలూరు కోన వంటి అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంలో పర్యాటక వలయం ఒక గొప్ప పాత్ర పోషించనుందని జెసి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. పర్యాటక వలయం ప్రాథమిక నివేదికను శ్రీ వెంకటరమణ స్వామి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పర్యాటక నిపుణుడు మరియు చరిత్రకారుడు మైనాస్వామి మాట్లాడుతూ పర్యాటక వలయం అమలు జరిగిన తర్వాత తాడిపత్రి మరియు పరిసర ప్రాంతాల రూపురేఖలు సమూలంగా మారిపోతాయని, ఈ ప్రాంత ఆర్థిక అభివృద్ధి కూడా వేగంగా జరుగుతుందని వివరించారు. పర్యాటక వలయం నివేదిక తయారు చేయడానికి తనకు అవకాశం కల్పించిన ప్రభాకర్ రెడ్డికి మరియు ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు చంద్రమోహన్,చరిత్ర పరిశోధకుడు పెనుకొండ శ్రీధర్, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు...

## రైతన్నల సంక్షేమమే లక్ష్యం, మరింత అంకితభావంతో పనిచేస్తా

**మంత్రి అచ్చెన్నాయుడు**

**– ప్రజాభివృద్ధే లక్ష్యంగా సుదీర్ఘ సేవ, అచ్చెన్నపై సీఎం ప్రశంసల వర్షం**

**– సచివాలయంలో సీఎం చంద్రబాబు , మంత్రి లోకేష్ సమక్షంలో మంత్రి అచ్చెన్న పుట్టినరోజు వేడుకలు**

**– సీఎం చంద్రబాబు ఆశీస్సులు నాకు మరింత బాధ్యతను పెంచాయన్న మంత్రి అచ్చెన్న**



అమరావతి, నేటి శుభోదయ ::: వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పుట్టినరోజు సందర్భంగా అమరావతిలోని సచివాలయంలో సీఎం ఛాంబర్‌లో మంత్రుల సమక్షంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా కేక్ కట్ చేయించి మంత్రి అచ్చెన్నాయుడికి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే యువనేత, మంత్రి నారా లోకేష్ సమక్షంలో క్యాబినెట్ మంత్రులంతా కలిసి కేక్ కట్ చేసి మంత్రి అచ్చెన్నాయుడికి తినిపిస్తూ ఆత్మీయ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి అచ్చెన్నాయుడు చేసిన కృషిని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. సుదీర్ఘకాలంగా ఎమ్మెల్యేగా ప్రజల అభ్యున్నతికై నిత్యం ఆలోచిస్తూ, మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఆయా శాఖల అభివృద్ధికి పాటుపడి రాష్ట్ర పురోగతికి బాటలు వేసిన నాయకుడిగా ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, రాష్ట్ర క్యాబినెట్ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ సమక్షంలో తన జన్మదిన వేడుకలు జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.



ముఖ్యమంత్రి తనపై ప్రత్యేక వాత్సల్యంతో స్వయంగా కేక్ కట్ చేయించి ఆశీర్వదించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన యువనేత నారా లోకేష్, మంత్రివర్గ సహచరులు, ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అందరి ఆత్మీయత, ఆశీస్సులు తనకు మరింత ఉత్సాహాన్ని ఇస్తున్నాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, రైతన్నల సంక్షేమం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.


## బాలుడి కిడ్నాప్ కేసు విషాదాంతం

**–అయినవాడే కాలయముడైనా సందర్భం**

**–బావే బావమరిదిని చంపిన వైనం**




యాడికి మార్చి 26 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండలంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కోన ఉప్పలపాడు గ్రామానికి చెందిన ఐదేళ్ల బాలుడు హేమచంద్ర కథ విషాదాంతమైంది. నిన్న కిడ్నాప్‌కు గురైన చిన్నారి.. నేడు శవమై కనిపించడం స్థానికంగా పెను కలకలం రేపుతోంది. అల్లారుముద్దుగా పెరగాల్సిన బాలుడిని సొంత బావనే పొట్టనబెట్టుకున్నాడనే ఆరోపణలు విస్తుగొలుపుతున్నాయి.ఐదేళ్ల బాలుడు హేమచంద్ర ఇక లేడన్న వార్త ఆ కుటుంబాన్ని కలిచివేస్తోంది. బుధవారం సాయంత్రం ఇంటి ముందు ఆడుకుంటూ కనిపించకుండా పోయిన బాలుడు గురువారం ఉదయం కుందనకోట గుట్టల్లో విగతజీవిగా పడి ఉండటం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది.అయితే ఈ హత్యకు సర్వేశ్ అనే వ్యక్తి కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. బాలుడికి వరుసకు బావ



అయ్యే సర్వేశ్ డబ్బు కోసం ఆశపడి ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్లు అనుమానిస్తున్నారు. బాలుడిని కిడ్నాప్ చేసి, ఆపై ఎక్కడ దొరికిపోతానో అన్న భయంతో అత్యంత క్రూరంగా హతమార్చినట్లు తెలుస్తోంది.విషయం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ జగదీశ్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీమ్ సహాయంతో వివరాలు సేకరించారు. నిందితుడు సర్వేశ్ ను ఇప్పటికే పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. "నా బిడ్డను నాకు కాకుండా చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి" అంటూ బాలుడి తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ ఘటనతో కోన ఉప్పలపాడు గ్రామస్తులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు...

# సీతారాముల కల్యాణం వెనుకున్న రహస్యం ఇదే!

**భద్రాచలం నుంచి అయోధ్య వరకు సీతారాముల కల్యాణ వైభవం-అయోధ్యలో అంగరంగ వైభవంగా. శ్రీరామనవమి వేడుకలు- మిథిలా నగరంలో సీతారాముల కల్యాణ వేడుకలు.**



రాజేంద్రనగర్,మార్చి 26(నేటి శుభోదయ):శ్రీ మహావిష్ణువు దశావతారాల్లో పరిపూర్ణ మానవావతారం శ్రీరాముడు.భగవంతుడైన రాముడు తానే స్వయంగా మనిషిగా జన్మించి సామాన్య మానవుని వలే ఎన్నో కష్టనష్టాలు భరించి,భార్య వియోగాన్ని పొంది తుదకు రావణాసుర సంహారం చేసి తన పరాక్రమాన్ని చాటుకున్నాడు.వేలాది సంవత్సరాలు ప్రజారంజకంగా పరిపాలించి తుదకు సరయు నదిలో జలప్రవేశం చేసి అవతార పరిసమాప్తి చెందాడు.చైత్ర శుద్ధ నవమి రోజు శ్రీరాముని జన్మదినమే కాదు,సీతారాముల కల్యాణం కూడా! ఈ సందర్భంగా సీతారాముల కల్యాణ వైభోగాన్ని గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.అభిజిత్ లగ్నంలో జననం శ్రీరాముడు చైత్ర శుద్ధ నవమి రోజు పునర్వసు నక్షత్ర యుక్త కర్కాటక లగ్నంలో సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు జన్మించాడు.ఈ ముహూర్తాన్ని అభిజిత్ లగ్నం అంటారు.పురాణాల ప్రకారం శ్రీరాముడు త్రేతాయుగంలో జన్మించాడని తెలుస్తోంది.ఈ ముహూర్తాన్ని అనుసరించి జ్యోతిష్య శాస్త్ర పండితులు ఎన్నో పరిశోధనలు జరిపి శ్రీరాముడు క్రీస్తు పూర్వం 5114,జనవరి 10వ తేదీన జన్మించి ఉండవచ్చని అంచనా వేశారు.అప్పట్లో జనవరి నుంచి చైత్ర మాసం ప్రారంభమయ్యేది.దశరథ తనయుడు దశరథుని ప్రియ పుత్రుడైన రాముడు విశ్వామిత్రుని యాగాన్ని రక్షించడానికి ఆయన వెంట వెళ్లి అతి చిన్న వయసులోనే రాక్షస సంహారం చేశాడు.అక్కడ నుంచి లేత యవ్వన ప్రాయంలో ఉన్న రామలక్ష్మణులను విశ్వామిత్రుడు మిథిలా నగరానికి తీసుకెళ్తాడు.సీతాస్వయంవరం జనకుని ముద్దుల కుమార్తె సీతాదేవి.ఈమె అయోనిజ. భూమిలో నాగటి చాలుకు తగిలి జనకునికి దొరుకుతుంది.జనక మహారాజు ఇంట పెరుగుతుంది.జనక మహారాజు అంతఃపురంలో ఆయన పూర్వీకుల నుంచి వస్తున్న శివధనుస్సు ఉండేది.ఈ శివధనుస్సును సాక్షాత్తు శివుడే జనకుని పూర్వీకులకు అందించాడు.సీతాదేవి బాల్యంలో ఒకసారి బంతితో ఆడుకుంటూ ఉండగా ఆ బంతి శివధనస్సు కిందకు వెళ్తుంది.అమిత పరాక్రమవంతులు కనీసం జరపలేని శివధనుస్సును సీతాదేవి ఎడమచేతితో అవలీలగా పక్కకు జరిపి బంతిని తీసుకుంటుంది.ఈ అద్భుతాన్ని చూసిన జనక మహారాజు ఎవరైతే ఈ శివధనుస్సును విరుస్తారో వారికే సీతను ఇచ్చి వివాహం జరిపిస్తానని చాటింపు వేయిస్తాడు.ఆ ప్రకారంగా సీతా స్వయంవరానికి సుమూర్తం నిశ్చయిస్తారు.శివధనుర్భంగం విశ్వామిత్రునికి ఈ విషయం తెలిసి రామలక్ష్మణులను వెంట బెట్టుకుని మిథిలా నగరానికి వెళ్తాడు.అక్కడ జరుగుతున్న స్వయంవరంలో ఎందరో రాజులు,పరాక్రమవంతులు,వీరులు శివధనుస్సును ఎక్కుపెట్టడానికి ప్రయత్నించి విఫలమవుతారు.ఆ సమయంలో శ్రీరాముడు విశ్వామిత్రుని ఆదేశం మేరకు శివధనుర్భంగం చేసి సీతమ్మను వరించి ఆమె మనసులో ఆనందాన్ని నింపుతాడు.కల్యాణ ఘడియలు సమీపించినప్పుడు అన్నీ అలా కలిసి వస్తాయని పెద్దలు అంటారు కదా! అదే మన రామయ్య విషయంలో కూడా జరిగింది.వివాహానికి సుముహూర్తం శివధనుర్భంగం జరిగాక జనకుడు పరమ సంతోషంతో విశ్వామిత్రునితో 'ఓ మహర్షీ! ఎంతో అసాధ్యమైన పనిని శ్రీరాముడు అవలీలగా చేశాడు.మీరు అనుమతి ఇస్తే సీతను శ్రీరాముని కిచ్చి వివాహం జరిపిస్తాను' అని పలుకుతాడు.అప్పుడు శ్రీరాముడు 'శివధనుస్సును అయితే విరిచాను కానీ వివాహానికి మా తండ్రి దశరథ మహారాజు అనుమతి కావాలి అని అంటాడు' విశ్వామిత్రుడు కూడా శ్రీరాముడు చెప్పింది సబబే కాబట్టి అందుకు కావలసిన ఏర్పాట్లు చేయమని జనక మహారాజుకు చెప్తాడు.దశరథునికి శుభ వర్తమానం జనకుని మంత్రులు వాయువేగంతో అయోధ్యకు పయనమై వెళ్లారు.దశరథ మహారాజును కలిసి శ్రీరాముడు చేసిన శివధనుర్భంగం గురించి వివరించి సీతారాముల కల్యాణానికి ఆహ్వానిస్తారు.అప్పుడు దశరథ మహారాజు ఎంతో సంతోషించిన పరివారంతో కలిసి మిథిలా నగరానికి బయల్దేరి వెళ్లారు.సీతాకల్యాణ వైభోగమే! దశరథ మహారాజుకు జనక మహారాజు సకల లాంఛనాలతో స్వాగతం పలుకుతాడు.వివాహానికి ముందు జరగాల్సిన యజ్ఞయాగాది క్రతువులు పూర్తయ్యాక జనక మహారాజు సర్వాలంకార భూషితమైన సీతాదేవిని వివాహ వేదిక వద్దకు స్వయంగా తీసుకు వస్తాడు.సమంత్ర పూర్వకంగా జలాన్ని విడుస్తూ కన్యాదానం చేస్తాడు.దివి నుంచి పుష్ప వర్షం శ్రీరాముడు సీతాదేవిని పాణిగ్రహణం చేసిన సమయంలో ఆకాశంలో దేవదుందుభులు మ్రోగుతాయి.పుష్ప వర్షం కురుస్తుంది.దశరథుడు ఇది చూసి ఎంతో సంతోషిస్తాడు.అపురూపమైన ఆ ఆనందకర సమయంలో దివి నుంచి పూల వర్షం కురుస్తుంది.గంధర్వులు గానం చేస్తారు.అప్సరసలు నాట్యం చేస్తారు.ఆనాటి నుంచి ఈనాటి వరకు శ్రీరామనవమి రోజు సీతారాముల కల్యాణం అంగరంగ వైభోగంగా జరిపించడం సంప్రదాయంగా మారింది.ఊరంతా పండగే! రాములోరి కల్యాణం అంటే ఊరంతా పండగే! శ్రీరామ భక్తులు ప్రతి ఆలయంలో, వీధుల్లో చలవ పందిళ్లు వేసి ఉత్సాహంగా సీతారాముల కల్యాణాన్ని ఘనంగా జరిపిస్తారు.శ్రీరాముడు స్వయంగా వెలసిన భద్రాచలంలో సీతారాముల కల్యాణ సంబరాలు అంబరాన్నంటుతాయి.ఇక రామజన్మభూమి అయోధ్యలో శ్రీరామనవమి వేడుకలు కోలాహలంగా సాగుతాయి. ఈ రోజు మనం కూడా మిథిలా నగరంలో సీతారాముల కల్యాణ వైభోగంలో పాలు పంచుకున్నట్లుగా భావించి తరిద్దాం.

# అసత్య ఆరోపణలు మానుకోండి

**డ్రైవర్స్ కాలనీ ఇళ్ల పట్టాలను రద్దుచేసి పేదల కడుపు కొట్టకండి**

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోట నరసింహం**



జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం.సర్వే నెంబర్ 196/2 లో 4. 72 సెంట్లు విస్తీర్ణంలో ఆనాడు 2010/ 2011 సంవత్సరంలో నేను మంత్రిగా ఉండగా డ్రైవర్స్ కాలనీలో పేద డ్రైవర్స్ కు, విలేకరులకు, ఆశ వర్కర్లకు ,హెచ్ఐవి పేషెంట్లకు ,హిజ్రాలకు ,బడుగు బలహీన వర్గాలకు, ఇళ్ల పట్టాలను ఇవ్వడం జరిగిందని తెలిపారుఅయితే ఈనాటి తెలుగుదేశం నాయకులు వారి యొక్క కార్యకర్తలకు అనగా 17 మంది తెలుగుదేశం క్లస్టర్ ఇన్చార్జి లకు, 13 మంది మహిళా శక్తి ప్రచార కార్యకర్తలకు, ఒక నాయకుడు సిఫారసుతో ఐదు స్థలాలు, మరో నాయకుడు సిఫారసుతో 5 స్థలాలు గా విభజించి మొత్తం 40 సైట్లను వారి యొక్క కార్యకర్తలకు అనిర్దిష్టంగా ఈ రోజున ఇవ్వడం జరుగుతుందని దుయ్యబట్టారు గతంలో మీరిచ్చిన స్థలాలను నేను క్యాన్సిల్ చేయించారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు దానిని మీరు మానుకోవాలని వాస్తవాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని, నేను క్యాన్సిల్ చేయించినట్లైతే ప్రజలలో ఆనాడే సోషల్ మీడియా కావచ్చు టెలివిజన్ ప్రచారాల ద్వారా పేపర్ల ద్వారా అనేక వ్యతిరేకతలు జరిగి ఉంటాయని వాటిని కూడా మీరు సాక్షా ఆధారాలతో బయటపెట్టాలని అన్నారు. అదేవిధంగా ఈనాటికి డ్రైవర్స్ కాలనీలో సరైన మౌలిక సదుపాయాలు లేని కారణంగా గృహాలు నిర్మించుకోలేక పోయారని ఇప్పటికైనా మీరు అధికారంలో ఉన్నారు కాబట్టి వారికి సరైన మౌలిక సదుపాయాలు సమకూర్చ ఆ పేదవారు గృహాలు కట్టుకునే విధంగా చేయండి అని అన్నారు లిఒక పక్కన స్థానిక శాసనసభ్యులు పంచి పెడతా అంటుంటే, మరో ప్రక్కన తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు కూడా పంచ్చేస్తాను ఇచ్చేస్తాను అని అనడం హాస్యాస్పదంగా ఉందని, స్థలాలు పంచి పెట్టడానికి హూ ఇస్ హి అని , జిల్లా పార్టీ అధ్యక్షులకు అధికారాలు అధికారికంగా చంద్రబాబునాయుడు గారు మీకు ఏమైనా ఇచ్చారా అని ప్రశ్నించారు లిఇప్పటికైనా మీ మనసులు మార్చుకొని పేదలకు అన్యాయం చేయవద్దని అన్నారు ఈ కార్యక్రమంలో యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట శ్రీ రాంజీ, సీనియర్ నాయకులు తుల్లా రాము, జగ్గంపేట మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గణేష్ రాజా, రాష్ట్ర పబ్లిసిటీ విభాగం రామకుర్తి జగాలు, కాకినాడ జిల్లా సగర సంగం అధ్యక్షులు గుర్రం మహాలక్ష్మి, కాకినాడ జిల్లా సాంస్కృత విభాగం అధ్యక్షులు పెద్దాడ రాజబాబు, కాకినాడ జిల్లా ప్రచార కార్యదర్శి ఓలేటి రాజేశ్వరరావు, కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి వరుపుల సూరిబాబు, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు కరుటూరు వీర్రాజు, జగ్గంపేట టౌన్ అధ్యక్షులు కాపవరపు ప్రసాద్, జగ్గంపేట నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడు కాపవరపు రమణ, జగ్గంపేట మండలం ఉపాధ్యక్షుడు భూమడి గణపతిరావు, జగ్గంపేట మండలం జనరల్ సెక్రెటరీ సప్ప రఘు, నక్కరాజు వీరబాబు, జగ్గంపేట మండలం వాలంటరీ విభాగం అధ్యక్షుడు శరకణం అచ్చి రాజు, చింతా భద్రరావు, బొంద్రు అమృతరావ్, నకిరెడ్డి ప్రసాద్, గొంతెన వీరబాబు, రెడ్డి భాను, వీరాబత్తుల జగన్, సబస్టియన్ రాజు, తదితర గ్రామ, మండల, నియోజకవర్గ ,జిల్లా, కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు

# పారిశ్రామికవేత్తలుగా వడ్డెర్లు

**-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**-వడ్డెర సామాజిక వర్గీయులకు ఆర్థిక, సామాజిక భరోసే మా లక్ష్యం**

**-వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజుల్లో 15 శాతం కేటాయింపులు**

**-సీనరేజీలో 50 శాతం మినహాయింపు బిల్లుకు కేబినెట్ లో ఆమోదం**

**-ఈ బిల్లుతో వడ్డెర్లకు ఆర్థిక మేలు అంటూ మంత్రి సవిత హర్షం**

**-సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కు, మంత్రి నారా లోకేశ్ ధన్యవాదాలు**



అమరావతి, మార్చి 26 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ) వడ్డెర్లను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, వారిని ఆర్థికంగా మేలు చేయడమే సీఎం చంద్రబాబు సంకల్పమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. దీనిలో భాగంగానే వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులు కేటాయింపుల్లో 15 శాతం మేర రిజర్వేషన్లు కల్పిస్తున్నామన్నారు. సీనరేజీలో 50 శాతం మినహాయింపు ఇవ్వడానికి కూడా కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో గురువారం జరిగిన కేబినెట్ భేటీలో మంత్రిమండలి బిల్లు కూడా ఆమోదించిందని తెలిపారు. ఎన్నికల ముందు యువగళం పాదయాత్ర సందర్భంగా మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీని నెరవేర్చడంపై హర్షం వ్యక్తంచేశారు. మాటల నిలబెట్టుకున్నందుకు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి నారా లోకేశ్ కు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల ముందు మంత్రి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర నిర్వహించారని, ఆ సమయంలో వడ్డెర సామాజిక వర్గీయులు ఆయన్ని కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారన్నారు. రాళ్లు కొట్టడం, మట్టి పనులు చేసుకోవడం తమ జీవనోపాధిని, ప్రభుత్వ ఆధీనంలోని కొండ పోరంబోకు భూముల్లో మైనింగ్ లీజులు కల్పిస్తే తాము గౌరవప్రదంగా జీవనం సాగిస్తామని మంత్రి లోకేశ్ కు అప్పట్లో వినతిపత్రం అందజేశారు. వడ్డెర సామాజిక వర్గీయులు వినతికి సానుకూలంగా స్పందించిన లోకేశ్, తాము అధికారంలోకి రాగానే తప్పకుండా న్యాయం చేస్తామని అప్పట్లో భరోసా ఇచ్చారని మంత్రి సవిత గుర్తు చేశారు. ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులు కేటాయించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దీనిలో భాగంగా సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో భేటీ అయిన మంత్రిమండలి సమావేశంలో మైనింగ్ లీజుల్లో వడ్డెర సొసైటీలకు 15 శాతం మేర రిజర్వేషన్లు కేటాయిస్తూ మంత్రిమండలి ఆమోదం తెలిపడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. సీనరేజీలో కూడా 50 శాతం ఫీజు మినహాయించాలని ఆ బిల్లులో ఉందన్నారు. ఎన్నికల హామీని నెరవేర్చినందుకు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి నారా లోకేశ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. మైనింగ్ లీజుల్లో కేటాయింపులు, సినరేజీ మినహాయింపులపై కూటమి ప్రభుత్వం త్వరలోనే జీవో జారీచేయనుందని వెల్లడించారు. త్వరలో ప్రారంభం కాబోయే ఆదరణ 3.0 పథకంలో వడ్డెర్లకు ప్రాధాన్యమివ్వనున్నామన్నారు. మైనింగ్ లో వినియోగించేలా వడ్డెర్లకు ఆధునిక మిషన్లు అందజేయాలని నిర్ణయించామన్నారు. వెనుకబడిన వడ్డెర్లను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. అందుకనుగుణంగా మైనింగ్ లీజుల కేటాయింపుల్లో వడ్డెర సొసైటీలకు ప్రాధాన్యమిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.